RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 341 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, మార్చి, 17, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## ఐఎస్ఎస్ ను చేరుకున్న క్రూ-10

- వ్యోమగాములకు సునీత, విల్మోర్ స్వాగతం
- తిరిగి వచ్చేందుకు ఏర్పాట్లు
- ఈ నెల 19న భూమిపై ల్యాండయ్యే అవకాశం

**న్యూఢిల్లీ,మార్చి,16:** అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీత విలియమ్స్,బుచ్ విల్మోర్‌లు ఎట్టకేలకు భూమికి తిరిగి రానున్నారు.వారిని తీసుకొచ్చేందుకు వెళ్లిన క్రూ10షిప్ ఆదివారం ఉదయం 9:37 గంటల కు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో విజయవంతంగా అనుసంధా నమైంది. క్రూ 10లో వెళ్లిన నలుగురు వ్యోమగాములకు సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు స్వాగతం పలికారు. వీరిద్దరి స్థానంలో ప్రస్తుతం వెళ్లిన నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్ లో పనిచేయనున్నారు. క్రూ 10 మిషన్ లో సునీత, బుచ్‌లు భూమికి తిరిగి రానున్నారు. ఈ నెల19న వారు భూమిపై ల్యాండవు తారని అనధికారిక సమాచారం.

**తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్ లోనే..**

**2024** జూన్ 5న 'స్టార్‌లైనర్' వ్యోమనౌకలో సునీత, బుచ్ విల్మోర్‌లు ఐఎస్ఎస్ కు చేరుకున్నారు. వారం రోజుల పరిశోధనల కోసం వెళ్లిన వారిద్దరూ స్టార్‌లైనర్ లో సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. వారిని అక్కడే వదిలేసి స్టార్‌లైనర్ భూమిని చేరుకుంది.

# అగ్రరాజ్యాన్ని వణికిస్తున్న ప్రకృతి వైపరీత్యాలు

**అమెరికాలో పలు చోట్ల టోర్నడోల బీభత్సం**
**కొన్ని ప్రాంతాల్లో కార్చిచ్చులు - 10 మంది మృతి**

- తుఫాన్ బీభత్సం.. అమెరికాలో 34 మంది మృతి..
- పెనుగాలులకు ఎగిరిపోయిన ఇళ్ల పైకప్పులు
- వంద కి.మీ. వేగంతో వీచిన గాలులకు రోడ్లపై వాహనాలు బోల్తా
- మిన్నెసోటా, సౌత్ డకోటాలకు పొంచి ఉన్న మంచు తుఫాన్ ముప్పు

**న్యూఢిల్లీ,మార్చి,16 :**
అగ్రరాజ్యం అమెరికాలో భీకరమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. పెనుగాలులు, టోర్నడోలు, కార్చిచ్చుల కారణంగా పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. ఈ విపత్తుల కారణంగా ఇప్పటివరకు 10 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. మిస్సోరీలోని బేకర్స్‌ఫీల్డ్ ప్రాంతంలో టోర్నడో బీభత్సంతో ఇద్దరు మృతి చెందగా, టెక్సాస్ పాన్‌హ్యాండిల్‌లోని అమరిల్లో కౌంటీలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. మిస్సోరీలో టోర్నడోల ప్రభావంతో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. అలబామా, కెంటకీ, మిసిసిపీ, టెనసీ, ఇల్లినోయిా, ఇండియానా, టెక్సాస్, టెన్నెసీ రాష్ట్రాలకు టోర్నడోల ప్రమాదం పొంచి ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరించింది. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో కెనడా సరిహద్దు నుంచి టెక్సాస్ వరకు గాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఓక్లహోమా, మిస్సోరీ, న్యూ మెక్సికో, టెక్సాస్, కాన్సస్‌లలో కార్చిచ్చులు వ్యాపిస్తుండటంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మిన్నెసోటా, సౌత్ డకోటాలోని కొన్ని ప్రాంతాలకు మంచు తుపాను హెచ్చరికలు జారీ చేశారు. మార్చి నెలలో ఇలాంటి వాతావరణ పరిస్థితులు సాధారణమే అయినప్పటికీ, ఈసారి తీవ్రత ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.






స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో

# రూ.25.6 కోట్ల వ్యయంతో 750 ఇందిరమ్మ ఇళ్లు

- హైదరాబాద్‌తో పోటీ పడేలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం : సీఎం రేవంత్
- రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు
- రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు
- 1289 సంఘాలకు రూ.100.93 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి అందజేత...

**స్టేషన్‌ఘన్‌పూర్,మార్చి,16,తెలంగాణ పత్రిక :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన ఏడు ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేశారు. ఓరుగల్లు గొప్ప చైతన్యం కలిగిన ప్రాంతమని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఎంతో కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు.
వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.6500 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వరంగల్‌కు విమానాశ్రయం తెచ్చామని, కాజీపేట డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. స్టేషన్ ఘనపూర్ శివారు శివునిపల్లిలో ప్రజా పాలన సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శివునిపల్లి కేంద్రం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన 7ఆర్టీసీ బస్సులను ముఖ్యమంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 48,717 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలపైవడ్డీ రాయితీగా 92 కోట్ల 74లక్షల చెక్కును అందజేశారు. జనగామ జిల్లాలోని1289 సంఘాలకు రూ.100.93 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా "ప్రజాపాలన-ప్రగతి బాట సభ" లో ముఖ్యమంత్రి ప్రసంగించారు.



## తెలంగాణలో మరో.. సర్వీసు రోడ్డు...!

**హైదరాబాద్, మార్చి ,16,తెలంగాణ పత్రిక :**
తెలంగాణ వాసులకు మరో గుడ్ న్యూస్ వినిపిస్తోంది. కొత్తగా నెహ్రూ ఓఆర్ఆర్‌లో ఉన్న కొల్లూరు ప్రాంతానికి.. సర్వీసురోడ్డు నిర్మాణం కాబోతోంది. కొల్లూరులోని ఈదులనాగులపల్లి ఇంటర్‌ఛేంజ్ తర్వాత రైల్వే ట్రాక్ ఉండటంతో.. అక్కడ ఆరులైన్ల మెయిన్ రోడ్డు మాత్రమే ప్రస్తుతం ఉంది. ఇటీవల ఈ సర్వీసు రోడ్డుకు కూడా మార్గం సుగమం అవడంతో అక్కడ రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. దీంతో రైల్వే ట్రాక్‌పై కొల్లూరు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతుం డటమే కాదు..ఈ పనులు తుదిదశకు కూడా చేరుకున్నాయి. హైదరాబాద్‌లో చాలా ప్రాంతాలను కలుపుతూ.. తక్కువ సమయంలో ఎక్కువ దూరం ప్రయాణించే మార్గం ఏదైనా ఉందంటే అది నెహ్రూ ఓఆర్ఆర్ మాత్రమే. అయితే ఈరోడ్డుకు కొల్లూరు తర్వాత నుంచి సర్వీసు రోడ్డు లేదు. దీంతో కొల్లూరు పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## పొట్టిశ్రీరాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది : బండి



**కరీంనగర్, మార్చి,16, తెలంగాణ పత్రిక :**
పొట్టి శ్రీరాములు పేరిటనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు గొప్ప దేశభక్తుడు, గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడని ఆర్యవైశ్యుల ఆరాధ్య నేత అని కొనియాడారు. అట్లాంటి గొప్ప నేత పేరును మార్చాల్సిన అవసరం ఏముందన్నారు. సురవరం ప్రతాపరెడ్డి అంటే మాకు గౌరవముందని, తెలుగు భాష ఉన్నతికి క్రుషి చేశారన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆయన పేరును పెట్టుకుంటే అభ్యంతరం లేదన్నారు. కానీ పొట్టి శ్రీరాములు తొలగించి అవమానించడం కరెక్ట్ కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన కులాభిమానంతోనే పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించారన్నారు. సీఎం తీరు దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులతోపాటుఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. పొట్టి శ్రీరాములంటే ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష ప్రాణాలర్పించిన అమరజీవి మాత్రమే కాదని,గొప్ప దేశభక్తుడన్నారు.
స్వాతంత్ర్య సమరయోధుడని, మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులను వదిలేసుకుని దేశం కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. మహాత్మాగాంధీజీ ఇష్టమైన వ్యక్తి. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడన్నారు.
సత్యాగ్ర హా,క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 3సార్లు జైలుశిక్ష అనుభవించాడని, హరిజనోద్యమం కోసం అనేక పోరాటాలు చేసిన నాయకుడన్నారు. ఎన్టీఆర్‌పార్క్‌కు ఆయన పేరునుతొలగించే దమ్ముందా,కాసు బ్రహ్మానం దరెడ్డి, నీలం సంజీవరెడ్డి పేరిట ఉన్న పార్కులకు వాళ్ల పేర్లను తొలగించే దమ్ముందా..కోట్ల విజయభాస్కర్ పేరిట ఉన్న స్టేడియంకు ఆపేరును తొలగించే దమ్ముందాఅని అంతేం దుకుట్యాంక్ బండ్‌పై అనేకమంది ఆంధ్రుల విగ్రహా లున్నా యని,వాటిని కూడా తొలగిస్తారా అని ప్రశ్నించారు.

# సింగరేణిపై ప్రైవేటీకరణ కుట్రలు..!?

కీలక పోస్టులకు కాంట్రాక్టు పద్ధతా..? - రక్షణ విభాగంలో అవినీతికి ఆస్కారం..?
మెడికల్ అన్‌ఫిట్‌లో తలదూర్చే అవకాశం..? - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం..!

**హైదరాబాద్, మార్చి ,16,తెలంగాణ పత్రిక :**
సింగరేణిలో అత్యంత కీలక పోస్టులను ప్రైవేటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించడంపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చెప్పిందే నిజమవుతున్నదని, కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందన్నారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాక్లులను ప్రైవేటుపరం చేసి,ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని చెప్పారు. దేశంలోనే వందేండ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యంచేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణశాసనాలేనని తెలిపారు. లాభాల పంట పండించి దేశ విద్యుత్ అవసరాలు తీర్చడంలో మూల స్తంభంలా నిలిచినందుకు సింగరేణి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన సింగరేణిని కాపాడుకునేందు కు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని చెప్పారు. కార్మికుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చవిచూపిస్తామన్నారు.
సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలు ఒక్కొక్కటీ బట్టబయలు అవుతున్నాయా?దీనికోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయా? ఇప్పటికే రెండు బ్లాక్‌ల గనులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన పాలకులు,తాజాగా ప్రైవేటీకరణలో భాగంగా మలి అడు గులు వేశారా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నా యి. అత్యంత కీలకమైన సెక్యూరిటీ (రక్షణ విభాగం), వైద్య విభాగాల్లోని ఇద్దరు ఉన్నతాధికారులను ప్రైవేటు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించడానికి తాజాగా యాజ మాన్యం జారీచేసిన నోటిఫికేషనే ఆ అనుమానాలకు తావిస్తున్నది. సింగరేణి ప్రైవేటీకరణలోభాగంగా ఇప్పటికేకేంద్రం గనులకు వేలం వేస్తున్నది.



## లోపలి కోట హనుమాన్ మందిరం దుకాణాలు (షాపులు ) బహిరంగ వేలం : ఈ వో రుద్రప్ప



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 16) హిందూ విషయం తెలియజేయునది ఏమనగా శ్రీహనుమాన్ మందిరం లోపల పూట సదా శివపేట పట్టణము జిల్లా సంగారెడ్డి చెందిన దుకాణం (షాపులు)4 లీజుకు ఇచ్చుటకుగాను తేదీ24/03/2025 నాడు ఉదయం 12 గంటల 30 నిమిషాలకు బహిరంగ వేలము చేయబడును. ఆసక్తి గలవారు రూపాయలు 50,000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనగలరని తెలియజేస్తున్నాము. హనుమాన్ మందిరం ఈవో రుద్రప్ప

## లోపలి కోట హనుమాన్ మందిరం దుకాణాలు (షాపులు ) బహిరంగ వేలం ఈ వో రుద్రప్ప



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 16) హిందూ విషయం తెలియజేయునది ఏమనగా శ్రీ హనుమాన్ మందిరం లోపల పూట సదాశివపేట పట్టణము జిల్లా సంగారెడ్డి చెందిన దుకాణం (షాపులు)4 లీజుకు ఇచ్చుటకు గాను తేదీ24/03/2025 నాడు ఉదయం 12 గంటల 30 నిమిషాలకు బహిరంగ వేలము చేయబడును. ఆసక్తి గలవారు రూపాయలు 50,000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనగలరని తెలియజేస్తున్నాము. హనుమాన్ మందిరం ఈవో రుద్రప్ప

## సదాశివపేట పట్టణ మరియు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరాసన ర్యాలీ నిర్వహించడం జరిగింది



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 16): సదాశిపేట పట్టణంలో స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి బసవేశ్వర చౌక్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించే తెలంగాణ శాసనసభ స్పీకర్ పై బడ్జెట్ సమావేశంలో టిఆర్ఎస్ శాసనసభ్యులు జగదీష్ రెడ్డి అనుచిత వాక్యాలు చేసినందుకు గాను నిరసన ర్యాలీ నిర్వహించి కేటీఆర్ మరియు జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను ధ్వంసం చేయడం జరిగింది సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు సిద్ధన్న,మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్, విశ్వనాథం, శంకర్ గౌడ్, ఎంపీటీసీలు, ఎంపీపీలు, నాయకులు రాహుల్, సారా ప్రశాంత్ గౌడ్,వెంకన్న, తుకారం, తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఐ నాయకులు..

సుజాతనగర్ మండల రిపోర్టర్. మార్చ్ 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండలం, సింగభూపాలెం గ్రామపంచాయతీ వాస్తవ్యులు పొదిల సర్వేశ్వరరావు – పద్మావతి గార్ల కుమారుడు ప్రశాంత్ కుమార్ – సుధ వివాహ కార్యక్రమంలో పాల్గొని, ఆశీర్వదించి వేపల గడ్డ గ్రామ వాస్తవ్యులు కసన బోయిన వినయ్ కుమార్ – సింధు గార్ల వివాహ మహోత్సవంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు , సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు , సుజాతనగర్ మండల సంయుక్త కార్యదర్శి, కొమారి హనుమంతరావు , రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి ధర్మారావు , కోమటిపల్లి తాజా మాజీ ఎంపీటీసీ మూడ్ గణేష్ , జోనబోయిన కొమరయ్య , భూక్య రవి ,కొమరి కృష్ణ ,భూక్య రాజేష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.





# కారు డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## దేశంలో ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటించాలి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 16): సదాశివపేట పట్టణంలో కారు డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిన్న రాత్రి ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరూ మతసామరస్యంతో కలిసిమెలిసి ఉండాలని CITU జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు కారు డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిన్న రాత్రి పోలీస్ స్టేషన్ పక్కన కార్ల అడ్డ దగ్గర ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు అందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. భారతదేశంలో మన రాజ్యాంగం ప్రకారం ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలి మతసామరస్యాన్ని అందరూ పాటించాలని అన్నారు. మన భారతదేశం సామరస్యానికి ఒక ప్రతీక. కారు డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు చేసుకొని వారి సమస్యల కోసం యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తోంది . పోరాటాలు నిర్వహించడమే కాకుండా మతసామరస్యాన్ని కాపాడడం కోసం ముందు వరుసలో డ్రైవర్ సోదరులు ఉన్నారన్నారు. రాబోయే కాలంలో యూనియన్ ఆధ్వర్యంలో ఇంకా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించాలి అని అన్నారు ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన డ్రైవర్ సోదరులకు అందరికీ సిఐటియు తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కారు డ్రైవర్స్ వినియన్ అధ్యక్షులు




ఎండి నజీర్ మాట్లాడుతూ రంజాన్ మాసం మాకు పవిత్రమైంది అన్నారు ఈ మాసంలో అందరూ ఉపవాసాలతో ప్రతి ఒక్క ముస్లిం సోదరులు ఉంటారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మా యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ ఇఫ్తార్ విందులో అందరూ పాల్గొని జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికి ఆయన పేరు పేరునా ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎండి ఇబ్రహీం ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ కారు డ్రైవర్స్ యూనియన్ నాయకులు శివ సంతోష్ కుమార్ ఖలీల్ పటేల్ మహబూబ్ అలీ, సత్తార్ బై, తాజు ,లయక్ . వెంకన్న నర్సింలు, డ్రైవర్ సోదరులందరూ పాల్గొన్నారు

# జగదీష్ రెడ్డి మాటలు జాగ్రత్త

## - దళితుడు స్పీకర్‌గా ఉండడం బిఆర్ఎస్ కు ఇష్టం లేదా- జగదీశ్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలి -బిఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ - బిఆర్ఎస్ నాయకులు అహంకార వైఖరిని వీడాలి -జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



కుకునూరుపల్లి, మార్చి 16,(తెలంగాణ పత్రిక):అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ పై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తి అప్రజాస్వామికని కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం దళిత స్పీకర్ పై జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ నాయకులు కుకునూరుపల్లి మండల కేంద్రంలో జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం చూపే అసెంబ్లీలో స్పీకర్ పట్ల జగదీశ్ రెడ్డి మాట్లాడిన తీరును రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. సభలో సభ్యులందరు సమానమేనన్నారు. బిఆర్ఎస్ పార్టీకి అధికారం పోయిన అధికారంలో ఉందన్న భ్రమలో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అన్నారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కందుకూరి ఐలయ్య మాట్లాడుతూ దళితుల పట్ల వ్యతిరేకంగా మాట్లాడిన జగదీశ్ రెడ్డి ని ప్రజలు గ్రామాల్లో తిరగినియ్యరన్నారు. అసెంబ్లీ స్పీకర్ పై అనుచితంగా మాట్లాడిన జగదీశ్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఐలం శివ యాదవ్, కందుకూరి ఐలయ్య, మిట్టపల్లి బుషి, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ముదిరాజ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొంతం కరుణాకర్, కాంగ్రెస్ ఎస్సి సెల్ నాయకులు బచ్చలి బాబు, మారపాక శివ కుమార్, స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, రెడ్డమైన రవీందర్, సుదర్శన్ చారి, మల్లం లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, పత్తిరి రాము, భూపాల్, రెడ్డమైనా యాదగిరి, రామస్వామి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారని విరుపాక శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## పేద వధువు పెళ్లికి రూ.10వేల సాయం.... -కాంగ్రెస్ పార్టీ నాయకుడు చక్రధర్ గౌడ్ ఉదారత

నంగునూరు, మార్చి 16 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కందికట్ల కిషన్ సోదరి వివాహానికి కాంగ్రెస్ నాయకుడు, ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాధగోని చక్రధర్ గౌడ్ తన వంతు సహాయంగా రూ.10 వేలు అందించారు. నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని వధువుకు శనివారం రాత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు యువజన కాంగ్రెస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు దేవులపల్లి రాజు, మండల శాఖ అధ్యక్షుడు సాయి శ్యామ్, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, దేవులపల్లి చింటూ, మచ్చ బాలరాజు, కందికట్ల పర్శరాములు, దేవులపల్లి అనిల్, దేవులపల్లి మహేష్, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు. ... కందికట్ల కిషన్ సోదరి వివాహానికి టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ ఎస్ సీ సెల్ మాజీ జిల్లా సెల్ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి కలిసి తమ వంతు సహాయంగా 100 కేజీల బియ్యం



అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు శివప్రసాద్ గౌడ్, యువజన కాంగ్రెస్ కార్యవర్గ అధ్యక్షుడు దేవులపల్లి రాజు, కాంగ్రెస్ నాయకులు సాంబయ్య, ప్రసాద్, లక్ష్మణ్, చింటూ, శ్రీకాంత్, రాకేష్, చందు, అజయ్, నితిన్, శేఖర్, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి...

### -టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్

నంగునూరు, మార్చి 16 (తెలంగాణ పత్రిక):బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డినిఅసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం కాకుండా ఆయన శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మను(ఫ్లెక్సీ) దగ్ధం చేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాసన సభ సభ్యత్వాలను రద్దు చేసిన విషయాన్నికేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు గుర్తుకు తెచ్చుకోవాలని చెప్పారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అగౌరవ పరచడం సిగ్గుచేటని, ఆయనకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఆందోళనల పేరిట రోడ్డున పడడం తగదని నిలదీశారు. ముఖ్యంగా దళితులంటే కేసీఆర్ కుటుంబానికి గిట్టదని, నాడు దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ తానే సీఎం పదవిలో కూర్చున్న విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి మంత్రి రాజయ్యను ఎలాంటి కారణం లేకుండా మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి దళిత సమాజాన్ని కించపరిచినట్లు తెలిపారు. గతంలో మీర కుమారికి లోకసభ స్పీకర్ పదవిచ్చి గౌరవిందని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా నియిమించిన కాంగ్రెస్ తెలంగాణా ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు సశానసభ స్పీకర్ పదవులు ఇచ్చి దళితుల పైన కాంగ్రెస్ పార్టీ కి ఉన్న గౌరవాన్ని ప్రేమను తెలిపారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న ప్రేమను ప్రజలు, దళిత సమాజం అర్థం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమం లో చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, రాగుల కృష్ణ, కరెడ్ల వెంకట్ రెడ్డి, దాసరి కిషన్, దేవులపల్లి రాజు, తుపాకుల శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేశం, బంగారు నర్సింలు, ప్రసాద్, అశోక్, పంగ శేఖర్ రెడ్డి, రాకేశ్ పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి సభ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్






ధర్మసాగర్ మార్చి 16 ( తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో రేవంత్ రెడ్డి రాకకు సభకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగలను బి ఆర్ ఎస్ నాయకులు కర్ర సోమిరెడ్డి మునిగేలా రాజులను ధర్మసాగర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ అరెస్టును నిరసిస్తూ ధర్మసాగర్ మండల కేంద్రంలో పెట్రోల్ బంకు సమీపంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా టైర్లను కాల్చి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోంపల్లి అన్వేష్ మాదిగ మాట్లాడుతూ ఖబర్దార్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ

గ్రూప్స్ ఉద్యోగాలను నిలిపివేయాలని సరియైన న్యాయ వైద్యమైన ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే గ్రూప్స్ ఫలితాలు విడుదల చేస్తానని రేవంత్ రెడ్డి మాట ఇచ్చి మోసం చేశాడని అందుకోసమే నిరసన కార్యక్రమంగా రేవంత్ రెడ్డి సభను అడ్డుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామని ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే కళ్యాణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నక్క రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపు మరమత్తు చేయాలి.. ఖాళీ బిందెలతో మహిళల నిరసన..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 16: మండల కేంద్రం నెల్లికుదురు పాత కో–ఆపరేటివ్ భవనం ముందున్న మంచినీటి బోరు రిపేర్ చేయాలను కోరుతూ ఆ ప్రాంత మహిళలు ఆదివారం ఖాళీ బిందెలతో చేతి పంపు వద్ద నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు నిరసనకు మద్దతు పలికి మాట్లాడుతూ.. సంబంధిత చేతిపంపు నీటిని ఈ ప్రాంతం తో పాటు నెల్లికుదురు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో మంచినీరుగా తాగేవారని బోరు పాడై సంవత్సరమైనా రిపేర్ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోనే ఇంతటి దుస్థితి ఉంటే పలు గ్రామాల్లో చేతిపంపులు పాడై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి పట్టించుకునే వారే లేకుండా పోయారన్నారు. వెంటనే పాడైపోయిన బోర్లన్నిటిని మరమ్మతులు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తోట యాకయ్య శ్రీను సోని యశోద సుభద్ర నందిని ఎల్లమ్మ శోభ మంగమ్మ జయమ్మ జహరబి అఫీజా అస్మా తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మ లో పాల్గొన్న. కూనమనేని



కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. కూరపాటి పెద్దిరాజు. దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన. ఈ యొక్క కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో. బిఆర్ఎస్ పార్టీ నాయకు లు కేటీఆర్ మరియు జగదీష్ రెడ్డి లా దిష్టిబొమ్మ దగ్ధం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 16. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనకల కిష్టయ్య సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డి ల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది మీడియాతో మాట్లాడుతూ

అసెంబ్లీలో స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగిందని ఇకనైనా టిఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని, కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులకు మీ పాలన నచ్చకనే తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించినారు, ఈ విషయం మర్చిపోవద్దని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని మీడియా ద్వారా హెచ్చరించినారు

# సంపాదకీయం

## రష్యా గ్యాస్ రవాణా నిలిపివేత!

మరి కొద్ది వారాల్లో ఉక్రెయిన్–రష్యా సంక్షోభం నాలుగో సంవత్సరంలో ప్రవేశించనుంది. ఒప్పంద గడువు ముగియటంతో తూర్పు ఐరోపా దేశాలకు సరఫరా అవుతున్న రష్యా సహజవాయువును తమ భూభాగంలోని పైప్‌లైన్ నుంచి జనవరి ఒకటి నుంచి నిలిపి వేస్తున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. ఒప్పంద పునరుద్ధరణ సంప్రదింపులకు ససేమిరా అంది. ఈ నిర్ణయాన్ని చారిత్రాత్మకమైన దిగా వర్ణించింది. ఈ చర్య ద్వారా రష్యాను ఆర్థికంగా దెబ్బ తీసి, పోరు నిలిపివేసేందుకు ఒత్తిడికి పూనుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఇప్పటికే అనేక ఐరోపా దేశాలు ఆంక్షల అమల్లో భాగంగా రష్యా నుంచి గ్యాస్ కొనుగోళ్లు నిలిపివేసిన సంగతి తెలిసిందే. చట్టపరంగా లేదా సాంకేతికంగా చేయగలిగిందేమీ లేదని రష్యా పేర్కొన్నది. ఈ పరిణామంతో ఇప్పటికే గణనీయంగా పడిపోయిన ఎగుమతులు మరింతగా తగ్గనున్నాయి. దీని వలన రష్యాకు జరిగే నష్టం కంటే గ్యాస్ దిగుమతి చేసుకొనే దేశాల మీద ఆర్థిక భారం పడనుందని విశ్లేషణలు వెలువడ్డాయి. మూడు సంవత్సరాలుగా పశ్చిమ దేశాలు అమలు జరుపుతున్న ఆంక్షల వలన తనదైన తీరులో పుతిన్ పరిస్థితికి తగినట్లుగా కొత్త మార్కెట్లను వెతుకుతున్నాడు. ఈ పైప్‌లైన్ ద్వారా రష్యాకు ఏటా ఐదు బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్‌కు ఒక బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చేది. టర్కీ ద్వారా మరో పైప్ లైన్ ద్వారా సరఫరా అవుతున్న రష్యన్ గ్యాస్‌కు ఎలాంటి అంతరాయం లేదు. ఐరోపాకు రష్యా నుంచి జరుగుతున్న 35 శాతం సరఫరాలకు ఇప్పుడు పదికి పడిపోయాయి. తమ రెండు దేశాల మధ్య సాగుతున్న పోరుకు త్వరలో ముగింపు పలకనున్నట్లు రష్యా అధినేత పుతిన్, ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ 2024 సంవత్సర ముగింపులో ప్రకటించారు తప్ప ఎలా అన్నది చెప్పలేదు. తాను అధికారానికి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ పోరుకు స్వస్తి పలుకుతానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. మరోవైపు పదవి నుంచి దిగిపోతున్న తరుణంలో జో బైడెన్ ఉక్రెయిన్‌కు పెద్ద మొత్తంలో ఆయుధాలతో పాటు ఆరుబిలియన్ డాలర్ల గ్రాంట్ అందచేయనున్నట్లు ప్రకటించాడు. మూడు సంవత్సరాల సైనిక చర్యను చూసినపుడు పశ్చిమ దేశాల మీడియా ఎన్నిక కట్టుకథలు చెప్పినప్పటికీ ప్రారంభ దినాలతో పోలిస్తే రష్యా ఆధీనంలోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలు పెరిగాయి. జనం నమ్మక పోవటంతో ఇప్పుడు తగ్గించాయి. రష్యా 2023లో స్వాధీనం చేసుకున్న విస్తీర్ణంతో పోల్చితే 2024లో ఏడు రెట్లు అదనంగా నాలుగు వేల చదరపు కిలోమీటర్లలో చొచ్చుకు పోయింది. ప్రారంభంలో చేసిన పొరపాట్లను పునరావృతం కానివ్వకుండా వేగాన్ని తగ్గించి మెల్లమెల్లగా ముందుకు పోతున్నది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తున్నది. గతేడాది ఎదురు దాడులకు దిగిన ఉక్రెయిన్ తన సరిహద్దు సమీపంలోని రష్యాలో కొంత ప్రాంతాన్ని ఆక్రమించి అక్కడే తిష్టవేసింది. మూడు సంవత్సరాల రష్యా దాడులకు కొత్త సంవత్సరంలో స్వస్తి పలుకుతామని, ఈ ఏడాది తమదే అని జెలెన్‌స్కీ నూతన సంవత్సర సందేశంలో పేర్కొన్నాడు. ఈ పోరులో అమెరికా తమవెంటే ఉందన్నాడు. తమ భూభాగం నుంచి గ్యాస్ రవాణా నిలిపివేత రష్యాకు అతి పెద్ద ఓటమి అన్నాడు. నూతన సంవత్సరంలో పరిస్థితి నాటకీయంగా మారిపోతుందని పుతిన్ వార్షిక విలేకర్ల సమావేశంలో చెప్పాడు. మూడేళ్ల పోరులో పది లక్షల మంది మరణిం చటం లేదా గాయపడినట్లు, ఉక్రెయిన్ ఓటమి బాటలో ఉన్నట్లు బిబిసి పేర్కొన్నది. ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటల్లోనే యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన మీద సందేహాలు తలెత్తుతున్నాయి. అయితే పైకి ఏం మాట్లాడినప్పటికీ విశ్వసనీయత లేని ట్రంప్ మాటలను ఎవరూ పెద్దగా పట్టించుకోవటం లేదు. తొలి విడత అధికారానికి వచ్చినపుడు నాటో ఏర్పాటుతో లబ్ధి పొందుతున్నది ఐరోపా కాగా దాని కోసం తామెందుకు ఖర్చు పెట్టాలంటూ ట్రంప్ మాట్లాడిన సంగతి తెలిసిందే. ట్రంప్ తీరుతో గడచిన నాలుగు సంవత్సరాలుగా అనేక దేశాలు నాటో కూటమితో పాటు తమ మిలిటరీ బడ్జెట్‌లను కూడా గణనీయంగా పెంచాయి. ఉక్రెయిన్ పోరులో ఉక్రెయిన్ ఓడిపోతే ఐరోపా దేశాలకు రష్యా నుంచి ముప్పు పెరుగుతుందని అమెరికా భయపెడుతోంది. పశ్చిమ దేశాలు అమలు జరుపుతున్న ఆంక్షల వలన తనదైన తీరులో పుతిన్ పరిస్థితికి తగినట్లుగా కొత్త మార్కెట్లను వెతుకుతున్నాడు. ఈ పైప్‌లైన్ ద్వారా రష్యాకు ఏటా ఐదు బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్‌కు ఒక బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చేది. టర్కీ ద్వారా మరోపైప్ లైన్ ద్వారా సరఫరా అవుతున్న రష్యన్ గ్యాస్‌కు ఎలాంటి అంతరాయం లేదు. ఐరోపాకు రష్యా నుంచి జరుగుతున్న 35 శాతం సరఫరాలకు ఇప్పుడు పదికి పడిపోయాయి. తమ రెండు దేశాల మధ్య సాగుతున్న పోరుకు త్వరలో ముగింపు పలకనున్నట్లు రష్యా అధినేత పుతిన్, ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ 2024 సంవత్సర ముగింపులో ప్రకటించారు తప్ప ఎలా అన్నది చెప్పలేదు. తాను అధికారా నికి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ పోరుకు స్వస్తి పలుకుతానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. మరోవైపు పదవి నుంచి దిగిపోతున్న తరుణంలో జో బైడెన్ ఉక్రెయిన్‌కు పెద్ద మొత్తంలో ఆయుధాలతో పాటు ఆరుబిలియన్ డాలర్ల గ్రాంట్ అందచేయనున్నట్లు ప్రకటించాడు. మూడు సంవత్సరాల సైనిక చర్యను చూసినపుడు పశ్చిమ దేశాల మీడియా ఎన్నిక కట్టుకథలు చెప్పినప్పటికీ ప్రారంభ దినాలతో పోలిస్తే రష్యా ఆధీనంలోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలు పెరిగాయి. జనం నమ్మక పోవటంతో ఇప్పుడు తగ్గించాయి. రష్యా 2023లో స్వాధీనం చేసుకున్న విస్తీర్ణంతో పోల్చితే 2024లో ఏడు రెట్లు అదనంగాఅయితే అవగాహనకు విరుద్ధంగా ఉక్రెయిన్‌కు నాటో తీర్థమిచ్చి తమ ముంగిట్లోకి ముప్పు తెస్తున్నారనే కారణంతోనే అడ్డుకొనేందుకు పుతిన్ సర్కార్ మిలిటరీ చర్యకు పూనుకున్న సంగతి తెలిసిందే. ట్రంప్ పైకి ఏమి చెప్పినప్పటికీ నాటో రంగం నుంచి అమెరికా తగ్గి ఐరోపాను స్వతంత్రంగా పని చేయనివ్వటం కలలో మాట. పశ్చిమ దేశాలను ఎదుర్కొనేందుకు రష్యా–చైనా మరింత సన్నిహితం అవుతున్నాయి. ఈ పూర్వ రంగంలో ట్రంప్ యంత్రాంగం అదిరించి బెదిరించి ఐరోపాను తమ పరిధిలో ఉంచుకుంటుంది తప్ప వదలి వేసే అవకాశమే లేదు.

# దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

### - కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం

కొండపాక, మార్చి 16, (తెలంగాణ పత్రిక):దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండల పరిధిలో గల వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే తారక రామారావుల దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో దళిత స్పీకర్ ప్రసాద్ ను ఏకవచనంతో సంబోధించడంతోపాటు, అసెంబ్లీ నీ జాగీరు కాదు అనే విధంగా సంబోధించడం అనేది ఒక దళిత వ్యక్తి అసెంబ్లీ స్పీకర్ గా ఉండడాన్ని జీర్ణించుకోలేక స్పీకర్ పట్ల అసభ్యంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న తారక రామారావు కూడా దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం చిన్నచూపుతో మాట్లాడడం అనేక సంఘటనలు చూసామన్నారు. బిఆర్ఎస్ గతంలో కూడా దళితుల పట్ల వివక్ష చూపిందని, రాజయ్యను ఉపముఖ్యమంత్రిగా పెట్టి వెంటనే అతని పదవిని తొలగించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఈ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిని దళితున్నే చేస్తానని మోసం చేసిందని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేశారని, దళిత బంధు పేరుతో దళితుల మధ్య చిచ్చు పెట్టి వాళ్ళ జీవితాలతో చెలగాటం ఆడి మోసం చేశారని మండిపడ్డారు. ఇలా చెప్పుకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులను అడుగడుగునా కించపరిచి అవమానపరిచిన



సందర్భాలు కోకోల్లాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. కావున దళిత స్పీకర్ అయిన ప్రసాద్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి జగదీశ్వర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోయడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బట్ట పరశురాములు, కోపరేట్ డైరెక్టర్ సురేందర్ రావు, కొండపాక మండల యూత్ ప్రెసిడెంట్ బాబు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మెరుగు ప్రభాస్, కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్ మాదిగ, ఎన్ఎస్యుఐ మండల్ ప్రెసిడెంట్ త్రినేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిరంజీవి యాదవ్, మాజీ సర్పంచ్ నీలా మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ నరసింహారావు, రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ తాళ్లపల్లి అంజయ్య, బందారం మల్లేశం, వెంకట్, కరుణాకర్, కొండపాక రమేష్, గంగాధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సిద్దులు, రాశుల శ్రీనివాస్, సంజీవ్, కొమ్ము రాజశేఖర్, ప్రవీణ్, నాగరాజు, కిషన్ రావు, నరేష్, సాగర్, సురేందర్, అంబటి రాజు, వార్డు సభ్యులు నరేష్, మల్లేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ... దళితులను అవమాన పరుస్తుంది

### - శాసన సభాధిపతిని అవమానపరిచిన జగదీష్ రెడ్డిని వెంటనే భర్తరఫ్ చేయాలి
### - జగదీష్ రెడ్డి, కేటీఆర్, హరీష్ రావ్ ల దిష్టి బొమ్మలు దగ్ధం -
### మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



చిన్నకోడూరు, మార్చి 16 (తెలంగాణ పత్రిక): శాసన సభ స్పీకర్.. దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ ని నిండు శాసనసభలో ఈ సభ నీ సొంతం, నీ జాగిరి కాదని అహంకారంతో మాట్లాడిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని, అందుకు సహకరించిన కేటీఆర్, హరీష్ రావ్ లను వెంటనే శాసనసభ నుండి భర్తరఫ్ చేయాలనీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీ కృష్ణ ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల కేంద్రం లో జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్, హరీష్ రావుల దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దళితుణ్ణి ముఖ్య మంత్రి చేస్తానని మాట ఇచ్చిన కేసీఆర్ మాట తప్పడమే కాకుండా ఒక దళితుడు ఉప ముఖ్య మంత్రి అయితే ఓర్వలేక మంత్రి పదవి నుండి తొలగించి దళితులను రెండవసారి మోసం చేసారని గుర్తు చేసారు. దళితులకు మూడు ఎకరాల భూమిని, దళిత బంద్ అని ఇలా అనేకసార్లు దళితులపై వివక్ష చుపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే దళితులపై వున్నా చిత్త శుద్ధితో ఉప ముఖ్య మంత్రి పదవి మరియు శాసన సభ స్పీకర్ పదవి దళిత నాయకులకు ఇచ్చి గౌరవించిందిఅన్నారు. అదేవిధంగా అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షత పదవి కూడా ఒక దళిత నాయకుడికి ఇచ్చి దళితులపై వున్నా చిత్తశుద్ధిని కాంగ్రెస్ పార్టీ తెలియజేసిందన్నారు. దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా సుప్రీం కోర్టు ఆదేశాలతో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికి, సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. అవినీతి అధికారనికి దోచుకొని దాచుకోవడానికి అలవాటు పడిన బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి నిరాశ నిస్పృహలో దళితులపై దాడికి దిగడం సిగ్గుచేటన్నారు. ఇంకోసారి దళితులపైన, కాంగ్రెస్ దళతనాయకులపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని.. ఎక్కడికక్కడ మిమ్మల్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపధ్యక్షులు, సందబోయిన పరశురాం, సెక్రటరీ కొరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, ఫిషర్ మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, నాయకులు నముండ్ల వినోద్, కాల్వ జగన్, కోమ్ము ఎల్లయ్య, గుడిమల్ల మల్లేశం, పాకాల శ్రీకాంత్ రెడ్డి, తాళ్లపల్లి రాజు, అనిల్, శ్రీకాంత్, కర్రె మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి


### - టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 16 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి పైన, ప్రభుత్వం పైన ఉన్నదని టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం ఆదివారం సిద్దిపేటలోని ఉపాధ్యాయ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.తిరుపతి రెడ్డి మాట్లాడుతూ శాసనమండలిలో శనివారం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ కోరికలు కోరకూడదని అనడం శోచనీయం, చాలా విచారకరమని అన్నారు. తమ ప్రభుత్వం రాగానే వెంటనే పెండింగ్ డీఏలు చెల్లించి, ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని, పెన్షనర్లకు డీఏలు వెంట వెంటనే చెల్లిస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చారని తెలిపారు. సీపీఎస్ రద్దు చేస్తామని హామీలు ఇచ్చారు. ఈ హామీలు నెరవేర్చడంలో ముఖ్యమంత్రి వాయిదాలు వేస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆకాంక్షల్ని నెరవేర్చడం లేదన్నారు. గతంలో ఒక డీఏ ఇచ్చినప్పుడు మార్చి నెలలో కచ్చితంగా ఇంకోటి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ రోజు తమ వద్ద డబ్బులు లేవని ఉద్యోగులు, ఉపాధ్యాయులు డీఏలు, ఇతర ఏ ప్రయోజనాల గురించి ఆలోచించొద్దని, అడుగొద్దని అనడం సమంజసం కాదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు హక్కుగా రావాల్సిన డీఏలు, పీఆర్సీలను వెం




టనే ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2023 జూలై నుండి అమలు కావాల్సిన పీఆర్సీని 30 శాతం ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలియజేశారు. ఐక్య కార్యాచరణ సమితి ఏప్రిల్ ఒకటి నుండి తమ కార్యాచరణను ప్రకటించిందని, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలి వచ్చి ఆందోళనను విజయవంతం చేయనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజయ్య, జిల్లా అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, సత్యనారాయణ, శివాజీ, అజీజ్, రామ్ రెడ్డి, పాపిరెడ్డి, మంజుల , ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్లు జమీర్ మోహియొద్దీన్, జానకి రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్యను కలిసినరాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలంలోని,పొదెం కార్యాలయంలో, మర్యాదపూర్వకంగా.కలిసిన,కొత్వాల, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా,డీసీసీ అధ్యక్షులు, మరియు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్యను. కొత్వాల శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా పోదాం వీరయ్య వెంట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్, చింతిరాల రవి ఉన్నారు. ఈ కార్యక్రమంలో,పాల్వంచ మాజీ జడ్పీటీసీ,సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు బాదార్ల జోషి, బాలినేని నాగేశ్వరరావు, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, బానోత్ బాలాజీ, ఎలికా వెంకట్రావు, భావ్ సింగ్, తదితరులుహాపాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 16 మార్చ్ ( తెలంగాణ పత్రిక) ఇల్లందు పట్టణంలో సుమారు 37 కోట్ల అంచనా వ్యయంతో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## ముత్యాల లక్ష్మి నారాయణమ్మ మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 16): మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు సోదరీమణి మరియు ముత్యాల వీరభద్రం, ముత్యాల రమణమూర్తి ల మాతృమూర్తి ముత్యాల లక్ష్మి నారాయణమ్మ ఆదివారం ఉదయం పరమపదించారు. ఈ విషాద వార్తను తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ముత్యాల లక్ష్మి నారాయణమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. అలాగే, వారి కుటుంబ నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి






(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 16): ఖమ్మం/వైరా : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో శనివారం రాత్రి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మంలోని శ్రీలక్ష్మీ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జొన్నలగడ్డ రవి కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చౌడపు వెంకటేశ్వర్లు కల్యాణ మండపం, ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వైరా పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి స్థానికంగా జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, బానోత్ విజయబాయి తదితరులు పాల్గొన్నారు.


## కుమ్మర సంఘం నాయకుడి దశదినకర్మలలో నివాళు లర్పించిన కుమ్మరి సంఘం

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 16 మార్చ్ ( తెలంగాణ పత్రిక)సల్లూరి పుల్లయ్య దశదిన కార్యక్రమం లో పాల్గొనీ నివాళులర్పించిన కుమ్మర సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు న్యాయవాది మల్లెల ఉషారాణి, రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం,, కొయ్యడబ్రహ్మం,, రేణిగుంట్ల రవిచంద్ర ,,,మల్లెల లక్ష్మీపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆ మెడ రేణుక ,,నాగభూషణం,, ఇతర నాయకులు పాల్గొని నివాళులర్పించినారు



# ఆకట్టుకునే రాత... అధిక మార్కులకు చేయూత.!






చదివిన అంశాలను ఆకట్టుకునేలా రాయాలి. రాసిన అంశంలో స్పష్టత ఉండాలి. రాసిన అంశంలో స్పష్టత కలిగి ఆకట్టుకునేలా ఉంటే పరీక్షల్లో మెరుగైన ఫలితం సాధించవచ్చు. అక్షర దోషాలు, రాతలో గజిబిజి, కొట్టివేతలు లేకపోతే పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు పొందవచ్చు. పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల సమయం సమీపిస్తుండడంతో విద్యార్థుల సన్నద్ధత తుది దశకు చేరుకుంది. విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను మననం



చేసుకుంటూ పరీక్షలకు తయారు అవుతున్నారు. ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పరీక్షలలో పరీక్షా పత్రంపై పలు మెళకువలు పాటిస్తూ సమాధానాలు రాయాలని సిద్దిపేటకు చెందిన చేతిరాత ప్రముఖ నిపుణులు ఎజాస్ అహ్మద్ సూచించారు.

**ఏడాదిలో చదివింది మూడు గంటల్లో రాస్తేనే....**

ఏడాది పాటు చదివిన సబ్జెక్టులోని అంశాలను మూడు గంటల్లో రాయాల్సి ఉంటుంది. సైన్స్ కు సంబంధించి భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలకు గంటన్నర చొప్పున సమయం ఉంటుంది. ఈసారి పరీక్షలలో 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్ ను, సైన్స్ కు సంబంధించి భౌతిక రసాయన శాస్త్రానికి 12 పేజీలు, జీవ శాస్త్రానికి 12 పేజీల ఆన్సర్ బుక్ లెట్లు ఇస్తారు. అదనపు సమాధాన పత్రాలు ఇవ్వరు. ఈ పేజీలలో మాత్రమే సమాధానాలను రాయాలి. ప్రతి పేజీలో 24 లైన్లు(గీతలు) ఉంటాయి.

**ఎరుపు, పచ్చ ఇంకు వాడొద్దు...**

సమాధాన పత్రంలో సమాధానాలు రాసేటప్పుడు ఎరుపు, పచ్చ ఇంకు పెన్నులు వాడరాదు. శీర్షికలను స్కెచ్ పెన్నులతో రాయవచ్చు. ఒక ప్రశ్నకు సమాధానం పూర్తయ్యాక పెన్సిల్ తో గీత గీయవచ్చు. లేదంటే ఒక లైను వదిలి పెడితే సరిపోతుంది. పరీక్ష ప్రారంభంలో నెమ్మదిగా చివరి నిమిషాల్లో వేగంగా రాసి పరీక్షను ముగించ వద్దు. ప్రశ్నపత్రంలో ఇచ్చిన ప్రశ్నల సంఖ్యకు రాసే సమాధానాల నిడివి ఆధారంగా సమయాన్ని విభజించుకుని సమాధానాలు రాయాలి. ముందుగా సమాధానం బాగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వరుస క్రమంలోనే రాయాలనే నిబంధన ఏమీ లేదు. ప్రతి పేజీలో ఎడమవైపున నిలువుగా మార్జిన్ గీత గీయాలి. సమాధానం రాసే ప్రశ్న నెంబర్ ను మార్జిన్ లో మాత్రమే స్పష్టంగా రాయాలి. సమాధానం రాసే ముందు ఆ ప్రశ్న ఏ సెక్షనుకు సంబంధించిందో ఆ సెక్షన్ నంబరును పేర్కొనాలి. సమాధానాలను పాయింట్లు వారిగా రాసేటప్పుడు పాయింటు నెంబర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్జిన్లో రాయకూడదు. గణితం పరీక్ష సమాధానాలు రాసేటప్పుడు ప్రతి పేజీని నిట్ట నిలువుగా నాలుగు సమాన భాగాలుగా విభజించుకోవాలి. ఎడమవైపు మొదటి భాగాన్ని మిగిలిన మూడు భాగాలతో విభజిస్తూ నిలువుగీత పెన్సిల్ తో గీసి ఈ భాగాన్ని మార్జిన్ గా ఉపయోగించాలి. మిగిలిన మూడు భాగాలలో చివరి భాగాన్ని విభజిస్తూ నిలువుగీతను పెన్సిల్ తో గీయాలి. సమాధానాలను మధ్య భాగంలో రాయాలి. వైపు చివరి నిలువు భాగాన్ని ఆ పేజీలో లెక్కలు సాధించడానికి అవసరమైన చిత్తు పనికి వినియోగించాలి. పార్ట్ బి లో బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు రాసేటప్పుడు సరైన సమాధానం యొక్క ఆప్షన్ అక్షరం ఎలా ఉంటే అలానే నమోదు చేయాలి. ఆప్షన్ కు ఆంగ్లంలోని చిన్న అక్షరము ఉంటే చిన్న అక్షరాన్ని, పెద్ద అక్షరం ఉంటే పెద్ద అక్షరాన్ని మాత్రమే నమోదు చేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆప్షన్లు రాసేటప్పుడు కొట్టివేతలు, దిద్దుబాటు చేయకూడదు. చేతిరాత ప్రాక్టీసుకు రోజు అరగంట కేటాయించాలి.

**అక్షరాలు సమానంగా రాయాలి...**

తెలుగులో అక్షరాలు సమానంగా గుండ్రంగా ఉండాలి. అచ్చుల గుర్తులు అన్నిచోట్ల సమానంగా ఉండాలి. అలకట్లు ఓకే ఆకారంలో అక్షరానికి సరి పోయే విధంగా ఇవ్వాలి. సున్నాలను అక్షరం సైజులోనే రాయాలి. ఒత్తులు చిన్నవిగా ఇవ్వాలి. వాక్యంలో పదాలకు మధ్య సరైన నిడివి ఉండాలి. సమాధానం రాసేటప్పుడు ఒకే రకమైన పెన్నును వాడాలి. లేఖ(ఉత్తరం), వ్యాసం, కరపత్రం వంటి వాటికి సమాధానం సాధ్యమైనంత వరకు ఒకే పేజీలో ఉండేలా రాయాలి. ఒకే సమాధానాన్ని రెండు పేజీలలో జాగ్రత్త వహించాలి. ఫుల్ స్టాప్(చుక్క గుర్తు), కామా, బ్రాకెట్లు, ఆశ్చర్యార్థకాలు, ఇన్వర్టర్ కామాలు అవసరమైన చోట తప్పక రాయాలి.

**పదాలు, లైన్ల మధ్య సరైన విడివి పాటించాలి...**

హిందీలో ఐదు అంశాల పట్ల జాగ్రత్త వహించి సమాధానాలు రాయాలి. హిందీలో సమాధానాలు రాసేటప్పుడు అక్షరాలు గుండ్రటి కృతిని కలిగి ఉండాలి. నిలువుగీత కలిగిన అక్షరాలను సమానంగా ఒకే ఆకారం(సైజు)లో రాయాలి. ఎడమవైపు గాని, కుడి వైపు గాని వంగినట్లు అక్షరాలను రాయవద్దు. పదాలు, లైన్లకు మధ్య విడితిలో సమానత్వం పాటించాలి. 'ఎ'కీ మాత్ర(అచ్చుల గుర్తులు), ' ఐ ' కీ మాత్ర, ' ఔ ' కీ మాత్రలను మాత్రం ఎడమవైపు వాల్చుతూ సమానంగా రాయాలి. ' ఇ ' కీ మాత్ర, 'ఈ ' కీ మాత్ర అక్షరానికి గుడిష మాదిరిగా, అదే ఈ క్రమంలో కుడి వైపు వాలినట్లు రాయాలి.

**అక్షరాలన్నీ ఒకే ఆకారంలో...**

ఆంగ్లంలో ఏ, సీ, ఈ, ఐ, ఎం, ఎన్, ఓ, ఆర్, ఎస్, యూ, వీ, డబ్ల్యూ, ఎక్స్ అక్షరాలు మధ్య భాగాన వచ్చేటట్లు రాయాలి. బీ, డీ, ఎఫ్, హెచ్, కే, ఎల్, టీ అక్షరాలు పైకి వెళ్ళేలా రాయాలి. జీ, జే, పీ, క్యూ, వై, జడ్ అక్షరాలు కిందకు వచ్చేటట్లు రాయాలి. కర్స్యూ రైటింగ్ గాని, లూసిడా రైటింగ్ గానీ ఏదైనా రాయవచ్చు. అక్షరాలు వాలేటట్లు రాయగూడదు. క్యాపిటల్ లెటర్స్(పెద్ద అక్షరాలు) పెద్ద సైజులో, స్మాల్ లెటర్స్(చిన్న అక్షరాలు) చిన్న సైజులో రాయకూడదు.

**గుర్తులను గుర్తుంచుకోవాలి...**


గణితంలో అంకెలు ఒకటి నుంచి తొమ్మిది వరకు చక్కగా రాయగలగాలి. సున్న అంకె '0' ను '%శీ% ' లా రాయవద్దు. సున్న అంకె '0' ను రాయడం బాగా ప్రాక్టీస్ చేయాలి. సున్న, సమానత్వం, లెస్ దాన్(తక్కువ), గ్రేటర్ దాన్(ఎక్కువ), ప్లస్(కూడిక), మైనస్ (తీసివేత), మల్టిప్లికేషన్ లేదా ఇంటు (గుణకారం), డివిజన్ (భాగహారం) గుర్తులు అయిన 0, =, %<, >, +, -, ×, ÷% గుర్తులను స్పష్టంగా రాయాలి. ఎక్స్(x), ఎస్క్వేర్, స్క్వేర్ రూట్ (ఙ)లను సరిగ్గా రాయాలి. స్టెప్స్ చిన్నవిగా పెద్దవిగా వచ్చినప్పుడు ఆకట్టుకునేలా రాయాలి.

**బొమ్మలను పెన్సిల్ తో గీయాలి....**

సైన్స్ లో భాగమైన భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం పరీక్షల్లో ప్రశ్న పత్రానికి సమాధానాలు రాసేటప్పుడు అక్షరాలు గుండ్రంగా తప్పులు లేకుండా రాయాలి. తెలుగు మాధ్యమంలో సమాధానం రాసేవారు అక్షరాలను రాసే క్రమంలో తెలుగు రాసేటప్పుడు పాటించే నియమాలను పాటిస్తూ రాయాలి. ఆంగ్ల మాధ్యమంలో సమాధానాలు రాసేవారు ఆంగ్లం రాసేటప్పుడు పాటించే నియమాలను పాటించాలి. ప్రయోగాల పటాలు, బొమ్మలు బాగా వేయాలి. పెన్సిల్ తో పటాలను బొమ్మలను గీసి భాగాలను గుర్తించి వాటి పేర్లను పెన్నుతో రాయవచ్చు. పటాలు బొమ్మల యొక్క భాగాలను గుర్తించి కుడి వైపున రాయాలి.


**మ్యాప్ పాయింటింగ్ సరిగ్గా గుర్తించాలి....**

సాంఘిక శాస్త్రం తెలుగు మాధ్యమంలో సమాధానం రాసేవారు అక్షరాలను రాసే క్రమంలో తెలుగు అక్షరాలను రాసేటప్పుడు పాటించే నియమాలు, ఆంగ్ల మాధ్యమంలో సమాధానాలు రాసేవారు ఆంగ్ల అక్షరాలను రాసేటప్పుడు పాటించే నియమాలు పాటిస్తూ




సమాధానాలు రాయాలి. మ్యాప్ పాయింటింగ్ సరిగ్గా గుర్తించాలి.

**కత్తుల లక్ష్మారెడ్డి,**
**(సిద్దన్నపేట, నంగునూరు మండలం, సిద్దిపేట జిల్లా)**




# అధికారం కోల్పోయినా అహంకారం తగ్గని కేసీఆర్

## - ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులంటే బిఆర్ఎస్ కు చిన్న చూపు- గవర్నర్, స్పీకర్లను కూడా వదలని కేటీఆర్, హరీష్- గజ్వేల్ లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మ దగ్ధం



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 16, (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కేసీఆర్ కుటుంబానికి అహంకారం తగ్గలేదని డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం గజ్వేల్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధుల%శీ%టే బిఆర్ఎస్ కు చిన్నచూపు కాగా, రాజ్యాంగ బద్దంగా నియమితులైన గవర్నర్, శాసన సభాపతిలను కూడా వారు వదలలేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో శాసన సభాపతి దళితుడనే చిన్న చూపుతో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అగౌరవ పరచగా, చివరకు గవర్నర్ ను కాంగ్రెస్ కార్యకర్త అంటూ మాట్లాడడం సిగ్గుచేటని నిలదీశారు. శాసనసభలో సంఘటనల పట్ల స్పీకర్ కు క్షమాపణ చెప్పకుండా వారు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి కలంకం తెచ్చినట్లు తెలిపారు. అయితే జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వాన్ని రద్దు చేసే వరకు ప్రజాస్వామ్య బద్దంగా, శాంతియుత పద్ధతుల్లో నిరసన తెలపనుండగా, ఆయన వ్యవహారాన్ని వెంటనే ఎథిక్స్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలకు రాని, గజ్వేల్ ప్రజలకు 15 నెలలుగా అందుబాటులో లేని గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ రూ. 58 లక్షలు జీత బత్యాల కింద కేసీఆర్ పొందినట్లు చెప్పారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ ప్రజా సమస్యలు చర్చించకుండా జీతభత్యాలు ఎలా పొందుతారని ఆయన నిలదీశారు. అభివృద్ధి పేరిట కేసీఆర్ చేసిన అప్పులు, వడ్డీలకే రాష్ట్ర ఆదాయం వెళ్తుండగా, మల్లన్న సాగర్ , కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణాల అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తామని అన్నారు. కడుపు చేత పట్టుకొని వచ్చిన నిర్వాసితులను కూడా బిఆర్ఎస్ గద్దలు వదలలేదని ఆరోపించారు. రాష్ట్రంలోనే ఆదర్శ ఆర్అండ్ఆర్ కాలనీ అని హరీష్ రావు గొప్పలు చెప్పుకోగా, మరి రవాణా ఖర్చుల పేరిట రూ. 50 వేలు చొప్పున ఎవరికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్, అప్పటి కలెక్టర్ వెంకట్రా%శీ%రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు చేసిన తప్పిదాలను కాంగ్రెస్ పై నెట్టడం ఎంత మాత్రం తగదని, నిర్వాసితులను నిండా ముంచిన బిఆర్ఎస్ నేతలకు బాధిత కుటుంబాల ఉసురు తప్పక ముడుతుందని తెలిపారు. అభివృద్ధి పేదిట కేసీఆర్ 11 శాతం వడ్డీకి



అప్పులు తేగా, కాంట్రాక్టర్లు, ఉద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, విద్యుత్ సరఫరా సంస్థలు తదితర వాటికి బకాయలు చెల్లించలేదని, చివరకు కమిషన్ల కోసం ట్రాక్టర్లను గ్రామపంచాయతీలకు అంటగట్టినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ తో పాటు అన్ని శాఖల్లోనూ అక్రమాలు చోటు చేసుకోగా, లక్షల కోట్ల ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన కేసీఆర్ కుటుంబం త్వరలోనే జైలుకెళ్లక తప్పదని స్పష్టం చేశారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ నియోజకవర్గానికి కేసీఆర్ ప్రభుత్వం రూ. 100 కోట్ల పంట రుణమాఫీ చేయగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రు 237 కోట్ల మాఫీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పీసీసీ నాయకులు సాజిద్ బేగ్ నాయకులు ఊడెం శ్రీనివాసరెడ్డి, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, రమేష్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాల్వంచలో మార్వెల్ హామ్స్ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణలో పాల్గొన్నరాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల




కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ పట్టణ పరిధిలోని కొమ్ముగూడెం లో నూతనంగా ఏర్పాటు చేసిన మార్వెల్ హోమ్స్ వెంచర్, కు చెందిన బ్రోచర్ ఆవిష్కరణలో,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్వంచ మున్సిపల్ కమీషనర్ కే,సుజాత,తో కలిసి ప్రారంభించారు. పాల్వంచ పట్టణానికి చెందిన చావా రమణ, ఎర్రగుంట సాంబశివరావు, శివ బాలరెడ్డి, కొత్తగూడెంకి చెందిన బోగా సంపత్, బోగా శ్రీనివాస్, ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంచర్ బ్రోచర్ ఆవిష్కారణ చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల,మాట్లాడుతూ వెంచర్ భాగస్వాములు గృహ యజమానులకు నాణ్యమైన విల్లాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో,సుగుణ గార్డెన్స్ అధినేత కొత్తా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోండం వెంకన్న, పైడిపల్లి మహేష్, షేక్ చాంద్ పాషా, షేక్ షఫి, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి రద్దు :జిల్లా కలెక్టర్

కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్ పరిధిలో.17 వ తేదీ సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సోమవారం మరియు మంగళవారం జిల్లా పర్యటన ఉన్నందున జిల్లా అధికార యంత్రాంగం అంతా పర్యటనలో నిమగ్ధమై ఉండటం వలన సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.



# కళాకారులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 16 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని టీకేవీ వ్యవస్థాపకులు కామల్ల ఐలన్న అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఆదివారం తెలంగాణ కళాకారుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎర్రవల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా టీకేవీ వ్యవస్థాపకులు కామల్ల ఐలన్న మాట్లాడుతూ కళాకారులను రాజకీయ పార్టీలు ఉద్యమ సంస్థలు మోసం చేశాయని ఆయన అన్నారు గత ప్రభుత్వం 500 మందికి ఉద్యోగాలు ఇచ్చి మిగతా సబ్బండ కులాల కళాకారులను రోడ్డున పాలు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటుతున్న కళాకారులను పట్టించుకున్న పాపను పోలేదు వృత్తిపరమైనటువంటి కళాకారులను ఆదుకొని పెన్షన్ ఏర్పాటు చేయాలని సంక్షేమ నిధులు 1000 కోట్ల రూపాయల కేటాయించి కళాకారుల అభివృద్ధి బాటలో నడిపించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కళాకారులు కదిలి ఉద్యమాలు చేస్తారని వారన్నారు. తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి మాట్లాడుతూ కళాకారులు సంఘటిత ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని, ప్రభుత్వం వెంటనే కల్చరల్ పాలసీ ప్రకటించాలని, అన్ని శాఖలలో కల్చరల్ కోటా ను ఏర్పరిచి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రోజు వెంకటాచారి రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నరసింహులు, జిల్లా నాయకులు దాసు, జాలిగామ గంగాధర్, రేణుక, సుజాత చిరంజీవులు, రాజు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు జిల్లా అడహక్ కమిటీ వేయడం జరిగింది. జిల్లా కన్వీనర్ గా ఎర్రవల్లి శ్రీనివాస్ కో కన్వీనర్ గా శ్రీనివాస్ యాదవ్, భూపతి, దాసు, బొమ్మారం ఎల్లం, వెంకటపురం రాజు, మోతేని రేఖ జాలిగామ సుజాత మెట్టుపల్లి కనకరాజు, గజ్వేల్ సూర్యవంశీ, చొప్పరాజు గాళ్లను ఎన్నుకోవడం జరిగింది.



# ఎవరైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

### ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు.అజ్మీర సురేష్.





కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.తెలంగాణ రాష్ట్ర గౌ"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ని అగౌరవ పరిచే విధంగా విచక్షణ మరచి ఫోటోలు మార్ఫింగ్ చేసి పైశాచిక ఆనందం పొందుతూ నిరసన తెలిపిన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎన్ ఎస్ యు ఐ .జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ గారు కొత్తగూడెం 1టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా కఠినంగా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ, నాయకులు రచకొండ సాయి, తరుణ్ సింగ్, చంద్రకాంత్, శరత్, శాంత, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జినుగు అరుణ్, కొత్తగూడెం టౌన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఊర్సు శివ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు...

# కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలు దగ్ధం చేసిన జిల్లా,నగర కాంగ్రెస్ నాయకులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 16): నగరం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు.మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదు. దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు.ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు,ఖమ్మం నగర అధ్యక్షులు మొహమ్మద్.జావేద్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ గా వెళ్లి కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బాల.సౌజన్య, ఖమ్మం జిల్లా బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయలు.వీరభద్రమ్,కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క.శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల.లక్ష్మణ్,మహిళా నాయకురాల్లు,కార్పొరేటర్ లు,అనుబంధ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# మాల మహానాడు ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షునిగా పండుగ ప్రసాద్ నియామకం

### ముఖ్య అతిథిగా హాజరై నియామక పత్రాలు అందజేసిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, పూల రవీందర్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఇల్లందులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎస్సీ కమిటీ హాల్ నందు జరిగిన మాల మహానాడు నియోజకవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై, నూతనంగా ఎన్నుకున్న సభ్యులకు నియామక పత్రాలు అందజేసి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,ఇల్లందు నియోజకవర్గ నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇల్లందు నియోజకవర్గంలో మాల మహానాడు బలోపేతానికి,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కొరకు, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా శక్తి వంచన లేకుండా పోరాటం చేయడానికి ఇల్లందు నియోజకవర్గంలో మాల మహానాడు ను, జాతీయ అధ్యక్షులు ఎర్రమళ్ళ. రాములు. నాయకత్వంలో గ్రామస్థాయి నుంచి పటిష్టం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఇల్లందుకు చెందిన పండుగ. ప్రసాద్ ని నియోజకవర్గ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా మంచాల. జానుబాబు,గౌరవ సలహాదారుగా బియ్యాని. గోపాల్, గౌరవ అధ్యక్షులుగా ప్రమిదల.బిక్షం, ఉపాధ్యక్షులుగా రాజు, ట్రెజరర్ గా పిండిగా.బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడ్డి.శ్రీనివాస్ కమిటీ సభ్యులుగా బియ్యాని. రాములు, వీరస్వామి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడ్డ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు పండగ ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు ఇచ్చినటువంటి జాతీయ అధ్యక్షులు ఎర్రమళ్ళ. రాములు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి. పాలరాజు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఇల్లందు నియోజకవర్గం లో మాల మహానాడు బలోపేతం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.

# నేడు తలపెట్టిన దళితుల ధర్మ దీక్షను ఎస్సీ,ఎస్టీ కమిషన్ సందర్శించాలని విజ్ఞప్తి



కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్సీ ఎస్టీ కమిషన్ పర్యటన చేపట్టడం అభినందనీయమని అన్నారు.నేటి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ వద్ద జరిగే ఏజెన్సీ ప్రాంతలో దగా పడ్డ దళితుల ధర్మదీక్ష ను కమిషన్ సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలు స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని, చేపడుతున్న ధర్మ పోరాట దీక్షను ఎస్సీ ఎస్టీ కమిషన్ సందర్శించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక పంపాలని విజ్ఞప్తి చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితుల అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక రిజర్వేషన్ల జడ్పిటిసిలు ,ఎంపీటీసీలు నివాసముంటున్న ఇంటిపైన,సాగు చేస్తున్న భూమిపైన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు అవకాశం కల్పించాలని కోరారు.

# శీలం వారి పెళ్లి వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 16): శీలం వారి పెళ్లి వేడుక పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిలక వెంకటరమణారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రెడ్డి గ్రూపు జిల్లా అధ్యక్షులు మరియు ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ మరియు కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ హెల్త్ ప్లానర్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిలక వెంకట రమణారెడ్డి చాలా గొప్ప వ్యక్తి 1984 సంవత్సరంలో స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సైన్స్ అండ్ టెక్నాలజీ కి చేస్తున్న కృషికి స్పందించి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మండల ప్రచార కార్యదర్శిగా మండల కాంగ్రెస్ సేవల అధ్యక్షుడుగా డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. నిరంతరము ప్రజల్లో ఉంటూ గోదావరి వరద బాధితులకు కరోనా ఆపద సమయంలో ప్రజలకు అండగా ఉంటూ వస్తున్నారు ఇల్లు కాలిపోయిన వారికి తన వంతు సహకారంగా నగదు మరియు సరుకులు అందించడం జరిగింది.అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, శీలం వెంకట రెడ్డి, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, శీలం పుల్లారెడ్డి,కర్నాటి ఆంకాల రెడ్డి, యన్నం వెంకటేశ్వర రెడ్డి శాఖం భాస్కర్ రెడ్డి, శాఖం సుధాకర్ రెడ్డి, ఓబుల బూసిరెడ్డి, శెట్టిపల్లి కృష్ణారెడ్డి, యరమల సత్యనారాయణ రెడ్డి మరికొందరు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట:మంత్రి పొంగులేటి







(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 16): ఇల్లందు : ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లందు పట్టణం జేకే కాలనీలో కొత్తగా మంజూరైన 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలించి పేదలకు ఎటువంటి న్యాయం చేయలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తుంటే చూసి ఓర్వలేక కాకిగోల చేస్తుందని తెలిపారు. వారి విమర్శలు తిప్పికొట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఇల్లందులో రూ.35కోట్లతో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో భాగంగా 58నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి రూ.200కోట్ల చొప్పున మొత్తం 11,600కోట్లను కేటాయించుకోని ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని నియోజకర్గాల్లోనూ ఈ స్కూల్స్ కి శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందన్నారు.

# రెవిన్యూ ఆదేశాలను ధిక్కరించిన ప్రభుత్వ భూమి ఆక్రమణదారులపై రెవెన్యూ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోరు

**- ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కరెంటు పెట్టుకుంటున్నారని తెలిసినా పట్టించుకోని విద్యుత్ అధికారులు- ప్రభుత్వం భూమిని ఆక్రమించిన వారిపై ల్యాండ్ అక్రోచ్మెంట్ యాక్ట్ 1905 చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి- రెవిన్యూ అధికారులు కొత్త హెచ్చరిక బోర్డును వెంటనే పెట్టాలి.- బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్**



భద్రాచలం మార్చి 16 (తెలంగాణ పత్రిక) చర్ల మండలంలో రెవిన్యూ అధికారులు గతంలో జారీచేసిన ఆదేశాలను ధిక్కరించిన ప్రభుత్వ భూమి ఆక్రమణదారుల పట్ల చర్ల రెవెన్యూ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై ల్యాండ్ ఎన్క్రోచ్మెంట్ యాక్టివ్ 1905 చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించలేని చర్ల తహశీల్దార్ పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బీ ఎస్ పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ డిమాండ్ చేసారు. చర్ల మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 117 లోనీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమినీ అక్రమంగా ఆక్రమించి నిర్మించిన ఇళ్లను తక్షణమే కూల్చివేయాలన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించిన వారిపై రెవెన్యూ వారు ఎందుకు కేసు నమోదు చేయడం లేదనేది రెవెన్యూ వారు ప్రజలకు సమాధానం చెప్పాలని, రెవిన్యూ అధికారులు పెట్టిన హెచ్చరిక బోర్డుని పీకి వేసిన వ్యక్తులపై రెవెన్యూ వారు ఎందుకు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడంలేదని, ప్రజలకు రెవెన్యూ వారు సమాధానం చెప్పాలని ప్రభుత్వ భూముల ఆక్రమనదారుల పట్ల చర్ల మండల రెవెన్యూ అధికారుల మెతక వైఖరిని నశించాలన్నారు. సర్వేనెంబర్ 117 లో కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ హెచ్చరిక బోర్డును దొంగతనంగా పీకిన వ్యక్తులపై తక్షణమే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలని, సర్వేనెంబర్ 117 లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వం భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించిన అక్రమ దారుల పై రెవెన్యూ అధికారులు తక్షణమే కేసు నమోదు చేయాలనీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని దొంగతనంగా కరెంటు పెట్టుకుంటున్నారని తెలిసినా పట్టించుకోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలన్నారు. విద్యుత్ అధికారులు నిలిపివేసిన కరెంటు మళ్లీ ఆ మీటర్లలోకి ఎట్లా వస్తుందనేది విద్యుత్ అధికారులు సమాధానం చెప్పాలనీ తక్షణమే మళ్లీ సర్వే నెంబర్ 117 లోని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిలో రెవిన్యూ వారు కొత్త హెచ్చరిక బోర్డులు నియమించాలని డిమాండ్ చేసారు.

# కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా 5 డయాలసిస్ యూనిట్లను ప్రారంభించిన. కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు. కూనంనేని. సాంబశివరావు.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం: కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈ మధ్యకాలం లోనే మొత్తం పది డయాలసిస్ యూనిట్లను మంజూరు చేయించి ప్రారంభించిన స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో సుమారు 200 మంది డయాలసిస్ పేషెంట్లు డయాలసిస్ కోసం సదురా ప్రాంతాలకు వెళుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వేలు ఖర్చు చేయవలసి వస్తుందని ఈ ప్రాంత ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఉండాలని ఆలోచన చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం పాల్వంచకు 10 కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి 10 డయాలసిస్ యూనిట్లు మంజూరు చేయించడం జరిగిందని వాటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు, అదనంగా మరో 5 డయాలసిస్ యూనిట్ల కోసం ప్రయత్నం చేస్తానని కొత్తగూడెం నియోజక వర్గంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన సౌకర్యాల కోసం నా వంతు కృషి నేను చేస్తున్నానని ఇక్కడ పనిచేస్తున్నటువంటి డాక్టర్లు సిస్టర్స్ పారామెడికల్ సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డి సి హెచ్ ఎస్ రవిబాబు, సూపర్డెంట్, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఓర్వలేకే బి ఆర్ ఎస్, పార్టీ నిందారోపణలు

### రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే %దీ=ా% పార్టీ నిందారోపణలు చేస్తున్నదని,రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. ఇటీవల అసెంబ్లీలో దళితుడైన స్పీకర్ ను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ,పాల్వంచలో,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు, నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,కాంగ్రెస్ కార్యకర్తలు బి ఆర్ ఎస్, దిష్టి బొమ్మకు శవ యాత్ర,చేశారు. దిష్టి బొమ్మను దగ్ధం,చేశారు. కెసిఆర్. కేటీఆర్, జగదీష్ రెడ్డి డౌన్ డౌన్, బిఆర్ఎస్, పార్టీ డౌన్ డౌన్, దళిత స్పీకర్ పై బి ఆర్ ఎస్, అనుచిత వ్యాఖ్యలను ఖండించాలి అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ రుణమాఫీ చేస్తానని వాగ్దానాలు చేసి, కనీసం వడ్డీలు కూడా మాఫీ చేయలేదన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దఫా 2 లక్షల రుణ మాఫీ చొప్పున 21 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ. చేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ, 200 ఉంట్ల ఉచిత కరెంటు, రైతు భీమా, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, గురుకులాల విద్యాలయాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వంటి పథకాలు చేపట్టారన్నారు. అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ను ఓర్వలేకే నిందారోపణలు. చేస్తున్నారన్నారు. దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి ని వెంటనే పార్టీ నుండి బి ఆర్ ఎస్, నాయకులు సస్పెండ్. చేయాలనీ, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేసి, బి ఆర్ ఎస్ నాయకులకు తగిన గుణపాఠం. నేర్పుతామని,కొత్వాల, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

పైడిపల్లి మహేష్, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, బాలినేని నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం, గంధం నర్సింహారావు, షేక్ చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, కాపా శ్రీను, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, రాములు నాయక్, ధర్మసోత్ ఉందెర్ నాయక్, మస్నా శ్రీను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ షఫి, మురారి పద్మ, మహ్మద్ రఫీ, వేము రాంబాబు, బుశెట్టి సాంబయ్య, జల్లారపు నాగేశ్వరరావు, ఎండీ,అబ్దుల్, షఫి, కళ్యాణ్, బండి ఉదయ్, జూపూడి ప్రభాకర్, జమాల్ సైదులు. తదితరులుహొపాల్గొన్నారు.

# తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఓర్వలేకే బిఆర్ఎస్, పార్టీ నిందారోపణలు

## రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని.తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే %దీ=నా% పార్టీ నిందారోపణలు చేస్తున్నదని,రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. ఇటీవల అసీంబ్లీలో దళితుడైన స్పీకర్ ను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ,పాల్వంచలో,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు, నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,కాంగ్రెస్ కార్యకర్తలు బి ఆర్ ఎస్, దిష్టి బొమ్మకు శవ యాత్ర,చేశారు. దిష్టి బొమ్మను దగ్ధం,చేశారు. కెసిఆర్. కేటీఆర్, జగదీష్ రెడ్డి డౌన్ డౌన్, బిఆర్ఎస్, పార్టీ డౌన్ డౌన్, దళిత స్పీకర్ పై బి ఆర్ ఎస్, అనుచిత వ్యాఖ్యలను ఖండించాలి అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ రుణమాఫీ చేస్తానని వాగ్దానాలు చేసి, కనీసం వడ్డీలు కూడా మాఫీ చేయలేదన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దఫా 2 లక్షల రుణ మాఫీ చొప్పున 21 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ. చేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ, 200 ఉంట్ల ఉచిత కరెంటు, రైతు భీమా, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, గురుకులాల విద్యాలయాలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, వంటి పథకాలు చేపట్టారన్నారు. అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ను ఓర్వలేకే నిందారోపణలు. చేస్తున్నారన్నారు. దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి ని వెంటనే పార్టీ నుండి బి ఆర్ ఎస్, నాయకులు సస్పెండ్. చేయాలనీ, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేసి, బి ఆర్ ఎస్ నాయకులకు తగిన గుణపాఠం. నేర్పుతామని,కొత్వాల, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, బాలినేని నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం, గంధం నర్సింహారావు, షేక్ చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, కాపా శ్రీను, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, రాములు నాయక్, ధర్మసోత్ ఉందెర్ నాయక్, మస్నా శ్రీను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ షఫి, మురారి పద్మ, మహ్మద్ రఫీ, వేము రాంబాబు, బుశెట్టి సాంబయ్య, జల్లారపు నాగేశ్వరరావు, ఎండీ,అబ్దుల్, షఫి, కళ్యాణ్, బండి ఉదయ్, జూపూడి ప్రభాకర్, జమాల్ సైదులు పాల్గొన్నారు.

# గూడెం లో 6రోజు చేరుకున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు



– ముఖ్య అతిథిగా పాల్గొన్న. జాతీయ, ఎమ్మార్పీఎస్ నాయకులు. బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగా –ఎమ్మార్పీఎస్ నాయకులు,గూడెల్లి యాకయ్య మాదిగ,ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలుప్రారంభించడం జరిగింది. కొత్తగూడెం ఆర్సి మార్చి 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని బస్టాండ్ సెంటర్లు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 6 రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు. ఈ దీక్షను ఉద్దేశించే మాట్లాడుతూ. దాసరి శ్రీనివాస్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగాలు నియమిస్తూ... మాదిగలకు ద్రోహం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఖబర్దార్. ముఖ్యమంత్రి హొదాలో రెండు శాసనసభ సాక్షిగా మాట్లాడుతూ ఇంతకుముందు ఇచ్చిన హామీలను నోటిఫికేషన్ లో కూడా ఆర్డినెన్స్ తీసుకువచ్చి అయినా వర్గీకరణ అమలు చేస్తానని మాదిగ చూస్తున్న రాజకీయంగాలకు హామీ ఇచ్చి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధం కల్పించకుండా, గ్రూప్1 గ్రూప్2 గ్రూప్ 3 మరియు తదితర పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేస్తూ మాదిగలకు మరియు ఉప కులాలకు విద్యార్థి నిరుద్యోగులకు మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసపూరిత వైఖరిత నమ్మకద్రోహాన్ని నిరసిస్తూ తక్షణమే పరీక్ష ఫలితాలను డిమాండ్ చేయడం జరిగిం ది. మాలల ఒత్తిడికి తలొద్దు మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తూ రాజకీయంగా కాంగ్రెస్ ని బొంద పెడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు 1: కూడు దూల వెంకట్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకుడు రుద్రంపూర్ 2: కలకోటి ఐలయ్య మాదిగ రుద్రంపూర్ ఎంఆర్పిఎస్ నాయకులు 3: దాసరి సారధి మాదిగ విద్యార్థి సంఘం జిల్లా ఇన్చార్జి 4:తిన్నటి పవన్ కుమార్ మాదిగ విద్యార్థి సంఘం 5:దాసరి రమేష్ 6: మారేపల్లి అంకుష్ మాదిగ రుద్రంపూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు 7 : జీడి శ్రీనివాస్ : 8దాసరి చక్రి 9 సుధాకర్ 10మోసే 11బిన్నీ12 లోకేష్13 బాబు తదితరులు పాల్గొన్నారు?

# పదిహేనేళ్లకే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పాఠశాల భవనం పై జాతియజెండా ఎగరేసిన ధీరుడు కేఎల్

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



కొత్తగూడెం టౌన్ మార్చి 16( తెలంగాణ పత్రిక):పదిహేనేళ్లకే క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా స్కూల్ భవనం పై జాతీయ జెండా ఎగరేసిన ధీరుడు కే ఎల్ నరసింహరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు.స్థానిక మంచికంటి భవన్ లో కే ఎల్ నరసింహరావు వర్ధంతి కార్యక్రమం జరిగింది.ముందుగా కే ఎల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమంలో పాల్గొని చిన్న వయసులోనే తన దేశభక్తిని చాటుకున్నాడని తెలియజేశారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని దళాలకు ఆయుధాలు సమీకరించే పని చేపట్టి ఇల్లందు ప్రాంతంలో భూస్వాములను గడగడలాడించడంలో కేఎల్ నరసింహారావు కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఇల్లందు ప్రాంతానికి మొట్టమొదటి ఎమ్మెల్యేగా అది కూడా కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి మూడు పర్యాయాలు ఇల్లందు ఎమ్మెల్యేగా పని చేశాడని ,ఈ కాలంలో ఇల్లందుని అభివృద్ధి చేయడంలో ఆదర్శ ప్రజాప్రతినిధిగా నిలిచాడని కొనియాడారు. భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా రైతులకు మద్దతుగా బండి పట్టాల ఉద్యమం ప్రారంభించి రైతాంగానికి అండగా నిలిచారని అన్నారు. మద్రాస్ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోతున్న సమయంలో రాష్ట్రానికి ఏమి పేరు పెట్టాలి అనే చర్చ జరుగుతున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ అని పేరును సూచించింది కేఎల్ అని ఆ పేరుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టడం కూడా జరిగిందని గుర్తు చేశారు. భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికీ నిరంతరం పేదలు కౌలు రైతులు కార్మిక వర్గం కోసమే కేఎల్ పరితపించేవాడని తన తుది శ్వాస వరకు వారి కోసమే పని చేశాడని గుర్తు చేశారు. దేశానికి ఎర్రజెండా మాత్రమే ప్రత్యామ్నాయమని నమ్మి చివరి వరకు ఎర్రజెండాను మూసిన ధీరుడు కే ఎల్ అని కొనియాడారు. నేడు పాలకు ప్రభుత్వాలు పేదలు రైతాంగం పై విధిస్తున్న పన్నుల భారానికి వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడటమే కేఎల్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజ్ రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ యాస నరేష్ నాయకులు తులసీరామ్ సందకూరు లక్ష్మి ఊపేష్ రాజారావు నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు డయాలసిస్ మిషిన్లను ప్రారంభించిన శాసనసభ్యులు కూనంనేని



కొత్తగూడెం టౌన్ మార్చి 16( తెలంగాణ పత్రిక) కొత్తగూడెంలోని జిల్లా సర్వజన ఆసుపత్రిలో.. నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు డయాలసిస్ మిషన్లను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నేడు నూతనంగా 5 డయాలసిస్ మిషన్లు ప్రారంభించడం జరిగిందని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో పది డయాలసిస్ మిషిన్లు కొత్తగూడెంలో 10 డయాలసిస్ మిషన్లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మరో ఐదు డయాలసిస్ యూనిట్ల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.డయాలసిస్ కోసం ఖమ్మం, వరంగల్ ప్రాంతాలకు వెళ్ళే అవసరం లేకుండా కొత్తగూడెం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్లు పేషెంట్లకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.నియోజకవర్గంలో ప్రధాన ఆసుపత్రితో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రులు, రామవరం లోని మాతా శిశు ఆస్పత్రి, మెడికల్ కళాశాలలపై మెరుగైన నిర్వహణ కోసం మరింత దృష్టి పెడతానని, డాక్టర్స్, సిస్టర్స్ ,వైద్య సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు విద్యా ,వైద్యం రెండు కళ్ళలాంటివని నియోజకవర్గంలో విద్యా, వైద్య అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పా ష, డిసిహెచ్ ఎస్ రవి బాబు సూపరిండెంట్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 19న రాష్ట్ర బడ్జెట్లో గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం నిధులు కేటాయించాలి జిఎంపిఎస్ జిల్లాకమిటి డిమాండ్



సుజాతనగర్ మండలం మార్చి 16 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెంలి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరుచాలి అధికారంలోకి వస్తే గొర్రెల పెంపకందారులందరికీ రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన మాటను అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఈనెల 19 న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో గొర్రెల పంపిణీ కోసం నిధులు కేటాయించి గొర్రెల పంపిణీ ప్రతి ఒక్క యూనిట్ రెండు లక్షల నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ అమలు చేస్తామని సగం మంది గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేసింది మిగతా సగం మందికి గొర్రెలు పంపిణీ చేస్తామని డీడీలు కట్టించుకుని గొర్లు పంపిణీ చేయకుండా గొల్ల కురుమలందరినీ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొర్రెల పంపిణీ కోసం 2 లక్షల రూపాయలు గొల్ల కురుమల అకౌంట్లో వేస్తానని చెప్పి మూడు సంవత్సరాల క్రింద కట్టిన డీడీలను వాపస్ చేసి గొల్లకురుమలను మోసం చేసింది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో గొర్రెల పెంపకందారుల అభివృద్ధి కోసం కేటాయించి గొల్ల కురుమల కుటుంబాలు ఆదుకోవాలని జీఎంపీఎస్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది గొర్రెలు చనిపోతే ఇన్సూరెన్స్ ఇవ్వాలని. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్లకాపర్లకి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని 50సంవత్సరాలు దాటిన గొల్ల కురుమలకు 5000/ పెన్షన్ ఇవ్వాలని. గొర్ల మేత కోసం ప్రతి గొర్రెల సహకార సంఘం సొసైటీ కి 20 ఎకరాల ప్రభుత్వ భూములలో గడ్డి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా సొసైటీలను నిర్వీర్యం చేయడం కోసం ప్రయత్నిస్తుంది

ఇట్లు/– కాట్రాల తిరుపతిరావు జిఎంపిఎస్
రాష్ట్ర కమిటీ సభ్యులు
జిల్లా ప్రధాన కార్యదర్శి

# 3వ అంతర్జాతియ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో ముఖ్యఅధితిగా పాల్గొన్న డా.జీ.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ :: మోదుగు జోగారావు




కొత్తగూడెం టౌన్ మార్చి 16 ( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ లోని బి.సి.సంఘం అసోసియేషన్ హాల్ లో దక్షిణ ఇండియా వినియోగదారుల జాయింట్ సెక్రటరీ పి.శ్యామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన 63వ అంతర్జాతీయ వినియోగదారుల హక్కల సమావేశంలో ముఖ్యఅధితిగా పాలుగొన్న డా.జీ.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు మాట్లాడుతూ సౌత్ ఇండియా కన్స్యూమర్ జాయింట్ సెక్రెటరీ పి.శ్యామ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలుపుతూ,వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని,వారి పక్షాన వీరోచితంగా పోరాడి వారి హక్కుల కోసం ప్రతి నిత్యం పనిచేయాలని కోరినారు.మనిషి జీవితంలో పుట్టిన దగ్గర నుంచి చివరి వరకు తన జీవితాంతం కన్స్యూమర్(వినియోగదారులు) గా ఉంటామని,మన హక్కులను వీరి ద్వారా ఉపయోగించుకోవాలని కోరినారు.అపరిచితుడు సినిమాలో చూపించినట్లు ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని కోరినారు.వినియోగదారుల అసోసియేషన్,వినియోగదారులకు అవగాహన సదస్సు లు ఏర్పాటు చేయాలని కోరినారు.ఈ సమావేశంలో ఐక్య తల్లిదండ్రులు వేదిక కన్వీనర్ రత్నాకర్,హారిత,లత,సాంబయ్య, సంపత్,డా.కమలారాణి తదితరులు పాలుగోన్నారు.

# పాకాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న సండ్ర





సత్తుపల్లి మార్చి 16 (తెలంగాణ పత్రిక) కల్లూరు డివిన్సి కన్వెన్షన్ నందు జరిగిన కల్లూరు మండల పిఆర్టియు రాష్ట్ర నాయకులు, ఉపాధ్యాయులైన పాకాల రమేష్ – శ్యామలాదేవిల కుమార్తె శ్రావణి వెడ్స్ సాయి సుమంత్ రోహిత్ శర్మ లా వివాహ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కినేని రఘు, కాటమనేని వెంకటేశ్వరరావు, పెదకంటి రామకృష్ణ, సిహెచ్ కిరణ్ కుమార్ మేకల కృష్ణ, నందిగాం ప్రసాద్, గుర్రం వెంకటేశ్వరరావు, గొల్లమందల ప్రసాద్, చారుగుండ్ల కిరణ్ కుమార్, చారు గుండ్ల సందీప్, రామవరపు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మలు దహనం..



సత్తుపల్లి మార్చి 16 (తెలంగాణ పత్రిక) : సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు పట్టణంలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే లు కేటిఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలను అంబేద్కర్ సెంటర్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డిలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వారి దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. దళిత స్పీకర్ మరియు దళితులను మరియు బీసీలను చిన్న చూపులు చూడటం వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బి.ఆర్.ఎస్ పార్టీ కి అలవాటైన పనేనని, తెలంగాణ వస్తే దళితులను ముఖ్యమంత్రి ని చేస్తానని కేసీఆర్ మాట తప్పాడని అదే అలవాటు బి.ఆర్.ఎస్ నాయకులు అలవర్చుకున్నారని ఎద్దేవాచేశారు. దళితులు మరియు బీసీ లపై కానీ దళిత బీసీ నాయకుల పైన కానీ మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాగం నీరజచౌదరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దామాల రాజు,కొర్రా,సేవాదళ్ నియోజవర్గ బాధ్యులు పాపబత్తిన నగేష్,సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యం బాబు,భాగం ప్రభాకర్ చౌదరి, మాట్టా రామకృష్ణ గౌడ్,దళిత నాయకులు పెద్దలు బైర్ల కాంతారావు,నల్లగట్ల పుల్లయ్య,వేము దినాకర్, ఉబ్బన రాంబాబు,పెద్ద బోయిన శ్రీనివాసరావు,నోటి కృష్ణారెడ్డి,పరిమి భరత్, మైనార్టీ నాయకులు తూరాబ్ అలీ, ఎన్ ఎస్ యూ ఐ పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జున పాఠశాల నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక) మార్చి:– 16నేరేడుచర్లలోని ఆదివారం రోజున నాగార్జున పాఠశాల నందు 2001 బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ మరియు 2001 లో ఎస్ ఎస్ సిపూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొని నాటి అనుభవాలను మరియు జ్ఞాపకాలను నెమరయేసుకున్నారు. కారిక్రమము నిర్వహించినవారు : కొణతం నాగిరెడ్డి, .అశోక్ కుమార్, .ఇస్మాయిల్, మంగారెడ్డి,.స్వాతి, .శ్రీవల్లి, ఉషా కిరణ్,

## రేణికుంట, బేగంపేట, చల్లూరు వాగుల్లోని

# అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి

### కాంగ్రెస్ నాయకుల హస్తముందని ప్రచారం చేయడం సబబు కాదు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 16:రాజపేట మండలం రేణిగుంట, బేగంపేట, చల్లూరు గ్రామాల వాగు నుండి అక్రమ ఇసుక తరలింపు పై చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ నాయకుల హస్తం ఉన్నదని ప్రచారం చేయడం సబబు కాదని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొద్దుల నగేష్ అన్నారు.రాజాపేట మండలం రేణికుంట గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రేణికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేణికుంట,బేగంపేట,చల్లూరు గుండా ప్రవహిస్తున్న గంధమల్ల వాగు పై గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇసుక మాఫియాలో ఉన్న కొందరు రాజకీయ నాయకులు గత పదవులను అడ్డుపెట్టుకొని యదేచ్ఛగా ఇసుక ఆక్రమణ చేస్తున్నారన్నారు.కొందరు గ్రామస్తులు అడ్డుకున్నప్పటికీ రాజకీయ పలుకుబడి తో బెదిరింపులకు పాల్పడుతున్నారని, బరితెగించి వాగులో ఇసుకను జల్లెడ వేసి సన్న ఇసుకను విక్రయిస్తున్నారని వివరించారు.కొద్ది సంవత్సరాలుగా ఈ ఇసుక మాఫియా నడుస్తున్నప్పటికీ గ్రామా ప్రజలలో అపోహలు లేపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని,పెద్ద నాయకులను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామానికి చెందిన కొందరు బిఆర్ఎస్ నాయకులు నేరుగా ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.గతంలో ఎలాంటి ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొన్నని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ఇసుక మాఫియా పై మట్టి తరలించే వారిపై గ్రామ ప్రజలు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు వీటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా ఇసుక మాసియాపై కఠిన చర్యలు తీసుకుంటుం దన్నారు.గ్రామంలోని అభివృద్ధి పనులకు గ్రామ ప్రజల అవసరాలకు మాత్రమే ఇసుకకు పర్మిషన్ ఇవ్వవలసిందిగా అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఇకపై ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు గ్రామస్తులు అందరూ ఇసుక మట్టి అక్రమ రవాణాని నిరసిస్తున్నారని, ఇప్పటికైనా అక్రమ రవాణా ఆపకపోతే గ్రామపంచాయతీ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పంట పొలాలు ఎండిపోతున్నా పట్టించుకోరా?

### సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)డిమాండ్,



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 16: రైతులు వేల రూపాయలు ప్రైవేట్ వ్యాపారుల వద్ద మిత్తీలకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి,ఆరుగాలం కష్టపడి వరిసాగు చేస్తే సాగుకు సరియైన సాగునీరు లేక నిట్టనిలువునా పంటలు మొత్తం ఎండిపోయి రైతులు నిండా మునిగి ఆవేదన చెంది,గుండెలు బాదుకుంటూ కన్నీళ్ళతో మానసిక వేదనకు గురయ్యారని, ఈలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రభుత్వం ఎండిపోయిన వరికి ఎకరానికి యాభై వేలు నష్టపరిహారం కింద చెల్లించాలని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేదంటే రైతులు ఆర్దిక,మానసిక వేదనకు గురవుతారని ఎద్దు ఏడ్చిన వ్యవసాయం,రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ నిలవదని బిక్ష పతి ,జనార్ధన్ స్పష్టం చేశారు.ఆదివారం నాడు ఆలేరు మండలం టంగుటూరు, కందిగడ్డ తండా,శ్రీనివాస్ పురం,కొలనుపాక గ్రామాలలోఎండిపోయిన వరి పైరును సీపీఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)జిల్లా కమిటీల ప్రతినిధి బృందం పర్యవేక్షించింది.ఈ సందర్భంగా బిక్షపతి,జనార్ధన్ మాట్లాడుతూ, బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండీ కూడా ఆలేరు ప్రాంతానికి సాగు నీరును అందించే గంధమల్ల, తపస్పల్లి మినీ ప్రాజెక్టుల ద్వారా సాగునీరును అందించడంలో గంధమల్ల ప్రాజెక్ట్ ను పూర్తి చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం,మోసం చేసిందని,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఎండిన పొలాలను ప్రభుత్వం సంబంధిత అధికారులచే శాస్త్రీయంగా పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు యాభై వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏ ఐ కే ఎం ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అద్యక్షులు,ప్రధాన ప్రధాన కార్యదర్శులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ లు మాట్లాడుతూ,దేశానికి అన్నం పెట్టే అన్నదాత రైతు ను పాలకులు నిట్టనిలువునా ముంచుతున్నారని,అంతా దాన్యమే అయినప్పటికీ సన్నాలకు మాత్రమే అయిదు వందల బోనస్ అంటూ ఆ సన్నాలకు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు.వరిసాగు ప్రారంభించిన కానుండి రైతుకు అన్నీ ప్రతికూల పరిస్థితులేనని నేడు వరి సాగు మొత్తం సాగు నీరు లేక సర్వం పంట పొలాలు ఎండిపోయాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు. ఎండిపోయిన వరి పంటలను పరిశీలిస్తున్న సమయంలో రైతులు గొల్లున ఏడుస్తూ కంటనీరు పెట్టారని వారి బాధలు వర్ణనాతీతం అని ఆవేదన చెందారు.నష్టపరిహారం చెల్లించి రైతులకు అండగా నిలబడని పరిస్థితే వస్తే మాత్రం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ఉప్పుపాత రేస్తారని హెచ్చరించారు. రైతులు ఇక్కిరి నర్సింహులు, బండి బబిత, మాలోత్ బుజ్జి, గోధుమ సత్తయ్య, లక్ష్మీనారాయణ,కృష్ణ, మాలోత్ లాలు,మాలోత్ మోతీలాల్,మాలోత్ బోర్లాల్, మాలోత్ తులసి, మాలోత్ దసరా,మాలోత్ చిన్న,తదితర రైతుల పంట పొలాలను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ప్రజా సంఘాల జిల్లా,డివిజన్ నాయకులు మామిడాల సోమయ్య, మాలోత్ మోతీలాల్,మారుజోడు సిద్దేశ్వర్,తమ్మడి అంజయ్య, మామిడాల బాల మల్లేష్,యెలగందుల సిద్దులు, మారు జోడు కుమార్, యెర్రంబెల్లి ఐలయ్య,గోధుమ కొమురయ్య,మారుజోడు నర్సింహులు, నల్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యల పట్ల ధర్నా



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 16 తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను స్థానాన్ని అవమానపరిచే విధంగా అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం రాజపేట మండల కేంద్రంలో దగ్ధం చేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్ వికల్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ లు మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు.అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారన్నారు.గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని,మూడేకరాల భూమి ఇస్తానని మోసం చేశారని విమర్శించారు.ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారని మహేందర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, నమిల కేదారి,రంగ నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు.

## కేటీఆర్ ,జగదీశ్వర్ రెడ్డిని

# ఎమ్మెల్యే పదవుల నుండి బర్తరఫ్ చేయాలి



తుర్కపల్లి, మార్చ్ 16( తెలంగాణ పత్రిక)బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి లను ఎమ్మెల్యే పదవుల నుండి భర్తరాఫ్ చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్ ని అగౌరవపరుస్తూ దళితుల పట్ల దొర అహంకారం ప్రదర్శిస్తూ అవమానిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ని అకారణంగా తొలగించారని అన్నారు. అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అగౌరవపరిచినందుకు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల బొమ్మ దగ్ధం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ఎలగల రాజయ్య, నాయకులు అయినాల మహేందర్ రెడ్డి ,పట్టు నాయక్, బోరెడ్డి హనుమంత రెడ్డి, పాంగల బాలకృష్ణ, దేవరుప్పల ఐలయ్య, గడ్డమీది నిఖిల్ గౌడ్ ,సోన్నాయిల రఘు, పాముల రాజు, వీసం రాజయ్య , వల్లపు రమేష్, రామగొని వెంకటేష్ గౌడ్, సురేష్ నాయక్, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్ గౌడ్, ధూప్ సింగ్ నాయక్, ఎరుకల వెంకటేష్ గౌడ్, బాల మల్లు యాదవ్, విజయ్ నాయక్, తిరుపతి నాయక్, నరేందర్ చాడ , చాడ కరుణాకర్ రెడ్డి ,మన్నె మహేష్, గురు శ్రీశైలం, శ్రీకాంత్ నాయక్, బానోతు మహేష్, హనుమంతు నాయక్, శ్రీనివాస్ నాయక్, సుధాకర్ నాయక్ ,గుర్రాల కనకరాజు, బాలు నాయక్ ,తరుణ్, యాదగిరి, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - భార్గవ్ సైదులు.ముకుందాపురం గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నగేష్



నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక) మార్చి 16 :రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్కల నాగరాజు ఆదేశానుసారంతో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట రెడ్డి గారి సూచనల మేరకు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మండల పరిధిలోని ముకుంద పురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పల్లె నాగేష్ ను నియమిస్తూ అట్టి నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు మరియు మండల ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో ఎస్సీల అభివృద్ధికి ఈ కమిటీలు ఎంతో దోహదపడతాయని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త మరియు ఎస్సీ సెల్ నాయకులు చురుకుగా పని చేయాలని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముకుందపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పగిడి నవీన్ , ముకుందపురం గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్ మరియు పగిడి అఖిల్ మండల యూత్ కార్యదర్శి , కాశయ్య , శ్రీను , నాగయ్య , సైదులు సామ్ సోన్ , అంజయ్య , సంపత్ , మహేష్ , గౌతమ్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ను చేయాలి

### టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 16: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, శాసనసభలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ శాసనసభలో ప్రజా సమస్యలపై గల మెత్తుతున్న మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క సంక్షేమ పథకం పూర్తి చేయలేదని, ఒక ఫ్రీ బస్సు మాత్రమే పూర్తి చేసిందని.ఫ్రీ కరెంట్ కూడా అందరికీ వర్తిస్తలేదని.అనేక గ్రామాలలో నీళ్లు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని. స్థానిక ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి తక్షణమే నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి నీళ్లు వచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో, ఆందోళన చేపడుతామని మీడియాతో మాట్లాడినారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అప్రోచ్ జిల్లా నాయకులు కొండూరు వెంకటేశం,మండల యూత్ నాయకులు పలుసం రాజు, పబ్బు స్వామి ,టిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, రమేష్ బిక్షపతి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం వేడుకలు

### సి ఆర్. ఓ. తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్ కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మార్చి 16: ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15 మార్చ్ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ వారు డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులకు వచ్చే సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకోవాలి వాటిని పరిష్కరించే సమయంలో చట్టాలను ఏ విధంగా ఉపయోగించుకోవా లి,తరచూ మోసాలకు పాల్పడే సంస్థలను ఏ విధంగా గుర్తించాలి 2019 కన్జ్యూమర్ ఆక్ట్ ద్వారా ఆన్లైన్ మోసాలు ద్వారా జరిగే మోసాలు ఎలా పసిపెట్టాలి ఆన్లైన్ ద్వారా ఏ విధంగా సంప్రదించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రామగిరి హరిబాబు ,జనరల్ సెక్రెటరీ కిరణ్ ,వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్ ,సభ్యులు రిక్క భాస్కర్ ,విశాల్ తంగళ్ళపల్లి భాస్కరాచారి, మద్దూరి శ్రీకాంత్, మెరుగు భాస్కర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారాం, కామర్స్ లెక్చరర్ నాగమణి మరియు కళాశాల లెక్చరర్స్ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన అడ్వకేట్ కాలూరి సిద్ధులు కి కళాశాల బృందం, కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ నగేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## హుజూర్ నగర్ పట్టణంలో కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 16 (తెలంగాణ పత్రిక)పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం హుజూర్ నగర్ పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు 7వ,రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చింతిరాల నాగయ్య మాదిగ. ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలకు ముఖ్య అతిథిగాపద్మశాలి సంఘం యువకుడు బోర్ వెల్స్ నరేష్ సంఘీభావం తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు మాదిగ, కోశాధికారి సోమపంగు రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ మాదిగ. సీనియర్ నాయకులు.మంద వెంకటేశ్వర్లు మాదిగ. రెడపంగుపంగు.వెంకటేశ్వర్లు మాదిగ. అంబేద్కర్ కమిటీ పట్టణ అధ్యక్షుడు మీసాల శరత్ బాబు మాదిగ,ఎం ఎస్ పి.మండల అధ్యక్షుడు గుండె ప%శీ%గు బాబు మాదిగ తదితరుల పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా...పల్లెపంగు నాగరాజు కల్లూరు మాజీ సర్పంచ్

### బిఆర్ఎస్ వి హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చు 16:అసెంబ్లీలో ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న,సూర్యపేట శాసనసభ్యులు ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని, అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం, వాళ్ల పిరికితనానికి నిదర్శనమని,ప్రశ్నిస్తున్న గొంతులను అరెస్టులతో,సస్పెండ్లతో గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే, తెలంగాణ సమాజం మౌనంగా కూర్చొదని,రాబోయే రోజుల్లో జగదీశ్వర్ రెడ్డి పైన,సస్పెన్షన్ను తక్షణమే ఎత్తి వేయాలని,అసెంబ్లీలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు,సస్పెన్షన్ను ఎత్తివేయకపోతే తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో, చాలా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి కి హెచ్చరికను జారీ చేశారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతిపక్షాలు విస్మరిస్తున్నాయి

**- కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే వారికి పని**

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి**



మెట్టుపల్లి, మార్చి, 16 ( తెలంగాణ పత్రిక ).
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రతిపక్ష పార్టీలు విస్మరిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు. ఆదివారం స్థానిక పాత్రికేయులకు పత్రిక ప్రకటనను విడుదల చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కోటి సంఖ్యలో మహిళలు ఈ ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్సులను, పెట్రోల్ బంకులు, ఇతర కొన్ని సంస్థలను మహిళా సంఘాలకే అప్పజెప్పిన ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదాని తెలిపారు. అంతేకాకుండా విద్యారంగా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంశంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇప్పించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఇలా మహిళలు, విద్యార్థులు, కార్మిక కర్షకులతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీ నేతలు అనవసరమైన విమర్శలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అనవసరపు విమర్శలు మానుకొని ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వంతో సహకరించాలని హితువు పలికారు.

# ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్

**- స్పీకర్ ని ఏకవచనం తో కించపరిస్తే జగదీశ్వర్ రెడ్డిని సమర్థించడం.**

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ని మూడు లక్షల కుక్కలకు నాయకుడనటం సరికాదు.**

**- కౌశిక్ రెడ్డి నియోజకవర్గం లో తిరగాలంటే జాగ్రత్తగ మాట్లాడాలి.**



హుజురాబాద్ మార్చి 16 (తెలంగాణ పత్రిక)
ఆదివారం రోజు పత్తి కృష్ణా రెడ్డి పీసీసీ సభ్యుడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయబడినది. విలేకరుల సమావేశం లో పిసిసి మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే బిఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ దళిత స్పీకర్ ను నియమిస్తే హర్షించాల్సింది పోయి స్పీకర్ ని ఏకవచనం తో మాట్లాడి కించపరిస్తే జగదీశ్వర్ రెడ్డిని సమర్థించడం. బీసీ కులగణన చేసి రాష్ట్రం లోని బీసీ లకు మేలు చేయాలని చేస్తుంటే అడ్డుకోవడం సరికాదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని, కుటుంబ సభ్యులను దూషిస్తూ వీడియోలు పెట్టించడం హేయమైన చర్యగా తెలిపారు. హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రాష్ట్ర ముఖ్యమంత్రి ని మూడు లక్షల కుక్కలకు నాయకుడనటం సరికాదని, నిన్ను నీ వెంట ఉన్న ప్రజా ప్రతినిధులను ఏమని పిలవాలని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, పిచ్చి పిచ్చి గా మాట్లాడితే ఊరుకునేది లేదని, నియోజకవర్గం లో తిరగాలంటే జాగ్రత్తగ మాట్లాడాలని,కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను అంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ఎక్కడికి అక్కడ ఖండించాలని అన్నారు. రానున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేసేటువంటి అభ్యర్థులను గెలిపించడానికి అహర్నిశలు కృషి చేయాలని ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిస్తూ ఇంకొకసారి తప్పుగా మాట్లాడితేఊరుకునేది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు పరుశరామరావు, వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మెన్ సత్తి రెడ్డి,ఇల్లందకుంట మాజీ మండల అధ్యక్షులు రామారావు,దిడ్డి రాము,వంగ రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీక్షిత్ గౌడ్, సూర్య, ముద్దమల్ల రవి, కోడెం రజిత, తోట స్వప్న,గౌడుగు మానస, కోడెం శ్రీను,తిరుపతి రెడ్డి,గడ్డి శ్రీను, శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ మహేష్ బి గీతే



వేములవాడ,మార్చి,16, తెలంగాణ పత్రిక.
వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నాడు జరగబోయే శివ కళ్యాణం సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఆదివారం పోలీస్ ఆలయ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు, కళ్యాణ మండపం, గోశాల, ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్పి వెంట ఆలయ ఈఓ వినోద్ ,టౌన్ సీఐ వీరప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, ఏఈ రామ్ కిషన్ రావు, ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ ఉన్నారు.

# జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-16
అసెంబ్లీ సమావేశంలో అసెంబ్లీ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఆందోళనకు దిగింది. నిజామాబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ల ఆధ్వర్యంలో కేటీఆర్ ,జగదీశ్ రెడ్డి ఇద్దరి దిష్టిబొమ్మలుదగ్ధం చేశారు. ఈ ఆందోళనలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ దళితులను గిరిజనులను బీసీలను అవమానిస్తూనే ముందుకు వెళ్లిందని, ప్రస్తుతం అసెంబ్లీలో కేటీఆర్ బరితెగించి తన ఎమ్మెల్యేలతో కలిసి దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేయడాన్ని మానాల మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.మున్ముందు ఇలాంటి వాక్యాలు చేస్తే గుణపాఠం చెప్తామని, దళితులు గిరిజనులు మీ అంతు చూస్తారని హెచ్చరించారు. ఖబడ్దార్ కేటీఆర్ గత 14 నెలలుగా అధికారం పోయిన నుండి కేటీఆర్ మాట్లాడుతున్న మాటలు అందరినీ అవమానించేలా ఉన్నాయని, మీ శాసనసభ్యుడు స్పీకర్ను అవమానించి మాట్లాడితే దానిని నువ్వు సమర్థించడం అనేది కెసిఆర్ నుండి నీకు వచ్చిన దొర అహంకారమేనని,రాబోయే కాలంలో దళితులు గిరిజనులు మిమ్మల్ని మరింత పాతాళానికి తొక్కుతారని, వెంటనే స్పీకర్ గారిపై అనుచిత వాక్యాలు చేసిన జగదీష్ రెడ్డి దానిని సమర్థించిన కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి అని డైమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డీ రాజారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,మాజీ పీసీసీ కార్యదర్శి రం భూపాల్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపి,రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫిషెర్మన్ అధ్యక్షులు శ్రీనివాస్,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,లవంగ ప్రమోద్,అయ్యూబ్, అవీణ్, బింగి మాడు సుధన్,మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష,విజయలక్ష్మి, అపర్ణ,జగడం సుమన్,ఆంతరెడ్డి విజయపాల్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ పై అనుచిత వాఖ్యలు చేసిన కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మ లు దహనం



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్ ,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,దళిత నాయకులు దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,ఎస్సి సెల్ మండల అధ్యక్షులుఎర్రోళ్ళ మారుతి, ఎం ఆర్ పిఎస్ మండల అధ్యక్షులు సర్వగల్ల రవి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా,నాయకులు చిప్ప మోహన్, అక్కలి సాయి రెడ్డి ,మల్లప్ప పటేల్,శ్రీనివాస్ ,డాక్టర్ సంజీవ్, కల్లూరి పండరి,మొహిద్దిన్ పటేల్,సంతోష్ దేశాయ్, బస్వరాజ్ దేశాయ్, రషీద్, జిన్న రాములు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక మార్చి 16 దండేపల్లి
దండేపల్లి మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మేదరి పేటలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు తీసి సూరవరం ప్రతాపరెడ్డి పేరు నిర్ణయించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమం లో దండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లూరు వేణు, ప్రధాన కార్యదర్శి అడ్డగోరి వెంకటేష్, కోశాధికారి గోలి రవీందర్, యూత్ అధ్యక్షులు శివ, ప్రధాన కార్యదర్శి చిరుత మధు, కోశాధికారి భువనగిరి కిషన్,నాయకులు గుండం రాయలింగం, కటుకం శ్రీనివాస్, దండేపల్లి అధ్యక్షులు నలుమాసు కొమురయ్య, రాస శరత్, చిన్న కాంతయ్య, రెబ్బెనపల్లి అధ్యక్షులు బోనగిరి నందం, మ్యాదరిపేట అధ్యక్షులు గందె శ్రీనివాస్, వర్తక సంఘ అధ్యక్షులు మైలారం సత్యనారాయణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



తెలంగాణ పత్రిక మార్చి 16 దండేపల్లి
దండేపల్లి మండల కేంద్రంలోని దళిత బిడ్డ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పైన అసెంబ్లీలో ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంగటన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మరియు కొంత మంది అహంకార దోరణిలో దళిత బిడ్డ అయిన స్పీకర్ గడ్డం ప్రసాద్ ను దూషించడం సరైంది కాదు అని అన్నారు.వెంటనే జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య దేశం లో చట్ట సభలకు ఉన్న గౌరవాన్ని కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండ రాకేష్,గాండ్ల విజయ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరికొండ నవీన్,నాయకులు గడ్డం రాంచందర్, ఆకుల దుర్గాప్రసాద్,చిట్ల రమణ, లక్కాకుల సృజన్, బోయిడి వెంగాల్ రావు,ముత్యాల శంకరయ్య, తల్లపల్లి సతెన్న, చొప్పదండి రాజేష్, జక్కుల మహేష్, గొట్లా అశోక్, బోలిషెట్టి సతేన్న, బద్రి, చుంచు, శ్రీధర్, కందుల అశోక్, పోతరజుల శ్రీనివాస్, కడతల లచ్చన్న, శంకరావు, ప్రభాకర్, సతీష్, చిరంజీవి, అంబటి పల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి.

**పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శం.**





హుజురాబాద్ మార్చి 16 (తెలంగాణ పత్రిక)
జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తాలో వి 107ఎ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి మజ్జిగ పంపిణీ చేయడం నిర్వహించడం జరిగినది.అనంతరం వాసవి క్లబ్ వారు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. ఆయన కృషి తోనే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారని, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు అయితు రమేష్,కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణికుంట రాజు, జిల్లా బాధ్యులు తంగలపల్లి రాజ భాస్కర్, అకినపల్లి శ్రీనివాస్, గంప సురేందర్, వ్యాంసాని రమేష్ బాబు, రావికంటి మధుబాబు, పూర్వ అధ్యక్షులు అయిత సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# జగదీశ్వర్ రెడ్డిని భర్తరఫ్ చేయాలి- ఏ.ఎం.సి చైర్మన్ ఆనంద్ రావ్ పాటిల్

**భైంసా మార్కెట్ ఎదుట నిరసన**




నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 16:- అసెంబ్లీ సాక్షిగా శాసనసభ స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ ని ఉద్దేశించి ఏకవచనంతో మాట్లాడినటువంటి మాజీ మంత్రి ఎమ్మెల్యే జి జగదీశ్వర్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని కోరుతూ, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ నేతృత్వంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ అనేది రాష్ట్రానికి దేవాలయం లాంటిదని, అసెంబ్లీ స్పీకర్ సుప్రీం అని వ్యాఖ్యానించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో పేరు ఉన్న నాయకుడు గడ్డం ప్రసాద్, ఆయన చేసినటువంటి సేవలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఒక దళితుడిని అసెంబ్లీ స్పీకర్ గా ఎన్నుకోవడం చాలా సంతోషకరం అనేలా భావించకుండా ఆయనను ఏకవచనంతో దూషిస్తూ అవమానపరిచినటువంటి వారిని శిక్షించాలని, శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు చెప్పేసి మరియు ఆయనని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎన్.ఐ.ఎస్.యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజాద్ షైక్, డైరెక్టర్లు సాయినాథ్ పటేల్, నడుమిశెట్టి భూమన్న, నాయకులు భగవాన్ పటేల్, దిగంబర్ రాజేశ్వర్ మరియు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## టిపిసిసి పిలుపు మేరకు శాసనసభ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మల దహనం హాజరైన విప్





వేములవాడ,మార్చి,16, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం కు హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. మాట్లాడుతూ,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులవి ముఖ్యంగా కేటీఆర్, జగదీష్ రెడ్డిల మాటలన్నీ అహంకరపూరితమైనవి వారికి గవర్నర్ అంటే గౌరవం లేదు, స్పీకర్ అంటే లెక్కలేదు.మంత్రులుగా పని చేసిన అనుభవం ఉండి రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన వారు స్పీకర్ చైర్ ను అవమానపరిచారు.దళిత బిడ్డ అయిన స్పీకర్ ను అవమాన పరచడంతో యావత్ దేశం తెలంగాణ వైపు చూసి నివ్వెరపోయింది. గవర్నర్ ప్రవేశపెట్టిన తీర్మానానికి ధన్యవాదాలు తెలిపాలని కోరితే దౌర్జన్యంగా వ్యవహరించారు.

జగదీష్ రెడ్డి అనే మూర్ఖుడు మాట్లాడిన మాటలు తప్పు కాదు అన్నట్లు కేటీఆర్ అతన్ని సమర్థించడం సిగ్గు చేటు. ఇంకా తామే అధికారంలో వున్నట్లు బి.ఆర్.ఎస్ నాయకులు భ్రమలో ఉన్నారు. దళిత వ్యక్తి అవ్వడం వల్లే స్పీకర్ ను బి.ఆర్.ఎస్ నాయకులు అవమానపరిచారు. దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకే టీ.పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకే రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించాం. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వాడుకొని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీది.అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు

తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బి.ఆర్.ఎస్ నాయకులు బదనం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఖబడ్దార్ బి.ఆర్.ఎస్ నాయకులారా.దళిత వ్యతిరేఖ పార్టీ అయిన బి.ఆర్.ఎస్ కుట్రలను తిప్పికొట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నాం.

ఇప్పటికైనా జగదీష్ రెడ్డి చేసిన తప్పును ఒప్పుకొని స్పీకర్ కు క్షమాపణలు చెప్పి, ముక్కు నేలకు రాయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాస్ గౌడ, రో%శీ%డ్డి రాజు, కనికరపు రాకేష్, సాగర్ వెంకటస్వామి, సంఘ స్వామి, ధూమ్ మధు. తదితరులు పాల్గొన్నారు.

## దళిత నాయకుల పట్ల టిఆర్ఎస్ వైఖరిని ఖండిస్తూ



మందమర్రి టౌన్ మార్చి 16 (తెలంగాణ పత్రిక)

ఈ రోజు మందమర్రి పట్టణంలో డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖమ్మ ఆదేశల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కేటీర్, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ, నాయీమ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్.పట్లఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు అలాగే గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు,లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదు.,నేరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారు.,దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు..ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారూ. వీరికి దళితులు అంటే లెక్కలేదు వీరిని వెంటనే శాసనసభలో ప్రవర్తించిన తీరుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మందమర్రి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు సాగర్ మరియు మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రేవెల్లి శ్రీకాంత్,నోముల రాజేందర్ మరియు అసెంబ్లీ సెక్రటరీ నవీన్ కాంగ్రెస్ నాయకులు చెన్నూరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ వడ్లూరీ సునీల్ కుమార్ సుధాకర్, సాగర్ అబిలాష్, రాకేష్, రతన్, కైలాష్, బాబులు, అభి, సతీష్, శేఖర్, రమేష్, సాయి, ప్రశాంత్, చింటూ, సతీష్, సంతోష్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

## శ్రీ రమసహిత సత్యనారాయణ స్వామి రథోత్సవంలో మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 16 ( తెలంగాణ పత్రిక )

రామంతాపూర్ ఇందిరనగర్ లో శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవ వేడుక సాయంత్రం అంగ రంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారి రథోత్సవ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, పరమేశ్వర్ రెడ్డి భక్తులందరికీ అభివాదం చేస్తూ.. భక్తులతో కలిసి నడుస్తూ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ విజయ భారతి ,దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ టి చైర్మెన్ కోట్ల నర్సింహా రెడ్డి , ధర్మకర్తలు గూడామణి ఉదయభాస్కర్ గంగపుత్ర ,పుస సత్తయ్య,ముత్యాల బాబు రావు ,అంబికా,బుల్లెట్ అశోక్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుర్వి మురళి గౌడ్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,గరిక సుధాకర్ ,ఉపేందర్ రెడ్డి ,సందీప్ ,సతీష్ గౌడ్ ,భాస్కర్ ,మింగ శోభ ,జిల్లు ,షాగా శ్రీధర్ ,మిటు గౌడ్ ,నాగ మల్లయ్య ,కస్మాల్ల శంకర్ ముత్యాల్ల జంగయ్య ,చిన్న జంగయ్య చింటు ,సచిన్ ,వినీత్ అశోక్ ,దత్తు తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి , కేటీ ఆర్ ల దిష్టి బొమ్మల దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, మార్చి 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మాజీ మంత్రివర్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో అసెంబ్లీలో దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీ జగదీశ్ రెడ్డి టిఆర్ఎస్ ఎమ్మెల్యే గారిపై అలాగే ఆయనకు మద్దతు తెలుపుతున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్ గార్ల ను శాసనసభ్యత్వాన్ని రద్దుచేసి చట్ట పరంగా వారిపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేయడం జరిగినది అనంతరం వారి ఇరువురు దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస శ్రీనివాస్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగుల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్ మాజీ కౌన్సిలర్లు షేరు అంజద్ ప్రసాద్ రవి పంపర్ శ్రీనివాస్ కళ్ల గణేష్ నర్సింలు మహేష్ నాయకులు సబ్బని శంకర్ లెక్కప తిని గంగాధర్ కిరణ్ రఫిక్ సిద్ధికి మధు అంతంపల్లి సుధాకర్ రెడ్డి దోమకొండ శ్రీనివాస్ కళ్లెం సత్యం జగన్ సద్దాం నర్సా గౌడ్ ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రురాలి కుటుంబానికి అండగా నిలిచినా 2003-2004 ఎస్.ఎస్.సి మిత్ర బృందం

### స్నేహమంటే సరదాలే కాకుండా సామజిక బాధ్యతగా నిలుద్దాం.



వెల్గటూర్ మార్చి 16(తెలంగాణ పత్రిక )

వెల్గటూర్ మండల కేంద్రంలో స్థానిక హైస్కూల్ లో 2003-04 ఎస్.ఎస్. సి. మిత్రబృందం ఆధ్వర్యంలోని వారితో చదుకున్న మిత్రురాలు అయినా సరిత భర్త గత కొద్దీ రోజుల క్రితం మరణించారు. కాగా కుటుంబ యజమానిని కోల్పోయిన సరిత కుటుంబానికి ఎస్.ఎస్.సి. మిత్ర బృందం వారి వంతు సహాయంగా సరిత కుటుంబానికి 30,000 రూపాయలు ఎస్.బి.ఐ. బ్యాంకు లో డిపాజిట్ చేసి ఈరోజు సరిత కుటుంబ సభ్యులకు బాండ్ ని అందజేస్తూ వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.స్నేహం అంటే సరదాలే కాకుండా సామజిక బాధ్యతగా, అండగా నిలుస్తున్న ఈ ఎస్. ఎస్. సి. బ్యాచ్ ని పలువురు అభినందిచారు. గతంలో కూడా వీరు చాలా మంది స్నేహితులకు కూడా తమ వంతు ఆర్థిక సహాయం అందించారు.

## సహకార అర్బన్ బ్యాంక్ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదం





కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 16 :

ఆదివారం కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క మహాజనసభ కరీంనగర్ లోని రెవిన్యూ గార్డెన్ లో చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు సూచనలమేరకు పలు తీర్మానాలు చేయడం చేయడం జరిగినది సభ్యులు ఎవరైనా యాక్సిడెంట్లుగా చనిపోయినట్లయితే రెండు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం, సభ్యులకు రెండు సంవత్సరాల డివిడెంట్, బ్యాంకు పరిధిని 20 కిలోమీటర్ల వరకు పెంచుతూ, హుస్నాబాద్ చొప్పదండిలో బ్రాంచ్ లు ఏర్పాటు కు, బ్యాంకు నిర్వాణకై కావలసిన వాటిపై చర్చించి ఎజెండా అంశములనుఆమోదించినారు ఈ సభలో పాలకవర్గ సభ్యులు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మదుపుమోహన్, ముక్క భాస్కర్, బొమ్మరాతి సాయి, కృష్ణ,ముద్రసాని క్రాంతి, రేగొండ సందీప్,మూలలక్ష్మీ రవీందర్, ఏ విద్యాసాగర్ ఈ లక్ష్మణ్ రాజు మహమ్మద్ సమయుద్దిన్ మంగి రవీందర్ నాగుల సతీష్ మార్కారాజు మరియు గంజి అంజయ్య , బ్యాంకు ముఖ్య నిర్వహణ అధికారి నునుగొండ శ్రీనివాస్, జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ ఎలుక సుధాకర్, గౌరవ సభ్యులు ముప్పిడి సునీల్ ఆది మల్లేశం కల్యాణపు ఆగయ్య రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

## ఫుట్ పాతులను అక్రమించుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

### సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు







కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 16:

కరీంనగర్ నగరంలో విచ్చలవిడిగా ఫుడ్ పాతులను వ్యాపారులు ఆక్రమిస్తున్న మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలో గోరంగా విఫలమయ్యారని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. కరీంనగర్ నగరంలో కోట్ల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతోటి నగరమంతా సైడ్ ట్రాక్స్ ఫుడ్ పాతులు ప్రజల వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే అవి పూర్తిగా దుర్వినియోగం అవుతున్నాయని అక్రమణాలకు గురవుతున్న వాటిని కాపాడడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు.

ఏదో తుతు మంత్రంగా మున్సిపల్ అధికారులు అక్రమించిన వారిని చర్యలు తీసుకుంటామని చెబుతున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వ్యాపారాలు ఇచ్చే ఆమ్యామ్యాలకు మున్సిపల్ అధికారులు అలవాటు పడి వారికి వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన మున్సిపల్ అధికారులే భక్షకులుగా మారారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని ఎక్కడెక్కడ వాకింగ్ ట్రాక్స్ అక్రమన గురైన వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాటిని ప్రజలకు నడిచేందుకు వీలుగా అందుబాటులోకి తీసుకొనిరావాలని అన్నారు. కరీంనగర్ నగరంలో మున్సిపల్ అధికారులు అలసత్వం నిర్లక్ష్యం వల్ల అక్రమాలు పెరిగిపోతున్నాయని వీరిని ఏమాత్రం అరికట్టకపోవడం విచిత్రంగా ఉందన్నారు వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు రోడ్లను ఆక్రమించడం ద్వారా వాహనాల పార్కింగ్, నడవడం తీవ్ర ఇబ్బంది జరుగుతుందని తెలిపారు. వీటిపై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ఒక ప్రకటనలో సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

## దళితులు అంటే బిఆర్ఎస్ కు చిన్న చూపు



కామారెడ్డి, మార్చి 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): దళితులను అడుగడుగునా బిఆర్ఎస్ పార్టీ అవమాన పరుస్తుందని మూల్యం చెల్లించుకోక తప్పదని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలోఆదివారం గాంధీ విగ్రహం వద్ద టిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ దళిత స్పీకర్ను ఏక వచనంతో అవమానకరంగా అసభ్యకరంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడితే దానికి కేటీఆర్ వత్తాసు పలకడం దళిత సామాజిక వర్గాలు గమనిస్తున్నాయని అన్నారు గతంలో కేసీఆర్ అధికారం రాకముందు తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి దళితుడని లేకుంటే తన తల నరుక్కుంటానని ప్రకటించిన హామీని గుర్తు చేశారు అలాగే మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి రాజయ్య ను అకారణంగా పదవి నుంచి తొలగించార న్నారు తెలంగాణ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం బిల్లు ప్రవేశపెట్టిన ప్పుడు లోక్సభ స్పీకర్ గా పనిచేసిన మీరా కుమారులను నేరెళ్ల వచ్చినప్పుడు అరెస్టు చేసిన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీ అన్నారు కాంగ్రెస్ పార్టీ అంటే దళితుల సంక్షేమ పార్టీ అని పేర్కొన్నారు ఉమ్మడి రాష్ట్రంలో టి అంజయ్య ను ముఖ్యమంత్రిని చేసి దళితుల పట్ల ప్రేమను ప్రకటించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల తర్వాత దళిత సామాజిక వర్గానికి చెందిన బట్టి విక్రమార్కను ఉప ముఖ్యమంత్రి స్పీకర్గా ప్రసాద్ కుమార్ ను ఎంపిక చేసి దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ కున్న అంకితభావాన్ని రుజువు చేసిందన్నారు దళిత సామాజిక వర్గాల్లో టిఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేకిగా ముద్ర పడిందని విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ నాయకులు సీతారాం మధు శంకర్ రెడ్డి నర్సారెడ్డి రామస్వామి గౌడ్ నల్ల శ్రీనివాస్ తాటిపల్లి శ్రీకాంత్ గోపాల్ రెడ్డి సాయిలు నువ్వేనా రమేశ్ సంతోష్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈశ్వర్ గౌడ్ నరేష్ కొండ అంజయ్య షమీ రాజేందర్ బాలరాజ్ రాజు నాగారపు రాములు నర్రాగుల లింగం మలేష్ యాదవ్ సుధాకర్ రాజయ్య నయీమ్ రామ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి రాజేశ్వర్ మమ్మద్ హైమత్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాలో రాచకొండ డిజిపి జితేందర్,సి పి సుధీర్ బాబు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్
మార్చ్ 16 ( తెలంగాణ పత్రిక )

ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్, కలిసి ఉప్పల్ ఎస్ వి ఎం గ్రాండ్ లో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ మాట్లాడుతూ స్వశక్తితో బ్రతకడం ద్వారా మహిళల ఆత్మగౌరవం మరింతగా పెరుగుతుందన్నారు సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్న తెలిపారు, మహిళలు గృహిణిగా తల్లిగా ఉపాధ్యాయురాలుగా స్నేహితురాలిగా కూతురిలా విభిన్న పాత్రలు పోషిస్తూ పురుషుడు విజయములలోను అతని సుఖసంతోషాలలోను ప్రముఖ పాత్ర పోషిస్తారని అటువంటి స్త్రీ లను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు, స్త్రీలు ఇంటికే పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదివి వారిలో ఉన్న విభిన్న నైపుణ్యాలను మేధస్సు ను ఉపయోగించుకొని వారి అర్హతలకు తగిన విధంగా ఉన్నత ఉద్యోగ అవకాశాలు దక్కించుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని స్త్రీలు ఆత్మగౌరవంతో బతకడం ద్వారా వారి విలువ మరింత పెరుగుతుందని స్వశక్తితో బతకడం అనేది అందుకు మరింతగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు, స్త్రీలు తమకు







ఉన్న నైపుణ్యాలను కోల్పోకూడదని వారి కొండ మేధస్సును సమాజానికి ఉపయోగపడేలా చేయాలని అందుకోసం అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల్లో దక్కించుకొని సమాజ నిర్మాణంలో ఉన్నంత పాత్ర పోషించాలని సూచించారు, మనదేశంలో అధిక సంఖ్యలో ఉన్న యువ జనాభా మనకు గొప్ప సంపదాన్ని ఆ యువశక్తిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే దేశం మరింతగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు రోజురోజుకు ప్రపంచం మరింతగా కొత్త పొంతలు తొక్కుతుందని అనే రంగాలలో పోండి తత్వం పెరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను శక్తియుక్తులను మెరుగుపరుచుకోవాలని సూచించారు,

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ స్త్రీని గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారు అని స్త్రీని గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడం అని తెలిపారు, మహిళలు తమ నైపుణ్యాలు మేధస్సును ఉపయోగించుకుని తమ శక్తితో జీవించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసము ఆత్మగౌరవం మరింతగా పెరుగుతాయని అందుకు దోహదపడేలా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు, ఈ జాబ్ మేళా ద్వారా దాదాపు 2800 మంది ఉత్సాహంతో మహిళలు ఉద్యోగ అవకాశాల కోసం వారి వివరాలను నమోదు చేసుకోగా వారిలో విభిన్న




అర్హతలు నైపుణ్యాలు కలిగిన దాదాపు 23 23 మంది ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు,

జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందిన మహిళలు తమ వృత్తి జీవితంలో మరింతగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటు కూడా భవిష్యత్తులో అందిస్తామని హామీ ఇచ్చారు, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ లోని కంపెనీలు గొప్ప మనసుతో ముందుకు వచ్చి ఎంతోమంది ఆశావహులైన మహిళలకు ఉద్యోగాలు కల్పించడం అనేది ఎంతో గొప్ప విషయమని వారిని ప్రత్యేకంగా అభినందించారు మహిళలను పురుషులతో సమానంగా చూడడమే మనం వారికి ఇచ్చే గౌరవం అని పురుషులతో సమానంగా పోటీపడుతున్న మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి టీవీ పద్మజ ఐపీఎస్, డీసీపీ యాదాద్రి ఆకాంక్ష యాదవ్ ఐపిఎస్, డీసీపీ ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిరా, ట్రాఫిక్ శ్రీనివాసులు, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, డిసిపి స్పెషల్ బ్రాంచ్ శ్రీ నరసింహారెడ్డి డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి డిసిపి శ్యాంసుందర్ డిసిపి సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి ఫోరం వైస్ జాయింట్ సెక్రటరీలో సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఫోరం గ్రూప్ డైరెక్టర్ వాసుదేవరావు, సి డి సి ఎస్ ఎన్ ఐ ఎస్ టి, ఉమెన్స్ ఫోరం డాక్టర్ రాధిక నాథ్ సాయి సెక్యూరిటీ డైరెక్టర్ సైబర్ సెక్యూరిటీ ఫోరం ట్రాఫిక్ ఫోరం శ్రీనివాస్ టూర్స్ అండ్ ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్ సోషల్ అవుట్ రిచ్ ఫోరం మిస్టర్ వంశీ ప్రోగ్రాం మేనేజర్ ఇన్ఫోసిస్ ఆర్ కె ఎస్ సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి ఇతర అధికారులు పాల్గొన్నారు,

## కారు యాక్సిడెంట్.. బాలుడి పరిస్థితి విషమం..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-16 నిజామాబాద్ లోని బైపాస్ రోడ్డులో ఆదివారం ఉదయం కారు సైకిల్ను ఢీకొన్న ఘటన తెలిసిందే.. ఈ ఘటనలో సైకిల్ నడుపుతున్న చంద్రశేఖర్ కాలనీకి చెందిన సయ్యద్ షాహిజాద్ (11) తీవ్ర గాయాలు కాగా స్థానికులు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో బాలుడు చికిత్స పొందుతున్నాడు. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు మూడవ టౌన్ ఎస్ఐ హరిబాబు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న యూత్ సభ్యులు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి16
మానవత్వం చాటుకున్న అంబారిపేట గ్రామ మహేంద్ర (మేదరి) యూత్ సంఘ సభ్యులు కథాలాపూర్ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన కుక్కునూరి గంగా నర్సయ్య రెండు కిడ్నీలు చెదిపోవడంతో అతని వైద్యానికి గాను 5000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు వారిది పేద కుటుంబం కావున దాతలు ఇంకా ముందుకు రావాలని కోరారు

## కొండగట్టులో హనుమాన్ స్వాములకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చూడాలి



### కడెం మండలకేంద్రంలో హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో మీడియా సమావేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 16:– ఈ సమావేశంలో స్వాములు బాణావత్ సిద్ధార్థ నాయక్ మరియు కిరణ్ స్వామి మాట్లాడుతూ.. ఏప్రిల్ నెల 12 వ తారీఖున హనుమాన్ జయంతి సందర్భంగా మాల విరమణ చేయడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్వాములు అందరూ కొండగట్టుకు ప్రయాణం అవుతారు. కొండగట్టును జయంతి నిర్వహించే సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆలయ కమిటీని కోరారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు రాజేష్. లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ లో కాంగ్రెస్ నాయకులు నిరసన



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 16
జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు అసెంబ్లీ స్పీకర్ పట్ల దురుసుగా ప్రవర్తించి , ఏక వచనంతో మాట్లాడడం దారుణం అన్నారు మాజీ మంత్రులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, మండల శాఖ నాయకులు గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పొట్టిశ్రీరాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది?

- ఆయన గొప్ప దేశభక్తుడు...స్వాతంత్ర్య సమరయోధుడు
- హరిజనోద్దరణ ఉద్యమం చేశారనే సంగతి మర్చిపోయారా?
- ఆంధ్రా మూలాలుంటే పేర్లు మార్చేస్తారా?
- ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి పేర్లను కూడా మార్చే దమ్ముందా?
- ట్యాంక్ బండ్ పై ఉన్న ఆంధ్రుల విగ్రహాలను తొలగించే దమ్ముందా?
- తక్షణమే చేసిన తప్పును సరిదిద్దుకోండి
- దేశభక్తులు, ఆర్యవైశ్యలకు క్షమాపణ చెప్పండి
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- కరీంనగర్ లో పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘన నివాళి అర్పించిన సంజయ్

పొట్టి శ్రీరామలు పేరును తొలగించడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రిని కలిసిన ఆర్యవైశ్య సంఘం
కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 16 :
పొట్టి శ్రీరాములు పేరిటనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టిశ్రీరాములు గొప్ప దేశభక్తుడు, గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆర్యవైశ్యుల ఆరాధ్య నేత అని కొనియాడారు. అట్లాంటి గొప్ప నేత పేరును మార్చాల్సిన అవసరం ఏముందని మండిపడ్డారు. "సురవరం ప్రతాపరెడ్డి అంటే మాకు గౌరవముంది. తెలుగు భాష ఉన్నతికి క్రుషి చేశారు. తెలుగు భాషాభివ్రుద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆయన పేరును పెట్టుకుంటే అభ్యంతరం లేదు. కానీ పొట్టి శ్రీరాములు పేరు తొలగించి అవమానించడం కరెక్ట్ కాదు"అని పేర్కొన్నారు.





పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు స్వయంగా అల్పాహారం అందించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ కు వినతి పత్రం అందజేశారు. సీపీఐ నాయకులు ప్రతిపాదిస్తే... సీఎం రేవంత్ రెడ్డి తన కులాభిమానంతోనే పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించారని వాపోయారు. సీఎం తీరు దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులతోపాటు ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దీనిని అడ్డుకోవాలని, అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించకుండా గవర్నర్ ను కోరాలని అభ్యర్థించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ... "పొట్టి శ్రీరాములంటే . ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు



కోసం ఆమరణ నిరాహారదీక్ష ప్రాణాలర్పించిన అమరజీవి మాత్రమే కాదు%ౌ%గొప్ప దేశభక్తుడు. స్వాతంత్ర్య సమరయోధుడు. మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులను వదిలేసుకుని దేశం కోసం పోరాడిన వ్యక్తి. మహాత్మాగాంధీజీ ఇష్టమైన వ్యక్తి. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిండు. సత్యాగ్రహ, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 3సార్లు జైలుశిక్ష అనుభవించిండు. చరఖా వ్యాప్తికి కృషి చేసిండు. హరిజనోద్యమం కోసం అనేక పోరాటాలు చేసిన నాయకుడు. "పొట్టి శ్రీరాములు లాంటోళ్లు నావద్ద 10 మంది ఉంటే చాలు%ౌ% ఎప్పుడో భారతదేశానికి స్వాతంత్యం తెచ్చేటోడిని"అని మహాత్మాగాంధీ బహిరంగంగానే చెప్పారంటే ఆయన ఎంత గొప్పవాడో అర్ధం చేసుకోవాలి. అట్లాంటి మహనీయుడు పేరును తొలగించి తీరని అవమానం చేయడమేంది?"అని మండిపడ్డారు.
మహనీయులను కాంగ్రెస్ పార్టీకి అవమానించడం అలవాటుగా మారిందన్నారు. "ఆనాడు అంబేద్కర్ ను కూడా అడుగడుగునా అవమానించింది. ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేసిన పొట్టి శ్రీరాములును కూడా పిచ్చివాడిగా ముద్ర వేయాలని చూసింది." అని పేర్కొన్నారు.
"ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఎన్టీఆర్ పార్క్ కు ఆయన పేరును తొలగించే దమ్ముందా? కాసు బ్రహ్మనందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పేరిట ఉన్న పార్కులకు వాళ్ల పేర్లను తొలగించే దమ్ముందా? కోట్ల విజయభాస్కర్ పేరిట ఉన్న స్టేడియంకు ఆ పేరును తొలగించే దమ్ముందా? అంతేందుకు ట్యాంక్ బండ్ పై అనేక మంది ఆంధ్రుల విగ్రహాలున్నాయి. వాటిని కూడా తొలగిస్తారా?..."అని ప్రశ్నించారు.
"ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని పొట్టిశ్రీరామలు పేరును యధాతథంగా తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే ఆర్యవైశ్య సమాజానికి, దేశభక్తులందరికీ సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కోరుతున్నాం."అని పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కండి.

### తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ గౌడ్.

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 16:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రానున్న కాలంలో పోరాటాలకు కార్మిక లోకం సిద్ధం కావాలని మారగొని ప్రవీణ్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా మూడో మహాసభ బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షతన జరిగింది. మహాసభ ముందు బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జెండాను రాష్ట్ర అధ్యక్షులు గన్నారం రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా సభలో మారగోని ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకునే నిబంధనలు ఉన్నాయని దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 నుండి సంక్షేమ బోర్డు కు పాలకవర్గం లేకుండా కార్మిక అధికారులతో నడిపిందని సంక్షేమ బోర్డు నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించుకుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతున్నప్పటికీ బోర్డుకు పాలకవర్గాన్ని నియమించకుండా కాలయాపన చేస్తూ వస్తుందని తక్షణమే గుర్తించబడిన కార్మిక సంఘాల నుండి సభ్యులతో బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు తంబు వేసే పద్ధతిని తీసివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మార్చి 28న జరిగే పార్లమెంట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి. తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గన్నారం రమేష్ దేశంలో ఎక్కడైనా వర్తించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలని సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదన ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేస్తున్నామని దీనికి వేలాదిగా కార్యకర్తలు తల్లి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్పులు చేస్తూ దేశంలో వివిధ కార్మిక సంక్షేమ కొరకు ఏర్పాటు చేసిన బోర్డులను కూడా ఒకే గుడ్డుకు కిందికి తీసుకురావాలని దీని వలన నిర్మాణ కార్మికుల కొరకు దేశవ్యాప్తంగా ఉన్న 36వేల కోట్లను ఇతర కార్మిక సంక్షేమానికి మళ్ళించేందుకు చేస్తున్న కుట్రలు తిప్పికొట్టాలని కార్మికుల సంక్షేమ బోర్డులను కొనసాగిస్తూ స్వతంత్రంగా పనిచేసే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగి నుండి ఇప్పటికి 18 లక్షల వరకు సభ్యులు నమోదయి ఉన్నారని తెలిపారు. కార్మికుల హక్కుల సాధనకై ప్రతి ఒక్క కార్మికుడు ఉద్యమించాలన్నారు. ఈ మహాసభలో కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య ప్రవేశ పెట్టారు. ఈ మహాసభలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ప్రధాన కార్యదర్శి పిట్టలసమ్మయ్య రాష్ట్ర నాయకులు కడారి రాములు, జి రాజు జిల్లా నాయకులు పిట్టల శ్రీనివాస్, కన్నెం సదానందం,అలిశెట్టి చంద్రయ్య,పిట్టల రమ పిట్టల రాజేశ్వరి, అల్లపు లావణ్య, పున్న మహేశ్వరి, కచ్చకాయల తిరుమల, పులికోట రవిలతోపాటు 200మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్ ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 16:
రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ ఇటీవల బైక్ నుండి కింద పడి కాలు కీ గాయం కాగా ఆదివారం రోజున రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీనాయకులుపరామర్శించారు ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్( మాజీ ఎంపీపీ) మాజీ సర్పంచ్ కోల రమేష్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు మల్లేశం శ్యామ్ తడగొండ బాబు లక్ష్మణ్ మాణిక్యం స్వామి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న 2005-2006 పదవ తరగతి బ్యాచ్



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 16
కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన కుక్కునూరి గంగ నర్సయ్య అనే వ్యక్తి రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యి 4 కూతుళు కలిగిన అతను అనారోగ్యంతో బాధపడుతున్నారు అని తెలిసి పోతారం గ్రామానికి చెందిన యువకులు, బండ రంజిత్ మెమోరియల్ ట్రస్ట్ మరియు గల్ఫ్ మిత్రులు సహాయం చేసిన విషయం తెలిసిందే.వారికి తమ వంతు గా కొంత ఆర్థిక సహాయం చేయడానికై పోతారం గ్రామానికి చెందిన 2005-06 %జాజ% బ్యాచ్ వారు ఎనిమిది వేల (8000) రూపాయలు గంగ నర్సయ్య సహాయం చేయడం జరిగింది...


# దోమకొండ కార్యదర్శి సంతకం ఫోర్జరీ కేసులో నలుగురు రిమాండ్

## దోమకొండ ఎస్సై డి స్రవంతి



కామారెడ్డి, మార్చి 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి సంతకాన్ని ఫోర్జరీ చేసిన కేసులో నలుగురిని ఆదివారం కోర్ట్ రిమాండ్ చేసినట్లు స్థానిక ఎస్సై డి స్రవంతి తెలిపారు. నకిలీ రసీదులు లెటర్ ప్యాడ్లు రబ్బర్ స్టాంపులతో దొరికిన నలుగురిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టి రిమాండ్కు తరలించినట్లు ఆమె తెలిపారు ఇలాంటి సంఘటనపై ఎవరైనా పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినా ఎవరైనా మీ దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు.

# ఆర్మూర్ లో రోడ్డు ప్రమాదం ఒకరు మృతి





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-16
ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ శివారులో రాత్రి 44వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. .. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తికి బలమైన గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మరికొందరికి గాయాలయ్యా యన్నారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 16.
కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేక అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చొప్పదండి మండలంలో చోటు చేసుకుంది. చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికీ చెందిన గోగులకొండ రాఘవాచారి (54) కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగలేక జీవితం పై విరక్తి చెంది మార్చి 5 న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చెయ్యగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరువాత మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ హైదరాబాదు వెళ్లి ఆరోగ్యం మెరుగు పడి డిశ్చార్జ్ అయ్యాడు. ఇంట్లో రెండు రోజులు బాగానే ఉండగా మళ్ళి ఆరోగ్యం క్షీణించగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించగా ఆదివారం తెల్లవారుజామున గం. 2:00 ప్రాంతంలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడు సంవత్సరం క్రితం ఇల్లు నిర్మాణం గురించి 20 లక్షల వరకు అప్పు చేశాడని అతడు నడిపించే వెల్డింగ్ షాపు సరిగా నడవక అప్పులు ఎక్కువ కాగా ఆత్మహత్య చేసుకొని



చనిపోయాడని, మృతునికి ఇద్దరు కుమారులు కాగా మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.

# చొప్పదండి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్,జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 16.
తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ప్రవర్తించిన తీరును నిరసిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపుతో, చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రవర్తించిన తీరు,వారు మాట్లాడిన మాటలు వారి అహంకా రనికి నిదర్శనమన్నారు. దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చో వడాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడం లేదని ఇప్పటికైన వారి ప్రవర్తన మార్చుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, కిసాన్



సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్,గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్,ఈర్ల స్వామి, చిలుముల స్వప్న, గర్షకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, వెల్మ కృష్ణారెడ్డి, నల్లాల అఖిల్, గడమల్ల గంగారాం, మారం శ్రీనివాస్ యాదవ్, కట్టెకోల లక్ష్మణ్, చాంద్ పాషా, కొట్టె చందు, రవీందర్ రెడ్డి, రజాక్, జహంగీర్, పాలూరి ప్రసాద్, లింగంపల్లి మల్లయ్య, బత్తిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో బీడీ కార్మికులకు 4016,రూ,ల జీవన భృతి కై తగిన బడ్జెట్ కేటాయించాలి

## తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు.

కామారెడ్డి, మార్చి 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులకు,ప్యాకర్లకు,బట్టి చటన్, తదితరులకు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ నేల 19,న జరిగే అసెంబ్లీ సమావేశంలో తగినంత బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు యస్ సిద్దిరాములు డిమాండ్ చేశారు. గత బిఆర్ యస్ ప్రభుత్వం బీడీ కార్మికులకు విధించిన 2014,సం,కటాఫ్ తేదీని తొలగించి,ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,ల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రములోని బీడీ కార్మికుల ఓట్లు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ నేటికి అమలు చేయలేదు, అందుకని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని గత అనేక నేలలనుండి,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కు స్దనిక ఎయం ఎల్ ఎ, మొద్దు నిద్ర లో ఉన్నారు, బీడీ కార్మికులు ఓట్లు తో అధికారి కణంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బిజెపి యం,ఎల్ ఎ,గారు అసెంబ్లీ లో బీడీ కార్మికుల జీవన భృతి విషయంలో మాట్లాడ కా పోవడం సిగ్గు చేటు, ఇప్పటికీ కైన మొద్దు నిద్ర విడనాడి, బీడీ పరిశ్రమ లో పని చేయు కార్మికులందరికి,ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,ల జీవన భృతి ఇవ్వాలని,2014,సంవత్సరం కటాఫ్ తేదీని తొలగించి, పరిశ్రమ లో పనిచేయు అందరికీ జీవన భృతి ఇవ్వాలని లేనిచో



రానున్న స్దనిక ఎన్నికలలో వీరికి తగిన బుద్ధి చెప్పాలని కార్మికుల కు పిలుపు నిచ్చారు, ఎందుకంటే బీడీ కార్మికులకు నేలకు 26,రోజు లు పని ల చేతి నిండా పని లేదు, నేలలో 10,రోజు కూడా పనిలేదు, కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై లేనిపోని ఆంక్షలు విధించింది, దినిపలితంగా బీడీ కార్మికులకు ఉన్న ఉపాది లేక వారి కుటుంబాలు అర్ధ అకాలీ తో జీవిస్తున్నారు అందుకని బీడీ కార్మికుల పోరాటం తీవ్రం కాకముందే అందరికీ 4016,రూ,జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు మార్చు 19,న,జరిగే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో బీడీ కార్మికులకు ఎలాంటి షరతు లేకుండా 4016,రూ,ల జీవన భృతి కై తగిన బడ్జెట్ కెటాంచాలి,బీడీ కార్మికులకు 2014,పిబ్రవరి కటాఫ్ తేదీని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికీ 4016,రూ,ల,జీవన భృతి ఇవ్వాలని, లేనిచో గ్రామంలో మండలం లో యం,ఎల్,ఎ,ను అధికార పార్టీ నాయకులను తిరుగానివ్వం అని,యం ఎల్,ఎ,ల ఇంటి ని ముఖ్య మంత్రి ప్రగతి భవనం ముట్టడి చేయడానికి కై బీడీ కార్మికులు సిద్దంగా ఉన్నారు అనిసిద్ధ రాములు అన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన నెల నెల ఆరాధన





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చు 16 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ మినిశిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం "నెల నెల కళారాధన " కార్యక్రమాలలో రమణి సిద్ధి ఆధ్వర్యం లో సంగీతం కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. వాణిశ్రీ విష్ణుభట్ల శిష్య బృందం సంగీత కచేరీలో నోటు స్వరం, పలుకే బంగారమయేహ్నా, రామ రామ మొదలైన కీర్తనలను నికిత, తనూజ శ్రీ, ఆనంది, విహాన్, వైభవ్, శ్వేతా, మంజరి, మొదలైన వారు ఆలపించారు. వెంపటి లక్ష్మణ కుమార్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో గేమ్ గేమ్ గణపతి, శివ శబ్దం, కామాక్షి కౌతం, రాజీవ్ నేత్ర, అలమేలు మంగ మొదలైన అంశాలను యోషిత, హిమవర్ష, ఐశ్వర్య, హర్షిత, లు ప్రదర్శించి మెప్పించారు. ఓరుగంటి సుజాత ముఖ్య అతిథిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.




# ముత్యంపేటలో అక్రమ మద్యం దుకాణం పై పోలీసుల దాడి



కామారెడ్డి, మార్చి 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్న దుకాణం పై దోమకొండ ఎస్సై స్రవంతి ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి 34 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ముత్యంపేటలో బెల్ట్ షాప్ ద్వారా మాధ్యమముతున్న భూమయ్య కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్సై తెలిపారు కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# ఆలయ కమిటీ సమావేశం ఏర్పాటు



మందమర్రి టౌన్ మార్చి 16 (తెలంగాణ పత్రిక)
ఈ రోజు మందమర్రి పట్టణం మారుతినగర్ అభయాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చే నెల 6 వ తరీఖున శ్రీరామ నవమి కార్యక్రమం ఉన్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దానితో పాటుగా గుడి కి అత్యవసర మరమ్మతులు చేయాలని చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# సిరికొండ మండలంలోని లొంక ఆలయాన్ని దర్శించుకున్న అడిషనల్ జడ్జి శ్రీనివాస్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-16
సిరికొండలో దట్టమైన అడవి కొండల మధ్య లోయలోని శ్రీలొంక రామలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం అర్చన పూజలను టి. శ్రీనివాస్ ఎస్సీ, ఎస్టీ హ్యూమన్ ఫోక్స్ సెకండ్ అడిషనల్ జడ్జి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..దట్టమైన అడవి కొండల మధ్య ఉన్న లొంక రామలింగేశ్వర స్వామి ఆలయం చాలా బాగా ఉందని అన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ మారుతి రాజ్ కుమార్ సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాల్ సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖానాపూర్ నుండి శంషాబాద్ ఏర్ పోర్ట్ కు సూపర్ లగ్జరి బస్సు



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి16:- ఖానాపూర్ పట్టణ ప్రజలు ప్రయాణికుల కోరిక మేరకు ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ఖానాపూర్ మీదుగా మెట్ పెల్లి ఆర్మూర్ ద్వారా శంషాబాద్ ఏర్ పోర్ట్ కు సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి తెలిపారు. ఈ బస్సు ప్రతి రోజు ఖానాపూర్ బస్ స్టాండ్ నుండి సాయంత్రం 05:30 ని. లకు బయలు దేరి రాత్రి 11:55 ని. లకు శంషాబాద్ చేరుకుంటుందని తిరిగి మరుసటి రోజు ఉదయం 07:00 గం. లకు బయలుదేరి నిర్మల్ చేరుకుంటుందని డిపోమేనేజర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఖానాపూర్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజారోగ్యానికి ముప్పు..!?

ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతున్న వైద్య కళాశాలలకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) నమూనాను వర్తింపజేసే టిడిపి కూటమి ప్రభుత్వ నిర్ణయం ఇప్పటికే మిణుకు మిణుకుమంటున్న ప్రజారోగ్యాన్ని మరింత చీకటిమయం చేస్తుంది. వైద్య విద్యను మరింతగా ప్రైవేటీకరిస్తుంది. ప్రభుత్వ ప్రతిపాదిత 'పిపిపి' మోడల్ ప్రైవేటు, కార్పొరేట్ల లాభాలకు బాగా ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో మూడు సంవత్సరాల్లో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని గత వైసిపి ప్రభుత్వం తలచింది. కొత్తగా నెలకొల్పబోయే కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టగా, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి తీవ్రంగా వ్యతిరేకించింది. తాము అధికారంలోకొస్తే సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ప్రజలు నిజమే కాదా అని నమ్మారు. అధికారంలోకొచ్చాక పి-3 అనడం ప్రజలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడమే. సెల్ఫ్‌ఫైనాన్స్ అని వైసిపి సర్కారు వైద్య విద్యార్థుల భవిష్యత్తును పెనం మీదికి నెట్టగా కూటమి ప్రభుత్వం ఏకంగా పొయ్యిలోకి తోసినట్లయింది. రాష్ట్ర విభజన తర్వాత వైద్య విద్యలోకానీ, వైద్య మౌలిక సదుపాయాల్లోకానీ ఎ.పి. పరిస్థితి తెలంగాణతో పోల్చితే వెనకబాటులో ఉంది. విభజనతో నష్టపోయిన రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వ రంగంలో వైద్య విద్య, సౌకర్యాలు పెరగాలి. నవ్యాంధ్రలో పాలన చేసిన వైసిపి, టిడిపి ఆలోచన ఆ దిశలో లేదు. రాష్ట్రంలో ఆరు వేల వరకు ఎంబిబిఎస్ సీట్లుండగా సగం ప్రైవేటులోనివే. మొత్తం 36 మెడికల్ కాలేజీలు ఉండగా సగం ప్రైవేటువే. స్థానికంగా ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదవాలంటే లక్షలు కుమ్మరించాలి. ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ శూన్యం.




రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన మోతుబరుల చేతుల్లో ప్రైవేటు మెడికల్ కాలేజీలున్న నేపథ్యంలో ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ ఆశించడం శుద్ధ దండగ. అన్నేసి లక్షలతో ప్రైవేటు కాలేజీల్లో సీట్లు కొనలేక వైద్య విద్యపై ఆసక్తి ఉన్న ఔత్సాహిక యువత తమ ఆలోచనను విరమించుకుంటున్నారు. మరికొంత మంది తక్కువ ఖర్చులో మెడిసన్ చేసేందుకు చైనా, ఫిలిప్పైన్స్, ఉక్రెయిన్ తదితర దేశాలకు వలస పోతున్నారు. ఈ పరిస్థితుల్లో కొత్తగా మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతారని విద్యార్థులు ఎంతో ఆశ పడ్డారు. పి-3 మోడల్ అని ప్రభుత్వం వారి ఆశలను అడియాశలు చేసింది. కూటమి సర్కార్ ప్రకటించిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047' నినాదం ఐశ్వర్య, ఆరోగ్య, ఆనంద రాష్ట్రాన్ని నిర్మించడం. ప్రజలందరూ ఆరోగ్యవంతులు కావాలంటే ఆ రంగానికి బడ్జెట్‌లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించాలి. జిడిపిలో కనీసం 2.5 శాతం ప్రజారోగ్యానికి ప్రభుత్వాలు ఖర్చు చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఆరోగ్యాంధ్ర చేస్తామంటున్న కూట మి సర్కారు తన బడ్జెట్‌లో ఆరు శాతం ఇవ్వడం కనాకష్టమైపోయింది. చివరికి ఎంత ఖర్చు చేస్తారో తెలీదు. ఆస్పత్రుల్లో మందుల్లేవని అధికార సభ్యులే అసెంబ్లీలో గోల చేశారు. 108, 104 సేవలు, ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవ అరకొరే. డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు వేలాది గా ఉన్నాయని స్వయాన మంత్రి శాసనసభకు సెలవిచ్చారు. డాక్టర్ పోస్టులకు ఎన్నిసార్లు నోటిఫికేషన్లు ఇచ్చినా రాకపోవడానికి కారణం లక్షలు పోసి ప్రైవేటు కాలేజీల్లో చదివిన వారికి సంపా దన, కెరీర్ పరమావధిగా దేశీయ కార్పొరేట్ ఆస్పత్రులు, విదేశాల బాట పట్టడమే. ప్రతి వెయ్యి మందికీ ఒక క్వాలిఫైడ్ డాక్టర్ ఉండాలని డబ్ల్యుహెచ్ఒ నిర్దేశించింది. తామొచ్చాక ఆ టార్గెట్‌ను దాటేశామంటోంది మోడీ ప్రభుత్వం. నగరాలు, పట్టణాల్లో ఆ నిష్పత్తిలో వైద్యులుండవచ్చునేమో కానీ గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు చాలా చాలా అధమ స్థాయిలో ఉన్నాయనడానికి ఏజెన్సీలో తరచు కనిపించే డోలీ మోతలే నిదర్శనం. ఆరోగ్యం ప్రజల హక్కు. అది సాకారం కావాలంటే ప్రభుత్వ రంగంలో వైద్య సదుపాయాలు పరిపుష్టం కావాలి. ప్రభుత్వ రంగంలోనే వైద్య కాలేజీలు, ఆస్పత్రులు కొనసాగాలి. పి-3, పి-4 నమూనాలు మితిమీరిన చార్జీలు మోది ప్రజల మూలగ పీలుస్తాయి.



# రూపాయి.. బెంబేలు

**- ఒక్కరోజే 36 పైసలు క్షీణత**

**- డాలర్‌తో పోల్చితే 87.31 వద్దకు...**

ముంబై, : రూపాయికి మరిన్ని చిల్లులుపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, టారిఫ్ అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతోపాటు విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోతుండటంతో దేశీయ కరెన్సీ విలువ సోమవారం ఒకేరోజు 36 పైసలు పడిపోయింది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ వారం కనిష్ఠ స్థాయి 87.31కి జారుకున్నది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు పతనం చెందడంతో కరెన్సీ మార్కెట్లో సెంటిమెంట్‌ను నిరాశపరిచిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 87.24 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 87.36 కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 36 పైసలు నష్టపోయి 87.31 వద్ద స్థిరపడింది. గత నెల 25న రూపాయి ఒకేరోజు 47 పైసలు నష్టపోయిన విషయం తెలిసిందే. దీనితర్వాత ఈరోజు అత్యధికంగా పడిపోయింది. డాలర్‌తోపాటు మిగతా ఆరు కరెన్సీలు కూడా పతనం చెందాయి. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ బ్రెంటాయిల్ స్వల్పంగా పెరిగి 70.56 డాలర్లు పలుకగా, సెన్సెక్స్ 217.41పాయింట్లు కోల్పోయింది.దీంతో ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీసంస్థాగత పెట్టుబడిదారులు(ఎఫ్ఐఐ)లు రూ.485.41కోట్ల పెట్టుబ డులను వెనక్కితీసుకున్నారు. మళ్లీనష్టాల్లోకి మార్కెట్లు: దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో మదుపరులు అమ్మకాలకు మొగ్గు చూపారు. ఇండస్ట్రియల్స్, చమురు అండ్‌గ్యాస్ రంగ షేర్లలో చివరి గంటలో భారీగా అమ్మకాలు చోటు చేసుకో వడం సూచీలు నష్టాల్లోకి జారుకోవడానికి ప్రధాన కారణం.

# గాజాకు విద్యుత్ కట్ ...



**ఇజ్రాయిల్ దుశ్చర్య**

**ఉప్పునీటిని మంచినీటిగా మార్చే ప్లాంట్‌కు ఆగిన విద్యుత్**

**పాలస్తీనా వాసులకు తాగునీటి కష్టాలు**

గాజా: కతార్‌లో కాల్పుల విరమణ రెండో దశ ఒప్పందంపై చర్చలు జరగడానికి ముందుగా గాజాకు ఇజ్రాయిల్ విద్యుత్‌ను నిలిపివేసింది. హమాస్ ఈ చర్యను తీవ్రంగా ఖండించింది. సెంట్రల్, దక్షిణ గాజా ప్రాంతాల్లోని ప్రజలకు తాగు నీరు అందజేసే, కీలకమైన ఉప్పునీటిని మంచినీరుగా మార్చే ప్లాంట్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేయడాన్ని అమానవీయమైన చర్యగా హమాస్ పేర్కొంది. పాలస్తీనియన్లను బ్లాక్‌మెయిల్ చేసేందుకు ఇటువంటి చవకబారు, ఆమోదయోగ్యం కాని ఎత్తుగడలను ఉపయోగించడాన్ని ఖండించింది. పాలస్తీనియన్ల జాతిని నిర్మూలించే దురుద్దేశంతోనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని పాలస్తీనా అథారిటీ విమర్శించింది. గాజాలో మానవతా విపత్తును సృష్టించాలన్న కుట్రలో భాగంగానే ఈ చర్యలన్నీ అమలు చేస్తున్నారని పాలస్తీనా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఐక్యరాజ్య సమితి ప్రత్యేక ప్రతినిధి కూడా తాజా పరిణామాలను ఖండించారు. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగానే ఈ చర్యలకు పాల్పడుతోందని, నీరు, విద్యుత్‌లను వారికి అందకుండా చేయాలని చూస్తోందని హ్యూమన్ రైట్స్ వాచ్ విమర్శించింది.కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధ రించే లక్ష్యంతో ఈజిప్ట్, కతార్, అమెరికా మధ్యవర్తులుగా దోహాలో చర్చలు ప్రారంభం కావాల్సి వున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణా మాలు చోటు చేసుకున్నాయి. గాజాకు వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాల్సిందిగా బ్రిటన్, ఇజ్రాయిల్‌ను కోరింది. తాజా వార్తల పట్ల బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని ఆయన తరపు అధికార ప్రతినిధి తెలిపారు. గాజా ప్రజలకు అవసరమైన నిత్యావసరాలు అందకుండా చేయడమనేది అంతర్జాతీయ మానవతా చట్టాలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చెప్పారు.

విద్యార్థుల కార్యకలాపాల పట్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పాలస్తీని విద్యార్థి నేత మహ్మద్ ఖలీల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అమెరికా హెూమ్‌ల్యాండ్ భద్రతా విభాగానికి చెందిన ఏజెంట్లు పాలస్తీనా కార్యకర్త, కొలంబియా యూనివర్శిటీ మాజీ విద్యార్థి మహ్మద్ ఖలీల్‌ను శనివారం అరెస్టు చేశారు. న్యూయార్క్ నగరంలోని ఆయన నివాసంలోనే ఈ అరెస్టు జరిగింది. కొలంబియా యూనివర్శిటీలో పాలస్తీనా సంఘీభావ ఉద్యమ కార్యకలాపాల్లో ఖలీల్ క్రియాశీలం గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ)లో ఖలీల్‌ను నిర్బంధంలో వుంచారు. అక్కడ నుండి బహుశా ఆయనను తరలించే అవకాశం వుంది.

# స్టేషన్ ఘనపూర్ సిఎం ప్రజాపాలన సభలో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మార్చ్ 16 (తెలంగాణ పత్రిక): ఆదివారం రోజున రూ. 800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంఖుస్థాపన చేశారు. కుడా తరపున 176.00 లక్షలతో సిసి రోడ్డు వెడల్పు కు మంజూరు. స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పర్యటనలో బాగంగా స్టేషన్ ఘనపూర్ శివారు శివుని పల్లిలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన బహిరంగ సభలో మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని రూ. 800 కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపనలు చేశారు. ముందుగా వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించి,ఇందిరా మహిళా శక్తి బస్సులను ప్రారంబించారు. అనంతరం వివిధ అభివృద్ధి పనులైనటువంటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి రూ.200 కోట్లు మంజూరు, రూ.45.5 కోట్లతో ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, రూ.5.5 కోట్లతో నూతడిగ్రీ కాలేజీకి శంకుస్థాపన,
దేవాదులఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు, రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్లతండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు రూ.245.25 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీని ప్రారంబించారు. కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య , ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, కమిషనర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రీల్ స్టార్ గా జగ్గన్న



తెలంగాణ కాంగ్రెస్‌లో జగ్గారెడ్డి ఓ విలక్షణ నేత. పొలిటిక్స్‌లో జగ్గారెడ్డి రూటే సెపరేటు. ఆయన ఏం మాట్లాడినా పాలిటిక్స్‌లో హాట్ టాఫిక్ అవుతుంది. ప్రత్యర్థులతో పాటు కొన్ని సందర్భాల్లో సొంత పార్టీ నేతలపై మాటల తూటాలు పేల్చుతుంటారు. పొలిటికల్‌గా హల్‌చల్ చేసే జగ్గారెడ్డి ఆల్ ఆఫ్ సడెన్ సినిమా రంగంలోకి ఎంట్రీ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఇలా డిసైడ్ అయ్యారో లేదో అప్పుడే పోస్టర్ కూడా రిలీజ్ చేసేశారు. పొలిటికల్ టాపిక్స్‌తో నిత్యం వార్తల్లో నిలిచే జగ్గారెడ్డి లైఫ్ స్టైల్ కాస్త డిఫరెంట్ అనే చెప్పొచ్చు. తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి. సీనియర్ మోస్ట్ లీడర్. వైఎస్ హయాం నుంచి ఇప్పుడు రేవంత్ పీరియడ్ వరకు జగ్గారెడ్డి పొలిటికల్ స్టైలే వేరు. ఆయన మాట తీరే సెపరేటు. రాష్ట్రస్థాయిలో ఏ పోస్టులో ఉన్నా సంగారెడ్డిలో జగ్గన్న హల్ చల్ మాత్రం మామూలుగా ఉండదు. ఏ పండుగ, పబ్బం వచ్చినా ఆర్థికంగా చెప్పుకోదగ్గ ధనవంతుడు కాకపోయినా లక్షలు దారబోసి ఉత్సవాలు చేస్తుంటారు. నార్మల్ పబ్లిక్‌తో కలిసి సంబరాల్లో తానే ముందుంటారు.బోనాలు అయినా.. దసరా ఉత్సవాలను హోరెత్తిస్తారు. ఇలాప్రతీ విషయంలో జగ్గారెడ్డి అంటే ఒక రేంజ్‌లో హడావిడి ఉంటుంది. ఇలా పొలిటికల్ లీడర్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన మార్క్ స్టైల్‌తో పబ్లిక్‌ను ఆకట్టుకుంటారు జగ్గన్న.అయితే ఇన్నిరోజులు పొలిటికల్ స్క్రీన్ మీద తన హవా భావాలు పలికించిన జగ్గారెడ్డి..ఇప్పుడు వెండితెర మీద కనిపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించేశారు జగ్గన్న. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో చెప్పారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి పాత్రను పోషించాబోతు న్నారట జగ్గారెడ్డి. ఈ మధ్య ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉందని చెప్పారంటున్నారు. ఆ కథలో తన పాత్ర ఉందని అని చెప్పడంతో..నటించే ందుకు ఓకే చెప్పారట జగ్గన్న. ఈ కథలో తన ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుందని అంటున్నారు జగ్గారెడ్డి.
ఈ ఉగాదికి సినిమా కథ విని..వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తామని అంటూనే..పనిలో పనిగా పీసీసీ చీఫ్, సీఎం అనుమతి తీసుకొని నటిస్తానం టూ..అప్పుడే పర్ఫామెన్స్ స్టార్ట్ చేశారు జగ్గారెడ్డి. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేసిన ఆయన..జగ్గారెడ్డి ఎ వార్ ఆఫ్ లవ్ అనే టైటిల్‌తో మూవీ వస్తున్నట్లు చెప్పుకొచ్చారు.రాజకీయాల్లో ఫుల్ బిజీగా ఉండే జగ్గారెడ్డి..ఎవరికి అంత ఈజీగా టచ్‌లోకి రారు.
ఎవరికి ఫోన్‌లో అందుబాటులోకి రారు. ఆయన మాట్లాడాలనుకుంటేనే ఎవరికైనా టచ్‌లోకి వెళ్తుంటారు. ఇప్పుడు సినిమాలోకి ఎంట్రీ ఇస్తున్న జగ్గారెడ్డి..ఎంట్రీ కూడా ఓ లెవల్‌లో ఉంటుందన్న చర్చ జరుగుతోంది. జగ్గారెడ్డి..దివార్ ఆఫ్ లవ్అంటూ సినిమా ఎలా ఉండబోతుందనేది చె ప్పకనే చెప్పారు. సినిమా పూర్తిగా తన నిజ జీవితానికి దగ్గరగా ఉం టుందని.. సినిమాలో లవ్ ఎపిసోడ్ ఉంటుందంటున్నారు జగ్గారెడ్డి. సినిమాలో అనేక అంశాలు ఉంటాయని చెబుతున్నారు

# ఆఫ్రికా ఐలాండ్‌లో లలిత్ మోడీ?



ముంబై: లలిత్ మోడీ విభిన్నమైన వ్యక్తి. వ్యాపార కిటుకులు తెలిసిన వ్యక్తి. పైగా క్రికెట్ కు కార్పొరేట్ రంగులు అద్దిన వ్యక్తి. అందువల్లే ఐపిఎల్ అనేది ఏర్పడింది. ఇంతలా అభివృద్ధి చెందింది. మంచి వెనుక చెడు ఉన్నట్టు.. ఐపీఎల్ ను మానస పుత్రిక లాగా అభివర్ణించుకున్న లలిత్ మోడీ.. ఆ తర్వాత దారి తప్పాడు. ఆర్థికంగా అవకతవకలకు పాల్పడ్డాడు. ఫలితంగా ఆర్థిక నేరగాడిగా ముద్రపడ్డాడు. చివరికి దేశం విడిచి వెళ్లిపోయాడు. ప్రస్తుతం విదేశాలలో తల దాచుకుంటున్నాడు. అతడిని ఇండియాకి తీసుకురావడానికి ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ.. విఫలమవుతూనే ఉన్నాయి.. లలిత్ మోడీ కొన్ని సంవత్సరాలుగా ఇంగ్లాండ్ లో ఉంటున్నాడు. ఆ మధ్య అతడు సుస్మితాసేన్ తో కలిసి ఉంటున్నట్టు ప్రచారం జరిగింది. దానికి సంబంధించిన ఫోటోలను కూడా లలిత్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశాడు.చాలా సంవత్సరాలుగా ఇంగ్లాండ్ లో ఉంటున్న లలిత్.. తనను ఎప్పుడైనా సరే భారత ప్రభుత్వం స్వదేశానికి తీసుకెళ్లి ఇబ్బంది పడుతుందని భావించి.. ఇంగ్లాండ్ నుంచి కూడా లలిత్ వెళ్లిపోయాడు. ఏకంగా "వనువాటు" అనే దేశం పౌరసత్వం తీసుకున్నాడు. వనువాటు అనేది 80 ద్వీపాల సమూహం. ఇది పసిఫిక్ మహాసముద్రంలో ఉంటుంది. ఇక్కడ ఆదాయపు పన్ను.. ఇతర టాక్స్‌లు ఉండవు. ఈ ప్రాంతం క్రిప్టో కరెన్సీకి స్వర్గధామంగా ఉంది. 2024లో హ్యాపీ ప్లానెట్ ఇండెక్స్‌లో ఈ దేశం తొలి స్థానంలో ఉంది. మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న లలిత్.. స్వదేశంలో దర్యాప్తును తప్పించుకోవడానికి వను వాటు వెళ్లినట్టు తెలుస్తోంది.. లలిత్ మొదట్లో ఐపిఎల్ వ్యవహారాలను సక్రమంగానే నిర్వహించినప్పటికీ.. ఆ తర్వాత దారి తప్పాడు. ఆర్థికంగా అవకతవకలకు పాల్పడ్డాడు. చివరికి దేశం విడిచిపెట్టి వెళ్లిపోయాడు. కొద్దిరోజులుగా ఇంగ్లాండ్లో తల దాచుకున్నాడు. ఇప్పుడు ఏకంగా వనువాటు వెళ్లిపోయాడు. అయితే ఆ దేశం పౌరసత్వం తీసుకోవడానికి లలిత్ ఎంత స్థాయిలో నగదు చెల్లించాడు అనేది బయటికి తెలియ రాలేదు. లలిత్ మోడీ ఐపీఎల్ ను అభివృద్ధి చేసింది నిజమే అయినప్పటికీ.. ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డాడని అతనిపై అభియోగాలు ఉన్నాయి. 2010 నుంచి అతడు ఇంగ్లాండ్ లో తల దాచుకుంటున్నాడు. అయితే ఇప్పుడు అతడు వేరే దేశం పౌరసత్వం తీసుకున్నాడు. దీంతో అతడు భారతదేశానికి వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. ఎందుకంటే అతడు పౌరసత్వం తీసుకున్న దేశంలో ఉన్న నిబంధనలే దానికి కారణమని తెలుస్తోంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## సిరిసిల్ల సమ్మేళనానికి తరలిన కథలాపూర్ బిజెపి నాయకులు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 16

కథలాపూర్ మండలంలోని బిజెపి నాయకులు ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన బిజెపి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తరలి వెళ్లారు పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొందడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు దీంతో మండలం నుంచి కాషాయ శ్రేణులు సిరిసిల్లా కి తరలి వెళ్లాయి

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ముస్తాబాద్ మార్చ్ 16 తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండలం బదనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004–05 లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. అనంతరం మెమెంటోళ్లు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి సురేందర్ రెడ్డి వెంకటరమణ రాజ్ బహదూర్ లక్ష్మీనారాయణ. గంగాధర్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన మాజీ సర్పంచ్ లు



కామారెడ్డి, మార్చి 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండలం ఇస్సా నగర్ గ్రామ మాజీ సర్పంచ్ పొట్టి గారి పొట్టయ్య ఆదివారం ఎస్సార్ నగర్ లో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఎస్సీ ఎస్టీ సంబంధించిన అధికారులను ఎస్సీ ఎస్టీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వ ఆఫీసులలో గుర్తింపు లేదని వారు ఆయనకు తెలిపారు ఇలాంటి సంఘటనలు నా దృష్టికి ఎన్నో వచ్చాయి అని అవి మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కి విన్న విన్నవించడం జరిగింది .

ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ నిజాంపేట గ్రామ ఉపసర్పంచ్ బాబు జోగు సురేష్ పర్వతపురం ప్రశాంత్ చిన్న బాబు కమలాకర్ లో ఉన్నారు.

## ద్విచక్ర వాహనం చోరి.



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 16:

ద్విచక్ర వాహనం చోరికి గురైందని బాధితుడు ఇందూరు గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. గంగాధర్ ఈ నెల 14న శుక్రవారం హంగర్గ అభది బీసీ కాలనిలో తన ఇంటి ముందు ఉన్న కిరణ షాప్ వద్ద TS16EG 0010 హీరో ఐ స్మార్ట్ గల ద్విచక్ర వాహనం నిలిపి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటిలోకి వెళ్ళాడు. మూడు గంటలకి బయటికి వచ్చి చూసేసరికి వాహనం కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తి వాహనం చోరీ చేసినట్లు గుర్తించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వాహనాన్ని గుర్తిస్తే కోటగిరి ఎస్సై సెల్ నంబర్ కు .8712659878 సమాచారం ఇవ్వాలన్నారు.

# సంపత్ ది ముమ్మాటికీ పోలీసుల అత్య

### బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జబ్బార్

కామారెడ్డి, మార్చి 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పోలీసుల కస్టడీకి తీసుకునే ముందు సంపత్ కుటుంబాన్ని సమాచారం ఎందుకు ఇవ్వలేదు.బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జబ్బర్ .ఈ సందర్భంగా ఆయన ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు ఆయన మాట్లాడుతూ పోలీసులు విచారణ నిమిత్తం తీసుకెళ్లి థర్డ్ డిగ్రీ ఉపయోగించి లాక్ అప్డేట్ అయ్యే విధంగా చిత్రీకరించాలని ఆ తర్వాత గుండె నొప్పితో చనిపోయి ఉంటాడని చెప్పడం సిగ్గుచేటన్నారు సినిమా నటుడికి, రాజకీయ నాయకులకు ఒక న్యాయం, రాజకీయ, ఆర్థిక సామాజిక పలుకుబడి లేని సాదారణ బిసి (ఎ) వడ్డెర కులానికి చెందిన యువకుడు అలకుంట సంపత్ సంపత్ కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనాలకు సిద్ధమవుతామని తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి ప్రకటన విడుదల చేశారు ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ జగిత్యాల జిల్లాలో నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసుల కస్టడీలో మృతికి కారణమైన పోలీసులపై హత్యా నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ ( రాష్ట్రా కమిటీ సభ్యులు జబ్బర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ

పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ గల్ఫ్ దేశాలకు మ్యాన్ పవర్ సప్లై లైసెన్స్ తో కొంత మంది వ్యక్తులకు గల్ఫ్ దేశాలకు పంపారని వారికి గల్ఫ్ లో సరైన ఉపాధి అవకాశాలు కల్పించలేదని సంపత్ పై నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేస్తే సంపత్ ను అరెస్టు చేసి రిమాండ్ చేసిన పోలీసులు



మళ్లీ కోర్టు ద్వారా కస్టడీకి తిసుకోని తీవ్రంగా మానసిక, భౌతికంగా హింసించడం వల్లే సంపత్ మృతి చెందారని బంధువులు చెస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత పోలీస్ అధికారులను డిస్మిస్ చేసి హత్య నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని పోలిసుల సంపత్ ను కస్టడీకి అడిగినప్పుడు

సంపత్ కుటుంబ సభ్యులకు గాని ఆయన న్యాయవాదిగాని ఎందుకు సమాచారం ఇవ్వాలనేదని దండి వెంకట్ ప్రశ్నించారు.

చట్టాన్ని ధిక్కరించిన నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి, సంపత్ కుటుంబ సభ్యులకు యాబై లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంపత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# గంభీరావుపేటలో కెసిఆర్ కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దగ్ధం





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 16

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రములోని తెలంగాణ స్తూపం ముందు బిఆర్ఎస్ డౌన్ డౌన్ అంటూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ మంత్రి కెటిఆర్ ఎమ్మెల్యే జగధీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా,అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదు దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళితులను మోసం చేశారు ఇలా అనేక రకాలుగా దళితులను ఎన్నో రకాలుగా మోసం చేశారు ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ఈ రోజు గంభీరావుపేట మండల కేంద్రములోనీ అమరవీరుల స్తూపం వద్ద కెసిఆర్ కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల బిఆర్ఎస్ వైఖరిని ఖండించారు.

ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు



జిల్లా ఉపాధ్యక్షులు కొమిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామంచెంద్రారెడ్డి, సోషల్ మీడియా (గౌరి) శంకర్, ప్రసాద్ రావు పార్టీ సీనియర్ నాయకులు భూమరాజం పర్శరాములు నాగరాజు గౌడ్, సురేష్ ,రాజులు రాజశేఖర్, రాఘవేంద్ర రెడ్డి, నర్సింహులు, లచ్చయ్య, మహేందర్, నాంపల్లి ,ప్రవీణ్ కుమార్ ,యండి యదుల్లా, లక్ష్మణ్, యండి అజాం, మల్లయ్య, భాలయ్య రాజు గౌడ్, అంజిరెడ్డి, రాజిరెడ్డి, ప్రభాకర్, మరియు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ఆవరణలో షెడ్ ఎక్సటెన్షన్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 16 ( తెలంగాణ పత్రిక )

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఇటీవల నూతనంగా మంజూరైన షెడ్ ఎక్సటెన్షన్ ను కాలనీ వాసులతో కలిసి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ కాలనీవాసులకు అభివృద్ధి రిత్యా ఎలాంటి అవసరాలు ఉన్నా తప్పకుండా కృషి చేస్తానని అన్నారు.అనంతరం కాలనీ యొక్క సంక్షేమ సంఘం ముఖ్య అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి కోటిరెడ్డి, కోశాధికారి జి. రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శులు బి ఎస్ ఆర్ మూర్తి, ప్రచార కార్యదర్శి బి. శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, కార్యవర్గసభ్యులు మరియు స్థానిక నాయకులు కామేశ్వర రావు, రాజేశ్వర రావు, బట్టు సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, పూస రమేష్, నవీన్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మధుర నగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నేతల దిష్టి బొమ్మ దహనం

గంగాధర , మార్చి16 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండల కేంద్రంలో మధుర నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్, జగదీష్ రెడ్డిల మాటలన్నీ అహంకరపూరితమైనవి దళిత బిడ్డ అయిన స్పీకర్ ను అవమాన పరిచేలా మాట్లాలాడటం సరికాదని వెంటనే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల యజ్ఞేష్, నియోజకవర్గ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్



నేతలు పాల్గొనడం జరిగింది.

## ట్రాన్స్ఫార్మర్ల కాయిల్స్ చోరీ



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 16:

మండలంలోని కొత్తపల్లి శివారులో గల ట్రాన్స్ఫారం నుండీ కాపర్ కాయిల్స్ ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు సంబంధిత రైతులు తెలిపారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లి శివారులోని వ్యవసాయ క్షేత్రంలో దుండగులు ట్రాన్స్ఫారంనీ కింద కిందపడేసి అందులోంచి కాపర్ కాయిల్స్ లను దొంగిలించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్న - మేడ్చల్ జిల్లా టి పి సి సి అధికార ప్రతినిధి వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 16 ( తెలంగాణ పత్రిక )

కమల హాస్పిటల్ పిర్జాదిగూడ వారి సహాయ సహకారాలతో గాయత్రి నగర్ ఫేస్ 1 కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఇంచార్జ్ టి పి సి సి అధికార ప్రతినిధివజ్రేష్ యాదవ్ కాలనీ కంటెస్టెంట్ కార్పొరేటర్ హరినాథ్ రెడ్డి, కార్పొరేటర్ లతరామచంద్రారెడ్డి, సత్యం రెడ్డి పాల్గొన్నారు. జనరల్ ఫిజీషియన్ ,గైనకాలజిస్ట్ పల్మనాలజీ, ఆర్థోపెడిక్ ,ఫిజియోథెరపీ మరియు ఉచిత పరీక్షలు బీపీ షుగర్ కంటి వైద్య పరీక్షలు చేశారు సుమారు 250 పేషంట్ లు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలోమార్కెటింగ్ మేనేజర్ నవీన్ కుమార్ ,ఉపేందర్ కాలనీ ప్రెసిడెంట్ లింగరాజు ,జనరల్ సెక్రటరీ మధు యాదవ్ ,వైస్ ప్రెసిడెంట్ జవహర్ సింగ్,పద్మావతి ,జహంగీర్ ,సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, సందీప్ ,భాస్కరరావు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం జనరల్ సెక్రెటరీగా దూడ రాజు



రంగారెడ్డి మార్చ్ 16 (తెలంగాణ పత్రిక):-రంగారెడ్డి జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టానికి జనరల్ సెక్రెటరీగా దూడ రాజు రెండోసారి నియమింప పడ్డట్టు అధ్యక్షులు గజ్జి శ్యాంప్రసాద్ రావు,ఉపాధ్యక్షులు చలమల సుధాకర్,మ్యాడం గోవర్ధన్ లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా దూడ రాజు మాట్లాడుతూ తనను నమ్మి రెండవసారి రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ గా అవకాశం ఇచ్చిన ఆర్ టి ఐ ప్రెసిడెంట్ కి,వైస్ ప్రెసిడెంట్ కి ఆర్టిఐ రక్షణ చట్టం బృంద మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.ప్రతిక్షణం సమాచార హక్కు రక్షణ చట్టానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను అని అన్నారు.మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ఆర్టిఐ ని ఇంకా బలోపేతానికి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాన్నన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన కొమ్మిడి రాకేష్ రెడ్డి..



వీణవంక, తెలంగాణ పత్రిక ప్రతినిధి, మార్చి 16.

వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,టిపిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి సల్ప అనారోగ్యానికి గురి కాగా, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆదివారం హనుమకొండలో వారిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ డైరెక్టర్ సతీష్,మాజీ మండల అధ్యక్షుడు నల్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, గుడ్ లైఫ్ శ్రీధర్ రెడ్డి, సతీష్ కుమార్, పల్లెర్ల కిరణ్, గణేష్ రెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### ఉప్పల్ నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 16 ( తెలంగాణ పత్రిక ) అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల అసభ్యకరంగా, దురుసుగా ప్రవర్తించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పలువురు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.స్పీకర్ ని అగౌరపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అహంకార పూర్తిగా వ్యవహరించిన జగదీశ్వర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పట్లా ఎమ్మెల్యే వ్యవహరించిన తీరును నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు లో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మల దహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి,సీత రాం రెడ్డి,రాఘవ రెడ్డి అల్లూరయ్య ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,పెద్ది నాగరాజ్ ,పెద్ది శ్రీనివాస్ పోచయ్య గౌడ్ ,నాగ శేషు బాషా సుంకు శ్రీకాంత్ రెడ్డి ,భూపాల్ రెడ్డి నాగిళ్ల బల్ రెడ్డి ,ప్రభు గౌడ్ ,మల్ల రెడ్డి ,లింగస్వామి ,నాగరాజ్ ,అనిల్ ,శ్రీకాంత్ ,సాహెబ్ ,శ్రీనివాస్ రెడ్డి ,హీరాలాల్ నాయక్ భవాని ,భాగ్యలక్ష్మి ,రాణి ,సునీత ,శ్రీహరి ,సత్యనారాయణ ,షాబుద్దీన్ ,ప్రశాంత్ ,మామిడి శ్రీను సుబయ్య నాగేశ్వర్ రెడ్డి రామలింగం నర్సిములు సింగం కిరణ్ సందీప్ చరణ్ సాకేత్ ,సంధ్య పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీ పేరుతో పేదల భూములు తీసుకోవడం అన్యాయం

### -మొండిగౌరెల్లి మాజీ సర్పంచ్ బండిమీది కృష్ణ
### -రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి



యాచారం మార్చ్ 16 (తెలంగాణ పత్రిక):-ఫ్యూచర్ సిటీ పేరుతో పేదల భూములు తీసుకోవడం అన్యాయం అని మొండిగౌరెల్లి తాజా మాజీ సర్పంచ్ బండిమీది కృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాచారం మండల పరిధిలో మొండిగౌరెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 19,68,127 లలో ఎక్కువ మంది దళిత రైతులే ఉన్నారని అన్నారు.దాదాపు ఈ సర్వే నెంబర్లలో 821 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్కు కోసం ప్రభుత్వం భూసేకరణ చేయాలని కోరినట్లు వార్తలు వచ్చాయి,కానీ ఈ భూముల్లో దళితులు తరతరాల నుంచి వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని అన్నారు.అలాంటి పేద రైతుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కంపెనీల పేరుతో తీసుకోవడం తీవ్రంగా ఖండించారు.తక్షణమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మొండి గౌరెల్లిలో భూసేకరణను వెంటనే ఆపాలని డిమాండ్ చేయడం జరిగింది.ప్రాణాలను అడ్డుపెట్టయినా సరే భూములు మాత్రం ఇచ్చేది లేదని ప్రభుత్వానికి తేల్చి చెప్పారు.భూముల కోసం ఎవరు వచ్చినా,తరిమి కొట్టడం జరుగుతుందని గ్రామంలో ఉన్నటువంటి గ్రామ ప్రజలను,పార్టీలకు అతీతంగా నాయకులను కూడగట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సమంజసం కాదు

### -ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు విషం శెట్టి సంతోష్ గుప్తా



యాచారం మార్చ్ 16 (తెలంగాణ పత్రిక):-ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగానికి గుర్తుగా ఏర్పాటుచేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు చేసి చరిత్రను మార్చవద్దని ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు విషం శెట్టి సంతోష్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో రాష్ట్రానికో చెందిన వారు కాదని ఆయన దేశం గర్వించదగ్గ నాయకుడు అని అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గాంధీజీ ప్రశంసలు అందుకున్నారని కొనియాడారు.అలాంటి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం తెలుగు యూనివర్సిటీకి ఆ పేరు పెట్టారని,ఇప్పుడు దాన్ని మార్చడం తగదన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు చేయవద్దని ఈ సందర్భంగా విషం శెట్టి సంతోష్ గుప్తా సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 16 ( తెలంగాణ పత్రిక) ఆదివారం దళిత సంఘాల జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ గా కరాటే శ్రీరామ్ ఎన్నికవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన జేఏసీ నాయకులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ నాయకులు నల్ల రాధాకృష్ణ ,బి ఆర్ టీ యూ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, పొరపాక అంజి కొమ్మ గళ్ళ వెంకటేష్ దాసరి కర్ణ సంతోష్ మహేష్ అశోక్ కుమార్ సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి బేషరుతుగా క్షమాపణలు చెప్పాలి

### -మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్



తుర్కయంజాల్ మున్సిపాలిటీ మార్చ్ 16 (తెలంగాణ పత్రిక):-బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి బేషరుతుగా క్షమాపణలు చెప్పాలి అని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ అన్నారు.టిపిసిసి పిలుపు మేరకు గురువారం రోజున శాసన సభాదిపతి గడ్డం ప్రసాద్ రావు పై అనుచిత వాక్యలు చేసి వ్యక్తిగతంగా అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ ను అన్ని పట్టణ కేంద్రాలల్లో దహనం చేయాలనీ పిలుపు మేరకు ఆదివారం రోజున తుర్కయంజాల్ కూడలిలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ శాసన సభ కు వెన్నుముక్క అయినట్టువంటి శాసన సభాదిపతి గడ్డం ప్రసాద్ రావు పై చేసిన అనుచిత వాక్యలు బిఆరెస్ నాయకుల హహంకారానికి నిదర్శనం అని అన్నారు.అలాగే దళితజాతిని కూడా అవమానిచ్చినట్టని దళితులు అంటే బిఆరెస్ పార్టీ కి ఎప్పుడు చిన్నచూపేనని స్పీకర్ గడ్డం ప్రసాద్ రావుని అవమానించిన జగదీశ్వర్ రెడ్డి కి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు దెగ్గలోనే ఉన్నాయని ఆమె అన్నారు.స్పీకర్ ప్రసాద్ రావు కి,దళిత జాతికి జగదీశ్వర్ రెడ్డి బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.లేని యెడల తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో టిపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వంటల పోటీలలో సత్తా చాటిన దివ్య సారికకు అభివందనలు

### కాంటేస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 16 ( తెలంగాణ పత్రిక ) డిల్లీలో మార్చ్ నెల 4 నుండి 8 వరకు నిర్వహించిన కూలినరీ వంటల పోటీలలో 4 బంగారు 3 కాంస్య పతకాలు సాధించిన మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్ వార్డుకు చెందిన దివ్య సారికను సత్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటేస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దివ్య సారిక లాంటి మహిళలు ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనేలా జాతీయ అంతర్జాతీయ వేదికలపై తమ నైపుణ్యాలను చాటుతూ ముందుకు వెళ్తున్న మహిళా మణుల వల్ల దేశం పురోగమనం వైపునకు వెళ్తుంది.140 కోట్ల జనాభాకు అనునిత్యం కావల్సిన ఆహార ఉత్పత్తుల వినియోగం పరిశ్రమలో పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించబోతున్నది.సారిక భవిష్యత్ లో తన నైపుణ్యాలకు మెరుగుపెడుతూ సొంతంగా వ్యాపారం చేయడంలో కావల్సిన పెట్టుబడి సహాయం కొరకు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అండగా ఉంటాను ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ వార్డు కౌన్సిలర్ లావణ్య హన్మంత్ రెడ్డి,బిజెపి మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ముదిరాజ్,అనిల్ రెడ్డి,బండి విష్ణు గౌడ్,సత్యనారయణ రెడ్డి,బాబుల్ రెడ్డి, మల్లారెడ్డి, నరేష్,వంశిధర్ రెడ్డి,అనిల్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచుల వివాహానికి బండలేమూర్ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ ఆర్థిక సహాయం





మంచాల మార్చ్ 16 (తెలంగాణ పత్రిక):-మంచాల మండలం బండలేమూర్ గ్రామానికి చెందిన వర్త్య దూద బూరి దంపతుల కుమార్తె వర్త్య ఉష వివాహానికి,అలాగే సఫావట్ శంకర్ లలిత దంపతుల కుమార్తె సభావాట్ మమత వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ ఆర్థిక సహాయం చేయడం జరిగింది.వారిరువురి ఆడపడుచుల వివాహానికి మాజీ బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ 20,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.మా ఆడపడుచుల వివాహానికి ఒక అన్నగా అండగా ఉండి మాకు ఆర్థిక సహాయం చేసినందుకు ఆ భగవంతుడు ఎల్లవేళలా మీకు తోడుగా ఉండాలని కోరుకుంటున్నాము అని ఆ కుటుంబ సభ్యులు మంగ శ్రీనివాస్ కి చెప్పడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎక్స్ వార్డు నెంబర్ జనార్ధన్,మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్,ఇబ్రహీంపట్నం జనసేన ఇన్చార్జ్ సపవట్ చందు,కాంగ్రెస్ యువ నాయకులు సపవట్ రాజు,సపవాట్ బాలు,రామావత్ అంతిరాం,కాంగ్రెస్ నాయకులు వర్త్య బాలరాజ్,పాతులోత్ బిచ్య నాయక్,కాంగ్రెస్ యువ నాయకుడు సపవట్ కోటి,కాంగ్రెస్ నాయకులు వర్త్య రాజు,సపవట్ పద్మ్య తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన వేములవాడ బిజెపి శ్రేణులు





వేములవాడ,మార్చి,16, తెలంగాణ పత్రిక.

వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విచ్చేస్తున్న సందర్భంగా వేములవాడ పట్టణ అధ్యక్షుడు రా పెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తో కలిసి బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనానికి హాజరవుతున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో గెలిపే లక్ష్యముగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మాజీ ఎంపీపీ బండ మల్లేశం, గోపి బాలరాజ్, రాజ్ కుమార్, వివేక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా కు కేసీఆర్ యే శ్రీ రామరక్ష

### సుంకె సమక్షంలో బిఆర్ఎస్ చేరిన మరియు కాంగ్రెస్ యూత్ నాయకులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,మార్చి16)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన, 50 మంది కాంగ్రెస్,యూత్ నాయకులు ఆదివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం సుంకె రవిశంకర్, మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్, నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పని చేసారని తెలిపారు. అబద్దాల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూట గట్టుకుందని అన్నారు. తెలంగాణా కు కేసీఆర్, యే శ్రీరామ రక్ష అని ప్రతి ఒక్కరు నమ్ముతున్నారు.

కనుక రానున్న రోజుల్లో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య, మాజీ మండల కో-ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆజ్మా, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బూరుగుల నందయ్య, యూత్ అధ్యక్షులు కట్ట గోవర్ధన్, బిసి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి, సోషల్ మీడియా కన్వీనర్ లు కమల్ గౌడ్, మ్యాకల మహేష్, గ్రామ శాఖా అధ్యక్షులు రాజారామ్, పెంతల శివ, నల్లాల చరణ్, సండే సారం రమేష్, కొండ వెంకట సాయి గౌడ్, మేడిద వేణు, బూరుగుల మహేందర్, సండే సారం వినయ్, కొండ కర్ణాకర్ గౌడ్, నల్లాల అక్షయ్, దీపక్, నవీన్, శ్రీను, వెంకట్, ఇంకా తదితరులు గ్రామంలోని యువకులు పెద్దలు పెద్ద ఎత్తున బిఅర్ఎస్ పార్టీలో కలవడం జరిగింది.

# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 16) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ,జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# మీకు రాజ్యాంగం అంటే విలువలేదు,గవర్నర్ అంటే గౌరవం లేదు

-రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహా రెడ్డి
-ప్రజలు పక్కనబెట్టిన పద్ధతుల్లో మార్పు రాకుంటే ఎలా
-దొర అహంకారాల పోకడలకు నిదర్శనం ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి వాఖ్యలు
-వ్యతిరేకించాల్సిన కేటీఆర్,హరీష్ లు సమర్ధించడంలో అర్ధం ఎంటి
-కేటిఆర్,జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి,నిరసన తెలిపిన కాంగ్రెస్ నేతలు



రంగారెడ్డి మార్చ్ 16 (తెలంగాణ పత్రిక):–అసెంబ్లీలో స్పీకర్ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వాఖ్యలను సమర్ధిస్తున్న కేటిఆర్,హరీష్ రావు ఆంతర్యంలో దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి మండిపడ్డారు.ఆదివారం టీపీసీసీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మీర్పేట్ జంక్షన్ వద్ద కేటిఆర్,జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.అనంతరం చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు.ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్,కేటిఆర్,హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు.రాజ్యంగా బద్దమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు.మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారు,ఉద్యమకారులను,రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని,మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అసెంబ్లీలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధన మీరు సమర్ధిస్తారా అని ప్రశ్నించారు.కెసిఆర్,కేటిఆర్ లకి మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు.జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తే కేటిఆర్,హరీష్





రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల వెంకటేష్,జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్,మాజీ ఎంపిటిసి నిమ్మల వెంకటేష్ గౌడ్,మహిళా నాయకురాలు గంగమ్మ,మహిళా అధ్యక్షురాలు పద్మ,మహిళా స్టేట్ సెక్రెటరీ సుగుణ,మాజీ కార్పొరేటర్ శ్రీశైలం,కాంటెస్టడ్ కార్పొరేటర్లు పరుశు రాం,శేఖర్ రెడ్డి,బిచ్చయ్య నాయక్,మాజీ కార్పొరేటర్ బాలమణి,మాజీ సర్పంచ్ పాండు గౌడ్,కంటెస్టెడ్ కార్పొరేటర్ అరుణ,సురేందర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ ఐతరాజు భాస్కర్,సిద్దేశ్వర చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 16)
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి, నర్సింగాపూర్, కొత్తపేట, ఒద్యారం, 2000 సం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ రోజు నర్సింగాపూర్ స్కూల్ లో కలిసి వాళ్ళ స్కూల్ రోజులు గుర్తు చేసుకొని ఇప్పుడు ఏం చేస్తున్నారు అని ఒక్కరిని ఒక్కరు అడిగి తెలుసుకొని స్కూల్ రోజులు గుర్తు చేసుకుంటూ సంతోషం య్యక్తం చేసుకున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేత



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మర్చి 16:– సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కరిపే విలాస్ చిన్నాన్న కరిపే శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా బీజేపీ నేత సత్యనారాయణ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు వీరి వెంటా నాయకులు రాజా రెడ్డి తదితరులు ఉన్నారు.

# వన్ నేషన్ , వన్ ఎలక్షన్( జమిలి ఎన్నికల) తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు...

**లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రజా ధనం ఆదా...**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 16:
వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులు తగ్గుతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం ఆదివారం రోజున కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో ప్రోగ్రాం కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత



కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయింది అన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉందన్నారు.కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రోగ్రాం కన్వీనర్ సాయిని మల్లేశం ,కో కన్వీనర్ మాడ వెంకటరెడ్డి , మాజీ మేయర్ శంకర్, సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే సహించేది లేదు -జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 16:– నిర్మల్ పట్టణ పరిధిలో ఉన్న రిసార్ట్స్, లాడ్జీలు, హెూటల్స్, దాబాలను జిల్లా పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కలిసి ఈరోజు తనిఖీ చేస్తూ లాడ్జి నిర్వాహకులకు వచ్చిపోయే అతిథులకు సంబంధించి వారి ఆధార్ కార్డులో ఉన్న వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని మీ మీ లాడ్జీలకు సంబంధించిన లగ్జరీ బుక్స్ లో ప్రతిదీ క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా లాడ్జి యజమానులకు పనిచేసే సిబ్బందికి లాడ్జిల్లలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తో పాటు నిబంధనలను అతిక్రమించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎవర్ని ఉపేక్షించడం ఉండదని వారికి తెలియజేశారు.

# బిజెపి విధానాలను తిప్పి కొట్టండి.

**జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి.**

**సిరిసిల్లలో బైక్ ర్యాలీ..**

రాజన్న సిరిసిల్ల బ్యూరో. మార్చ్ 16. (తెలంగాణ పత్రిక).
ఎండిన పంటలకు నష్టపరిహారం ఎకరాకు50వేలు చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డులోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం నుంచి నెహ్రూ నగర్ వరకు పారి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విస్తృత సాయి సమావేశంలో జాన్ వెస్లీ మాట్లాడుతూ దక్షిణాది పార్లమెంటు సీట్లు తగ్గించడానికి బిజెపి ఉద్దేశపూర్వకంగానే ప్రయత్నిస్తుందని ఆ చర్యలను సిపిఎం ఉపేక్షించబోమని సీఎం రేవంత్ రెడ్డి అన్ని పార్టీలతో తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి బిజెపి విధానాలపై రాష్ట్రం తరఫున ఒత్తిడి తేవాలనిసీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అధ్యక్షతన జరిగింది. సిరిసిల్లలో లక్షలాది మంది కార్మికులు నివసిస్తున్నారని వారికి వైద్యం నిమిత్తం ఏర్పాటు చేస్తామన్న ఈఎస్ఐ హాస్పిటల్ కు మోక్షం ఎప్పుడో ఈరోజే సిరిసిల్లకు వచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ బదులివ్వాలని డిమాండ్ అన్నారు.మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప ప్రజల కష్టాలు ఆయనకు పట్టవన్నారు ఎంపీగా గెలిచినప్పటినుండి సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి నయా పైసా ఖర్చు పెట్టలేదన్నారు ప్రజలు బండి సంజయ్ ని నిలదీయలన్నారు
కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ప్రజలకు అమలు చేస్తానన్న హామీలు అమలు జరిగేలా ఈ బడ్జెట్ లో కేటాయింపులు చేయాలన్నారు.రైతు రుణమాఫీ ఇంకా 10వేల కోట్లు ఇవ్వలేదన్నారు రైతుభరోసా ఎక్కడ అమలు కావడం లేదన్నారు ,వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇవ్వలేదన్నారు మహిళలకు 2500 లు దళితులకు 12లక్షల రూ. ల అభయహస్తం అమలు కాలేదన్నారు .2లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోవలన్నారు పెన్షన్ల పెంపు ఊసే లేదన్నారు
రాష్ట్రంలో 30లక్షల కుటుంబాలకు ఇల్లు లేవన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఈ బడ్జెట్ లో పరిష్కారం చూపేలా ఉండాలన్నారు ఎస్సీ ,ఎస్టీలకు జనాభా ప్రతిపాదికన కేటాయింపులు చేస్తున్నారు కేటాయింపులు కాగితాలకే పరిమితమవుతు ఖర్చు పెట్టడం లేదన్నారు



బీసీ.మైనారిటీ లకు ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదన్నారు ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత పెరుగుతుందన్నారు హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్‌కు గత బి.ఆర్ ఎస్ కు పట్టిన గతి పడుతుందన్నారు కేంద్రం బడ్జెట్ లో తెలంగాణకు బీజేపీ అన్యాయం చేసిందన్నారు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాలేదన్నారుబయ్యారం ఉక్కు ఊసే లేదన్నారు తెలంగాణా వాటా రాష్ట్రానికి వచ్చేలా ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నామన్నారు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒక్క రూపాయి అభివృద్ధికి.కేటాయించలేదన్నారు ఇద్దరు మంత్రులు, 8ఎంపీలు ఉండి ఎందుకు అని ప్రశ్నించారు దక్షనాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు తగ్గించే కుట్రలను తిప్పికొట్టాలన్నారు ఉత్తరాది రాష్ట్రాలకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం సీట్లు పెంచే విధంగా వ్యవహరిస్తోందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేయాలని చూస్తోందన్నారు ప్రభుత్వ రంగం లేకుంటే రిజర్వేషన్లు ఉండవన్నారుఅంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. మనువాదాన్ని పెంచి పోషించేలా బీజేపీ వ్యవహారశైలి ఉంది.కులగణకు బీజేపీ వ్యతిరేకంగా ఉందన్నారు బీసీ కులగణకు బీజేపీ ఎందుకు అడ్డుపడుతొందన్నారు మార్చి నెలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి ఉద్యమాలు చేపడుతామని చెప్పారు. గ్రామపంచాయతీ కార్మికులు ఆరు నెలలుగ పెండింగ్ వేతనాల కూడా అందకపోవటంతో నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పవర్లూమ్ కార్మికుల కోసం వర్కర్ టు ఓనర్ పథకానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని టెక్స్టైల్ పార్కులో మూతబడిన పవర్ లూమ్ లను తక్షణమే తెరిపించి కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ 400ల ఎకరాల భూములు అమ్మాలని రాష్ట్ర సర్కారు చూస్తోందన్నారు ప్రభుత్వ యూనివర్సిటీలో పోస్టులు భర్తీ చేయాలన్నారు విద్యాప్రమానాలు పెంచాలన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో 99శాతం పేద విద్యార్థులు చదువుతున్నారన్నారు వాటికి సరైన కేటాయింపులు లేవన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలి..15 శాతం నిధులు కేటాయించాలన్నారు రాష్ట్రంలో విద్య,వైద్యం పూర్తిగా ఉచితంగా ఇవ్వాలన్నారు కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లలో ఈ రెండు రంగాలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు తెలంగాణ లో 30వేల కోట్లు విద్యా,వైద్య రంగంలో దోపిడీ జరుగుతుందన్నారు దళిత,గిరిజన,బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయన్నారు
ఈనెలాఖరు వరకు ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం...సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తామని చెప్పారు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయని ఎమ్మెల్యే ఎంపీలు గడ్డి పీకుతున్నారా అని ప్రశ్నించారు రైతుల ప్రయోజనాలను కాపాడుతామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు రైతు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి జవ్వాజి విమల కోడం రమణ మల్లారపు అరుణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నరసయ్య ఎర్రవల్లి నాగరాజు ముక్తి కాంత అశోక్ ,అన్నల్ దాస్ గణేష్ ,మల్లారపు ప్రశాంత్ ఎలిగేటి రాజశేఖర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు గాంతుల మహేష్ రామంచ అశోక్ గుండె కళ్యాణ్ పార్టీ సీనియర్ నాయకులు రాజమల్లు రాపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 16:
సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లి వైపు విద్యార్థులతో వెళుతున్న ఆటో రోడ్డుపై నిలిపి ఉన్న ఓ లారీని ఢీకొన్న సంఘటనలో సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వల్పంగా గాయపడగా ఆదివారం కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి మరియు ఆదిత్య హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా కిషోర్, ఆదిత్య లను.. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి పరామర్శించారు.. ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు..

# ఎందులో లేదయ్య వనిత..!! ఏమిటో సాధించని ఆ ఘనత

## గ్రూప్ 1 ఫలితాల్లో సత్తాచాటిన గాంధారి జ్యోత్స్నకు ఘన సన్మానం



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 16:- వరుసగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విశ్వకర్మ గాంధారి జ్యోత్స్న కు ఘన సన్మానం. నిర్మల్ జిల్లా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూనెల శ్రీనివాస్ ఆచార్య, అమ్ముల సాగర్ జిల్లా కేంద్రంలో గల జ్యోత్స్న నివాసంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల వెలుపడ్డ పరీక్ష ఫలితాల్లో పాలిటెక్నిక్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన జ్యోత్స్న మొదటి ఉద్యోగం వ్యవసాయ శాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా ఉద్యోగం సాధించి రెండవ ఉద్యోగం పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూనే మూడో ఉద్యోగం గ్రూప్ 4 పరీక్ష ఫలితాల్లో బెటాలియన్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించి, విధులు నిర్వహిస్తూనే లెక్చరర్ గా ఉద్యోగం సాధించడం. మరియు గ్రూప్ 1 ఫలితాల్లో కూడా అర్హత సాధించి ఉద్యోగ పోటీలో ఉండడం కూడా గమనార్హం. ఎందరో యువతకు ఆదర్శంగా నిలిచి. కృషి పట్టుదల నిరంతర సాధన ఉంటే లక్ష్యం మార్గంచేరుకోవచ్చని నిరూపించారు. మరియు తల్లిదండ్రులు ఛాయాదేవి రాజన్న, భర్త ప్రభాకర్ ప్రోత్సాహం తో ఉద్యోగాలు సాధించినట్లు జ్యోత్స్న తెలిపారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులకు భారంగా కాకుండా బాధ్యతగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని యువతకు కోరారు.

# దేశం గర్వపడేలా క్రీడల్లో రాణించాలి...

## క్రీడాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ మార్చి 16 (తెలంగాణ పత్రిక)
దేశం మొత్తం గర్వించేలా క్రీడల్లో రాణించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హుజురాబాద్ లోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో ప్రారంభమైన జిల్లా స్థాయి హాకీ పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. క్రీడాకారులు క్రీడలను ఆడడం వల్ల పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. శారీరక ఉల్లాసం తో పాటు మానసికంగా కూడా చాలా దృఢంగా తయారవుతారని అన్నారు. క్రీడలు, క్రీడాకారులు అంటే తనకెంతో ఇష్టమని, గతంలో తాను కూడా ఇండియా టీంలో క్రికెట్ ఆడానని గుర్తు చేశారు.
హుజురాబాద్ లో హాకీ ఆడి చాలామంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయిలో కూడా రాణించారని గుర్తు చేశారు. అలాగే హాకీలో దేశం తరఫున ఆడి హుజురాబాద్ కు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందులో భాగంగా హుజురాబాద్లో కూడా మంచి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినప్పుడు 10 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేశారని అన్నారు. హుజురాబాద్ లో ఒక అద్భుతమైన స్టేడియం నిర్మించాలనుకుని మొదలయ్యే సమయానికి ఎన్నికలు వచ్చాయని అన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారగానే కాంగ్రెస్ ప్రభుత్వం హుజురాబాద్ స్టేడియాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దాల్సింది ఉండగా స్టేడియం కోసం వచ్చిన నిధులను ఆపి ఇక్కడి క్రీడాకారులను అవమానపరిచిందన్నారు. వెంటనే హుజురాబాద్ స్టేడియం కోసం గతంలో కేటాయించిన 10 కోట్ల నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి క్రీడాకారులపై ప్రేమ ఉంటే వెంటనే 10 కోట్ల నిధులతో స్టేడియాన్ని నిర్మించి క్రీడలను ప్రోత్సహించాలన్నారు.
ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ సింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ప్రణవ్, మున్సిపల్ కౌన్సిలర్ల , మరియు,టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అభయాంజనేయ ఆలయంలో వైభవంగా సాగిన వార్షిక బ్రహ్మోత్సవాలు..

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..

వీణవంక, తెలంగాణ పత్రిక ప్రతినిధి,మార్చి 16.
వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ దేవాలయంలో ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సుదర్శన సహిత, నరసింహ హెూమం, హెూమాధి కార్యక్రమాలను, ఆలయ ప్రధాన అర్చకుడు నరసింహచారులు, శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో గోత్రాది నామాలతో, హెూమాది, పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం భక్తులు నైవేద్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై, వేద పండితులు అభయంంజనేయ స్వామికి అభిషేకం, అర్చన, బ్రాహ్మణ ఆశీర్వాదాన్ని అందజేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కామెడీ శ్రీనివాసరెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.
అలాగే మామిడాల పల్లి గ్రామంలో శివాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే హాజరై , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గొరిగె శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు నాంపల్లి కుమారస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ చార్యులు శ్రీధరాచార్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. వీరి వెంట కామిడి శ్రీనివాస్ రెడ్డి, కాంతాల సమ్మిరెడ్డి, పోరెడ్డి తిరుపతి రెడ్డి, చాడ రాజేందర్ రెడ్డి, కామిడి శ్రీకాంత్ రెడ్డి, నలుబాల రాజేష్ , మారముల్ల ప్రభు, జీడి వెంకటస్వామి, కనవేన తిరుపతి, జీడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# గంభీరావుపేట మండల సమస్యలపై హైదరాబాదులో ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష చేస్తా

## గ్రేటర్ హైదరాబాద్ శివసేన అధ్యక్షులు సిరిసిల్ల ఇన్చార్జి గణేష్ గౌటే

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 16
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గంభీరావుపేట డబుల్ రోడ్డు పనుల ప్రారంభం కోసం గంభీరావుపేట మరియు లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి నర్మల కోలమద్ది గ్రామాల మధ్యలో గల బ్రిడ్జి మరియు కొత్త పెల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడి నుండీ శిలాజీ నగర్ వరకు డబల్ రోడ్డు కొరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష చేస్తానని గ్రేటర్ హైదరాబాద్ శివసేన అధ్యక్షులు సిరిసిల్ల ఇన్చార్జి గణేష్ గౌటే తెలియజేశారు మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు గత పది సంవత్సరాలు కాలయాపన చేయడం తప్ప చేసింది ఏమీ లేదని ఎన్నికలు వచ్చినప్పుడు శిలాఫలకం వేసి వెళ్లిపోయాడు ఇప్పుడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడిచిన ఇంతవరకు వేసిన శిలాఫలకాల పనుల కోసం పట్టించుకున్న పాపాన పోలేదు స్థానిక రాజకీయ నాయకులు వీటిపై



కనువిప్పు కలగడం లేదు ఇంత వరకు ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు నిరహదీక్ష లు పాదయాత్రలు చేసిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రాబోయే రోజులో రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ధర్న్ చౌక్ వద్ద నిరాహార దీక్ష చేస్తానని గ్రీటర్ హైదరాబాదు శివసేన అధ్యక్షులు సిరిసిల్ల ఇన్చార్జి గణేష్ గౌటే రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం ఉపాధ్యక్షులు పెద్దూరి పరుశరాములు గౌడ్ కృష్ణకాంతి యాదవ్ శ్రావణ్ కుమార్ విగ్నేష్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఒకే దేశం - ఒకే ఎన్నిక పై నిర్మల్ జిల్లాలో కార్యశాల నిర్వాహణ కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 16:- నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ( ఒకే దేశం - ఒకే ఎన్నిక ) కార్యవాహ నిర్వహణ జిల్లా కన్వీనర్ అచ్యుత్ రావ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశంలో ఒకే ఎన్నిక నిర్వహణ ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చుల మిగులు, నిరంతర అభివృద్ధి వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతీ గ్రామానికి ఒకే దేశం - ఒకే ఎన్నిక అనే అంశాన్ని క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న 2029 లో కేంద్ర ప్రభుత్వం "ఒకే దేశం - ఒకే ఎన్నిక" (వన్ నేషన్ వన్ ఎలక్షన్) ను తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, పడిపెల్లి గంగాధర్, చిన్నారెడ్డి, రవీందర్ రెడ్డి, సతీష్ రావు, శ్రీనివాస్, అశోక్, సాయినాథ్ తో పాటు మండల కన్వీనర్లు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో మరిన్ని క్రీడా టోర్నమెంట్ లు జరగాలి.

- క్రీడల వల్ల మానసిక ఉల్లాసం...
- క్రీడల్లో ప్రతిభ గల గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నాము.
- హాకీ టోర్నమెంట్ లో పాల్గొని ప్రారంభించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్..



హుజురాబాద్ మార్చి 16 (తెలంగాణ పత్రిక)
క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని హుజురాబాద్ వేదికగా హాకీ టోర్నమెంట్ జరగడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోకి కూడా హాకీ పట్ల అవగాహన పెరుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం నాడు హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో నిర్వహించిన హాకీ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు.అనంతరం ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారులతో కరచాలనం చేసి గొప్పగా రాణించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో ఉపయోగపడతాయని అన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యాశాల నిర్వహించడం జరిగింది.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-16
ఈ యొక్క కార్యాశాలకు ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త రావడం జరిగింది.
ఈ సందర్భంగా ధన్పాల్ సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ
- ఒకే దేశం, ఒకే ఎన్నిక అనగా లోకసభ, రాష్ట్ర అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం.
- ఒకే దేశం, ఒకే ఎన్నిక నిర్వహించాలని బీజేపీ 1984 నుండి ప్రోత్సహిస్తోంది.
- బిజెపి పార్టీ 2019, 2024 మేనిఫెస్టోల్లో ఒకే దేశం, ఒకే ఎన్నిక నిర్వహించాలని పెట్టడం జరిగింది.
- మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో హై లెవెల్ కమిటీ వేయడం జరిగింది.
- ఈ యొక్క కమిటీ మొదటి దశ: లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కలిపి నిర్వహించాలని,రెండో దశ: 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సూచించడం జరిగింది.
- దేశ వ్యాప్తంగా ఒకే సారి ఎన్నికలు నిర్వహించడం వలన ఎన్నికల వ్యయాన్ని తగ్గిస్తుంది.
- ఎన్నికల ఖర్చులలో అవినీతిని తగ్గిస్తుంది
- 2024 లోక్సభ ఎన్నికల అంచనా వ్యయం: ?1.35 లక్ష కోట్ల రూపాయలు.
- ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనా చేయడానికి ఎటువంటి ఇబ్బందులూ ఉండవు.
- నిరంతరం ఎన్నికలు నిర్వహించడం వలన దేశంలో సుమారుగా



ఒక కోటి మంది ఉద్యోగులు ఎన్నికల డ్యూటీలో పాల్గొనవలసి వస్తుంది.
- ప్రతి ఎన్నికల్లో జాతీయ నాయకులు, మంత్రులు ప్రచారంలో పాల్గొనడం వల్ల అధిక ఖర్చు అవుతుంది.
- అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహిస్తాయి.
- దేశంలో సుమారుగా 65 పొలిటికల్ పార్టీలు జామిలీ ఎన్నికలలో జరపాలని ఆమోదం తెలపడం జరిగింది.
ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ పోతన్ కార్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, సినియార్ నాయకులు రాంచందర్. నగ్గొల్ల లక్ష్మి నారాయణ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంరేవంత్ కు కేసీఆర్ ఫీవర్ : ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-16
సీఎం రేవంత్ రెడ్డికి కి కేసీఆర్ ఫీవర్ పట్టుకుందని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. ఆదివారం ఆమె నగరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత.హయాంలో రంజాన్ తోఫాలు ఇచ్చామని ప్రస్తుత రేవంత్ సర్కారు వాటిని విస్మరించడం బాధాకరమన్నారు.సీఎంమాటలు పద్ధతిగా లేవు..
సీఎం రేవంత్ రెడ్డి మాటలు పద్ధతిగా లేవని ఎమ్మెల్సీ అన్నారు. రేవంత్ వి గౌరవనీయ స్థానంలో ఉండే వ్యక్తి మాట్లాడే మాటలు కావన్నారు. తెలంగాణలో కేసీఆర్కు ఒక హిస్టరీ ఉందని.. రేవంత్ రెడ్డికి కేసీఆర్ తో అసలు పోలికే లేదన్నారు. గౌరవం, అభిమానం కొంటే వచ్చేది కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణ అంటేగంగాజమున తహజీవ్ అని అభివర్ణించారు. ఇచ్చిన హామీలను పూర్తి చేయని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కార్యక్రమంలో



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాజీ మేయర్ నీతూ కిరణ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఈత వనం

కామారెడ్డి, మార్చి 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని కౌండిన్య గౌడ సంఘం వారికి చెందిన గ్రామ శివారులో గల ఈతవనం లోని 3 వేల ఈత చెట్లు అగ్నిప్రమాదం సంభవించి కాళీ బూడిదయ్యాయి. ఈత వనంలో లేచిన మంటల కారణంగా 3000 ఈత చెట్లు కాలిపోయాయ ని గౌడ సంఘం ప్రతినిధులు స్థానిక ఎస్సై శ్రవంతికి ఫిర్యాదు చేశారు. గౌడ సంఘం ప్రతినిధుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## పలు శుభకార్యాలకు హాజరైన, కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్





వీణవంక, తెలంగాణ పత్రిక ప్రతినిధి, మార్చి 16.
వీణవంక మండలంలో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదివారం పలు శుభ కార్యక్రమాలకు హాజరయ్యారు. నర్సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ యూత్ నాయకులు బోయిని విద్యాసాగర్ కుమార్తెల కర్ణ వేదన కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే అదే గ్రామంలోని కాంగ్రెస్ యూత్ నాయకులు మురారి సోదరి వివాహ వేడుకలలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు సతీష్ గౌడ్,శ్రీపతి రెడ్డి,కాంగ్రెస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ మండలంలోని పెద్దమ్మ తల్లి ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-16
ఆర్మూర్ పట్టణంలోని ముదిరాజ్ సంఘం పెద్దమ్మతల్లి ఆలయ పునః నిర్మాణ శంకుస్థాపన భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం పునఃనిర్మాణ సక్రమంగా జరగాలని అమ్మవారినికోరుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# 23 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు-సిసి రోడ్ల నిర్మాణం

### -ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 16:- భైంసా పట్టణంలో 23 కోట్ల రూపాయలతో ప్రస్తుతం సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలియజేశారు. ఆదివారం భైంసా మండలంలోని కుంసర, కామోల్, మాటేగాం, గ్రామాల్లో 44 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సి.సి రోడ్డు పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దశ లవారీగా గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. పంట పొలాలకు వెళ్లడానికి రోడ్లు ఇబ్బందికరంగా ఉన్నాయని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో బాలాజీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేస్తానన్నారు. కామోల్ గ్రామంలో పోచమ్మ ఆలయ రోడ్డుకు 10 లక్షల రూపాయలు, మాటేగాం లో కొరడి గణపతి ఆలయానికి వెళ్లే రోడ్డు కు 28 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా కుంసర గ్రామంలో సి.సి రోడుకు ఆరు లక్షల రూపాయలు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు శాలువాతో సత్కరించి, స్వాగతించారు. కార్యక్రమంలో ఎంపీపీ అబ్దుల్ రజాక్, భైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, సీనియర్ నాయకులు సోలంకి భీమ్రావు, సొంవ్లీ రమేష్, పండిత్ రావ్ పటేల్ మాజీ వైస్ ఎంపీపీలు గంగాధర్, నర్సారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, మాజీ సర్పంచులు లక్ష్మణరావు, శ్యామ్ రావు పటేల్, మధుసూదన్ రెడ్డి, హైమద్, నాయకులు ప్రతావ్ సింగ్, అశోక్, మహేందర్, సాయి,సత్యనారాయణ, దత్తుపటేల్, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు నెల రోజులపాటు జ్ఞానోదయం కోసమై..

### భీమ్ దీక్ష ను స్వీకరించిన నిర్మల్ బౌద్ధ దమ్మ వారసులు, అంబేద్కర్ వాదులు





నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 16:- నిర్మల్ బుద్ధ విహార్ లో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుడు విగ్రహానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాన్య శ్రీ కాన్సిరాం చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని జరిపారు. మార్చి 15 మాన్య శ్రీ కాన్షిరాం జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14 బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు జరిగే అంబేద్కర్ జ్ఞాన దీక్ష భీమ్ దీక్ష ను స్వీకరించడం జరిగింది. అంబేద్కర్ జ్ఞాన దీక్ష భీమ్ దీక్ష అంటే జ్ఞాన దీక్ష అని ఒక వ్యక్తి తన యొక్క ఇంద్రియాలను నిగ్రహపరచుకొని జ్ఞానాన్ని పెంచుకోవడం కోసం చేసే దీక్ష అంబేద్కర్ జ్ఞాన దీక్ష భీమ్ దీక్ష ఈ దీక్షను స్వీకరించినటువంటి నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ నాయకులు నిర్మల్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సంఘ సభ్యులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు జై భీమ్ లు తెలిపారు. భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర నాయకులు దాడోల్ల క్రాంతి కిరణ్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొంతం మురళీధర్, భుజంగరావు గైక్వాడ్ లు అంబేద్కర్ జ్ఞాన దీక్ష ( భీమ్ దీక్ష ) ను ఇచ్చారు. నిర్మల్ బుద్ధ విహార కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుంటోల్ల వెంకటస్వామి, మధుకర్ మునేశ్వర్, జాడే బీమ్ రావ్, బత్తుల రంజిత్, పిల్లి నాగయ్య, చేపూరి సిద్ధార్థ, ఈనాడు సిద్ధార్థ, ఈరోల పురుషోత్తం, రావుల గంగన్న, ఏలుగు రాజన్న, భగత్ నారాయణ, కల్లూరు సాయన్న, మధుకర్ గాయక్వాడ్, అడిగ బోస్, బొడ్డు నరేష్, రావిన్, దేవుళ్ళ రాజ్, సింగరి జగదీశ్వర్, డాన్ శీను, తదితరులు అంబేద్కర్ జ్ఞాన దీక్ష భీమ్ దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు నెల రోజులపాటు జ్ఞానోదయం పొందుతూ మత్తు పానీయాలకు మాంసాహారాలకు గుట్కాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి అలవాట్లను పెంపొందించుకుంటూ త్రీ చరణ, పంచశీల, అష్టంగా, మార్గాలను పాటిస్తూ ముందుకు సాగుతామని మహనీయులైన ప్రపంచ శాంతి మూర్తి గౌతమ బుద్ధుడు, సత్యశోధకుడు మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్, బహుజన నాయకుడు మాన్యవర్ కాన్షిరాం జీవిత చరిత్ర గ్రంథాలను చదువుతూ ప్రతిరోజు సాయంకాలము నిర్మల్ బుద్ధ విహార్ కు వచ్చి గ్రంథ పఠనం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ సానే, వెలుమల ప్రభాకర్, గడ్డం శ్రీనివాస్, కొంతం వసంత్, డి రాములు, కొంతం ఆడేల్లు, గుండె రావు సాగర్, మునేశ్వర్ అరుణ రాణి, జాడే రేఖ తాయి లు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక నృత్యాలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 16:- బాసర జ్ఞాన సరస్వతి క్షేత్ర విలసిత శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము సరస్వతి స్తూప, కోటి పార్థివ లింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. హైదరాబాద్ శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వారిచేత నిర్వహించిన బాలికల నృత్యాలను అవధాని బోల్లాప్రగడ శశి శర్మ, కంది శంకరయ్య, సంచాలకులు బొందిడి పురుషోత్తం రావు , అష్టావధాన ప్పృచ్ఛకులు, పద్య కవులు డా కోవెల శ్రీనివాస చార్య. బి .వెంకట్, జాధవ్ పుండలిక్ రావు పాటిల్, కడారి దశరథ్ ,గంగుల చిన్నన్న , కొండూరు పోతున్న, బసవరాజు, పీసర శ్రీనివాస్ గౌడ్, ఆశ్రమ నిర్వాహకులు సంధ్య అంబిక నాథ శర్మ దంపతులు తదితరులు అభినందించారు.



షేరాన్పల్లి గ్రామంలో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు హనుమాన్ మందిర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని నా వంతుగా 5116 రూపాయలు ఇవ్వడం జరిగింది



మాయన్మార్ సైబర్ క్రైమ్ బాధితుడు నుంచికేంద్ర ప్రభుత్వం చోరువతో విడుదల అయి వచ్చిన కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల రంగంపేట గ్రామానికి చెందిన మధుకర్ రెడ్డి కరీంనగర్ లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసి ధన్యవాదములు తెలియచేసాడు.

## కోటగిరిలో మాజీ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం.



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 16.
కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు కోటగిరి మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ ఆధ్వర్యంలో స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి దగ్ధం చేశారు. సందర్భంగా మాజీ ఎంపిటిసి కొట్టం మనోహర్ మాట్లాడుతూ.... స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ పార్టీ నుండి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దళిత స్పీకర్ ను చేసినందుకు ప్రసాద్ కుమార్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓర్చుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసినచో బహిరంగ క్షమాపణ చెప్పే వరకు వదలమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి ముఖ్యమంత్రిని చేయలేకపోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అఫ్జల్ ఖాన్ కన్నం సాయిలు సాయిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ నగరంలో 40 డిగ్రీలకు చేరువలో ఎండ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-16
నిజామాబాద్ నగరంలో ఆదివారం మధ్యాహ్నం ఎండ 40 డిగ్రీలకు చేరువ చేరింది. దానికి తోడు వడ గాలులు కూడా వీస్తున్నాయి. దీనితో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. అత్యవసర పనుల మీద బయటకు వచ్చిన ప్రజలు వేడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు. కాగా గత ఏడాది ఇదే రోజు 34 డిగ్రీలుగా ఎండ నమోదైంది.

# భైంసా పట్టణంలో ఆడిటోరియం అవసరం-విద్య, సాంస్కృతిక, ప్రభుత్వ కార్యక్రమాలకు చాలా ఉపయోగం

### దీనిపై ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది వాడేకర్ లక్ష్మణ్ ఆనంధీత ఫౌండేషన్ చైర్మన్ మోటివేషన్ స్పీకర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 16:- నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం జనాభా గణనీయంగా పెరుగుతోంది. పట్టణీకరణ పెరిగిన కొద్దీ ప్రజల సంఖ్య కూడా అధికమవుతోంది. ముఖ్యంగా యువతలో విద్యపై ఆసక్తి పెరిగింది. ప్రతి ఏటా వేల సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలు, కాలేజీలు పూర్తి చేసుకుని ఉన్నత విద్య కోసం ప్రయత్నిస్తున్నారు. దీనితో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, సంఘ సంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయ సమావేశాలు, యూత్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లు, ఉద్యోగ సంబంధిత అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా తగిన వేదికలు అవసరం అవుతున్నాయి.! ప్రస్తుతం ఉన్న పరిస్థితి ముధోల్ నియోజకవర్గంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత మరియు సామాజిక కార్యకర్తలు ఏదైనా పెద్ద స్థాయి కార్యక్రమం నిర్వహించాలంటే తగిన వేదిక లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నా, ఉపాధ్యాయులు తమ సమ్మేళనాలు నిర్వహించాలన్నా, ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సన్మానాలు చేయాలన్నా సరైన వేదిక లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. అంతేకాకుండా, సాంస్కృతిక, సాహిత్య, కళాపరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు సదుపాయాలు లేని కారణంగా కళాకారులు, సాహిత్యవేత్తలు తగిన స్థలాన్ని వెతుక్కుంటూ ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

భైంసా పట్టణంలో ఆడిటోరియం నిర్మాణం %-% సమయోచిత పరిష్కారం

ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు భైంసా పట్టణంలో ఒక విస్తృతమైన, ఆధునిక సదుపాయాలతో కూడిన ఆడిటోరియం నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ ఆడిటోరియం వల్ల ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

ఆడిటోరియం వల్ల కలిగే ప్రయోజనాలు

1. విద్యార్థులకు ప్రోత్సాహం:
విద్యార్థులకు వార్షిక దినోత్సవాలు, అవార్డు ఫంక్షన్లు, కరియర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించేందుకు విస్తృతమైన వేదిక ఉంటుంది. సైన్స్ ఫెయిర్లు, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లు, టెక్నికల్ వర్క్‌షాప్‌ల కోసం సదుపాయాలు లభిస్తాయి.

2. సంఘ సంస్కృతిక కార్యక్రమాలకు వేదిక
స్థానిక కళాకారులు, నాటక సమితులు, సంగీత ప్రదర్శనలు, డాన్స్ షోస్, సాహిత్య సమావేశాలు నిర్వహించేందుకు అనువుగా ఉంటుంది. కుబీర్, కుంటాల, లోకేశ్వరం , భైంసా, బాసర్ ,తానూర్, ముధోల్ మండలాలకు చెందిన ప్రజలు కూడా ఇందులో పాల్గొనగలుగుతారు.

3. ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతు:
ప్రభుత్వ పాలనలో భాగంగా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించే సమావేశాలు నిర్వహించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుంది. ఎన్నికల సమయంలో అధికారులకు, ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా ఉంటుంది. కొత్తగా నియామకాలు పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు, స్వయం సహాయ సంఘ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఉపయోగపడుతుంది.



4. వ్యాపార, పరిశ్రమల ప్రదర్శనలకు అవకాశం: బిజినెస్ ఎక్స్పోలు, స్టార్టప్ మీట్లు, మార్కెటింగ్, రిటైల్, పరిశ్రమల ప్రదర్శనలకు ఇది ఒక గొప్ప వేదికగా ఉంటుంది.

5. ఆర్థిక లాభాలు ఆడిటోరియం ఏర్పాటు వల్ల స్థానికంగా అనేక ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. వివిధ కార్యక్రమాలు, ప్రదర్శనల కారణంగా హోటల్, రిసార్ట్స్, ప్రయాణ సౌకర్యాలపై డిమాండ్ పెరిగి వ్యాపార రంగానికి లాభం కలుగుతుంది.

ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు 1. ప్రయోజనాలను అర్థం చేసుకుని ప్రణాళిక రూపొందించాలి-భైంసా పట్టణం వృద్ధిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళిక రూపొందించాలి.

2. భూమి మరియు నిధుల కేటాయింపు-
ప్రభుత్వ భూమిని గుర్తించి, అవసరమైన నిధులను కేటాయించాలి.

3. ప్రాంత ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, కళాకారులు, విద్యార్థులు, వృత్తి నిపుణులు, వ్యాపారస్తులు అందరూ కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. 4. ప్రభుత్వ ప్రాజెక్టుగా చేపట్టి వేగంగా నిర్మించాలి

దీని నిర్మాణానికి అనుమతులు త్వరగా మంజూరు చేసి, పనులు వేగంగా పూర్తి చేయాలి. భైంసా పట్టణంలో ఆడిటోరియం నిర్మాణం ఎంతో అవసరం. ఇది విద్య, ఉద్యోగ, సాంస్కృతిక, ప్రభుత్వ, సామాజిక రంగాలన్నింటికీ ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ముధోల్ నియోజకవర్గంలోని విద్యార్థులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు, యువత, ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలు అందరూ దీని ప్రయోజనాలను అనుభవించగలరు. అందువల్ల, ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు, సామాజిక నాయకత్వానికి విజ్ఞప్తి ఏమిటంటే ఈ ప్రాజెక్టును త్వరగా అమలు చేసి భవిష్యత్ తరాలకు మేలు కలిగించాలి.

## మై హోమ్ సిమెంట్స్ లో వెంకటేశ్వర స్వామి వారి 27వ బ్రహ్మోత్సవాలు




హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 16 (తెలంగాణ పత్రిక) మేళ్లచెరువు మండల కేంద్రంలోని మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీనగర్ కాలనీ, నందు జరుగు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 27వ బ్రహ్మోత్సవాలు 19.03.25 తేదీ నుండి 22.03.2025 (శనివారము) ఉదయం 11 గంటల వరకు స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవము జరుగునని ఇట్టి బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని యాజమాన్యం కోరారు.

## ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య



ఇబ్రహీంపట్నం మార్చ్ 16 (తెలంగాణ పత్రిక):–ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం కి చెందిన సింగారం మధు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో వాటర్ మెన్ గా పని చేస్తున్నాడు. శుక్రవారం రోజు నుంచి మహేష్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. పెద్ద చెరువు తూము వద్ద మధు పర్సు,చెప్పులను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులు డిఆర్ఎఫ్ బృందం సాయంతో నాలుగు గంటల పాటు శ్రమించి మధు మృత దేహాన్ని గుర్తించి బయటకు తీసుకువచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలిసులు తెలిపారు.

## మడలేశ్వర స్వామి గుడి నిర్మాణం కు ఆర్థిక సహాయం అందించాలని ఎంపీ బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన రజకులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 16) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో మల్లేశ్వర స్వామి గుడి నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది గుడి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించాలని ఈరోజు రజక కులస్తులు అందరు కలిసి ఎంపీ బండి సంజయ్ కుమార్, ను కలిసి వినతి పత్రం అందజేశారు ఆయన కూడా సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల అధ్యక్షుడు ర్యాగల్ల అంజయ్య, పెగడపల్లి మండల అధ్యక్షుడు లింగంపల్లి రాజేశం, గంగాధర మండల అధ్యక్షుడు ర్యాగల రమేష్, ఆకునూరి మల్లేశం కొడిమ్యాల మండల అధ్యక్షుడు, ఆకునూరి మల్లేశం రామడుగు మండల అధ్యక్షుడు, ర్యాగల్ల రాజు రత్నంపేట గ్రామ అధ్యక్షుడు, ర్యాగల్ల కనకయ్య గ్రామ ఉప అధ్యక్షుడు, ర్యాగల్ల తిరుపతి,గ్రామ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు

## దశదినకర్మ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

ఊరుకొండ మార్చి 16 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని గుడిగానిపల్లి గ్రామంలో సీనియర్ పాత్రికేయుడు ప్రభాకర్ తండ్రి దశదినకర్మ కార్యక్రమంలో హాజరైన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి. అలాగే బొమ్మరాజు పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న జాతర ఉత్సవాల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జంగిటి కమలాకర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 16రాజపేట,మేజర్ న్యూస్: ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్ మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో జంగిటి కమలాకర్ డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ ప్రార్థసారథి పర్యవేక్షణలో 'చేంజింగ్ అర్బన్ గవర్నెన్స్ ఇన్ ఇండియా' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి కమలాకర్ సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు ఆయనకు పీ హెచ్ డీ పట్టాను ప్రధానం చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,ఓయూ జేఏసీ నేతగా ఉన్న కమలాకర్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా కీలక పాత్ర పోషించారు. మారుమూల గ్రామంలోని సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన కమలాకర్ ప్రాథమిక విద్యను తన సొంత గ్రామమైన రేబర్తిలో పూర్తిచేసి,డిగ్రీ సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో పూర్తిచేసి,ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ,ఎల్.ఎల్.బి పూర్తి చేశాడు. కమలాకర్ అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో తన పరిశోధన పత్రాలను సమర్పించి,అవార్డులు, పురస్కారాలు అందుకున్నాడు. కృషి,పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది ఉండదని కమలాకర్ నిరూపించాడు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, పరిశోధక విద్యార్థులు,కుటుంబ సభ్యులు, స్నేహితులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## పశుగ్రాసం కాలిన ఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తూడిమెగా రెడ్డి

### - రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా పెబ్బేరు16 మార్చి( తెలంగాణ పత్రిక) పెబ్బేరు మండల పరిధిలో గుమ్మడం గ్రామానికి చెందిన పలువురు రైతుల పశుగ్రాసం గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది. అదే రోజు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి ఫోన్లో బాధితులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ఆదివారం గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. బాధిత కుటుంబాలైన మాసులు, వెంక టయ్య, కృష్ణయ్య, బాలమసి లతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. పశువులకు గ్రాసం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆయన ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ , మండల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, గుమ్మడం రాంరెడ్డి, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, యాపర్ల రాంరెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, మార్చి ఎంపీపీ కురుమూర్తి, సాయి చరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా హబ్ గా వనపర్తి జిల్లా కేంద్రం

### - 7.50 కోట్లతో త్వరలోనే టర్ఫ్ మైదానం ఏర్పాటు

### - కీడాభివృద్ధిలో వనపర్తికి జాతీయ గుర్తింపు





వనపర్తి మార్చి 16 జిల్లా ప్రతినిధి/గోపాలకృష్ణ తెలంగాణ పత్రిక:వనపర్తి జిల్లా కేంద్రాన్ని క్రీడా హబ్బుగా ఏర్పాటు చేయనున్నట్లు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం డా.బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన 68వ ఎస్జిటి రాష్ట్రస్థాయి అండర్ 14 ఫుట్ బాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల పంపిణీ చేశారు, వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారిస్తే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చునని, క్రీడాకారులందరూ గెలుపు ఓటములను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకెళ్లాలని వారు సూచించారు. వనపర్తిలో రూ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు చేయనున్నామని, దీంతో విద్యార్థులకు మూడవ తరగతి నుంచి పీజీ వరకు ఉన్నత విద్య అందించవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35 అడ్వాన్సుడ్ ఐటిఐ ఇనిస్ట్యూట్లను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా క్రీడాకారులకు తగు శిక్షణ ఇచ్చి తయారుచేయునట్లు వారు పేర్కొన్నారు. త్వరలోనే వనపర్తిలో ఫుట్ బల్ అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు, వనపర్తికి రాష్ట్రస్థాయిలోనే క్రీడాపర్తిగా గుర్తింపు వచ్చే విధంగా ఇక్కడ 50 గదులతో వసతి గృహాన్ని సైతం నిర్మిస్తామని వారు తెలిపారు. అండర్ 14 బాల, బాలికలకు నిర్వహించిన ఈ క్రీడల్లో 20 బాలికల జట్లు, 20 బాలుర జట్లు పాల్గొన్నట్లు వారూ పేర్కొన్నారు. ఇందులో బాలికల్లో నిజామాబాద్ జిల్లాకు మొదటి స్థానం, ఆదిలాబాద్ జిల్లాకు రెండవ స్థానం, రంగారెడ్డి జిల్లాకు మూడో స్థానం లభించింది. బాలుర జట్లలో మొదటి స్థానంలో హైదరాబాద్, రెండవ స్థానంలో మహబూబ్ నగర్, మూడవ స్థానంలో రంగారెడ్డి, జట్లు ప్రతిభ కనబరిచాయి వారికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య, సమన్వయకర్త లక్కాకుల సతీష్, జిల్లా క్రీడా శాఖ అధికారులు సుధీర్ కుమార్ రెడ్డి, సురేందర్ రెడ్డి, క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ పాన్'గల్ పూర్వ విద్యార్థినిలకు 46000 రూ.లు ఆర్థిక సాయం





వనపర్తి జిల్లా మార్చి 16 తెలంగాణ పత్రిక: పాన్ గల్ మండలం బండపల్లి గ్రామం పి.రేణుక, చంద్రకళ, వారు విద్యార్థి దశలో పానగల్ మండల కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్నారు, అనంతరం వివాహ అయి బండపల్లి గ్రామంలో నివాసం ఉంటుంది. చంద్రకళ భర్తను కోల్పోయి గోప్లాపూర్ లో ఉంటుంది, పి.రేణుక ఆర్థిక ఇబ్బందులతో సమస్యలతో సతమతమవుతుంది, తన భర్తను కోల్పోయి ముగ్గురు పిల్లలతో జీవనం గడుపుతున్న తన ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న తనతో చదువుకున్న పూర్వ విద్యార్థుల 2006–2007 బ్యాచ్ సంబంధించిన అందరు తోచినంత చందాల రూపంలో 23000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది, ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ నా జీవితంలో భర్తను కోల్పోయిన ఆర్థిక సమస్యలతో ఇలాంటి సందర్భాలో నా తోటి స్నేహితులు నా సమస్యలు తెలుసుకొని ఆర్థిక సాయం చేయడం ఎంతో ఉపశమనాన్ని ఇచ్చింది, ఈ ఆర్థిక సాయంతో నా ఆర్థిక పరిస్థితులు పూర్తిగా తీర్చకపోయినప్పటికీ నాకంటూ అండగా నిలిచిన నా తోటి స్నేహితులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, అదేవిధంగా మరో విద్యార్థినికి చంద్రకళ భర్తను కోల్పోయి ఉనందున 23000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది, విద్యార్థులు ఆ సమస్యను తెలుసుకుని మాకు సాయం చేయడం పట్ల 2006–2007 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, ఈ కార్యక్రమంలో యుగేందర్, యాస్మిన్, వనజ, రమేష్, అహ్మద్, కిరణ్, అనిత, రజిత, యూసుఫ్, పాల్గొన్నారు

## మామ్స్ విజన్ పాఠశాల వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి మర్చి 16 జిల్లా ప్రతినిధి/గోపాలకృష్ణ తెలంగాణ పత్రిక: వనపర్తి పట్టణ కేంద్రం లో మామ్స్ విజన్ పాఠశాల యజమాన్యం ఎల్ల గౌడ్ పిలుపు మేరకు వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరు కావడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో మామ్స్ విజన్ పాఠశాలలో విద్య తో పాటు ఆటలకు కూడా తగు ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఏకాగ్రతతో చదువుకోవాలని సూచించారు. పదవ తరగతి ప్రతి ఒక్క విద్యార్థి విజయానికి, ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి మెట్టు లాంటిదని, కష్ట పడి చదివి మీ జీవితానికి బంగారు బాటలు వేసుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం వారు డా.చిన్నారెడ్డి ని శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ఆపదలో ఉన్న కుటుంబాలకి సీఎం రిలీఫ్ అండ



తెలంగాణ పత్రిక చారకొండ:నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన జమ్ముల వెంకటేష్ కి గత మూడు నెలల కిందట బైక్ యాక్సిడెంట్ అవ్వడం వల్ల ప్రైవేట్ ఆసుపత్రిలో పొందాడు. చికిత్స కు పెద్ద ఎత్తున ఖర్చవడంతో సీఎం రిలీఫ్ చెక్కు జమ్ముల వెంకటేష్ సన్నాఫ్ రామలక్ష్మయ్య కీ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో 58వేల రూపాయల సీఎం రిలీఫ్ చెక్కు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జమ్మూల వెంకటేష్ సోదరులు జమ్ముల నరేందర్ మాట్లాడుతూ ఆపదలో కష్ట కాలంలో ఉన్న వారికి ఆర్థికంగా ఆదుకొంటూ ఆర్థిక సమస్య ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధులకింద ప్రజలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు జమ్ముల నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బాధగోని సాంబయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శంకర్, నరేందర్ పాల్గొన్నారు.

## పలు శుభాకార్యాలల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి 16, (తెలంగాణ పత్రిక) : భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని (బి ఎన్ ఆర్) ఫంక్షన్ హాల్, జూకల్ నందు జరిగిన చిట్యాల మండల మాజీ ఎంపీటీసి కట్కూరి నరేందర్ పద్మ ల కుమార్తె చిఎఎహాసిని నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో, గోరికొత్తపల్లి మండల కేంద్రంలో జరిగిన సాదు విజయ – మల్లయ్య ల కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో మరియు నిజాంపల్లి గ్రామ వాస్తవ్యులు బొమ్మకంటి స్వప్న – సదయ్య ల కుమార్తె చి.ల.సౌ నవ్య వెడ్స్ చి. శ్రీకాంత్ ల వివాహ వేడుకల్లో పాల్గొన్ని వారిని ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .వారి వెంట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోడవటంచ లక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కిర్తి రెడ్డి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి,16 (తెలంగాణ పత్రిక): భూపాలపల్లి నియోజకవర్గం రేగోండ మండలంలోని లికోడవటంచ మారో యదాద్రిగా పిలువబడే శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి తెలంగాణ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కిర్తి రెడ్డి. మరియు జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిదర్ రెడ్డి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు వేదపండితులు శేషా వస్త్రాలు మరియు తీర్థప్రసాదాలు అందించి అశీర్వదించారు. మాజీ ఉపసర్పంచ్ గోల్లెన సాంబయ్య. దళిత మోర్చా నాయకులు బొట్ల సుమన్ .మాజీ వార్డు సభ్యులు గుండెకారి గణేష్ బురా పద్మ %దీజీవీ% సంపత్. శాయంపేట మండల శాయంపేట మండల సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్ర రాకేష్ రెడ్డి . తదితరులు పాల్గొన్నారు



## బెల్ట్ గ్రీటింగ్ టెస్టులో సర్టిఫికెట్లు అందజేత మాస్టర్స్ ఆరిఫ్ హుస్సేన్, శ్రీనివాసులు





వనపర్తి జిల్లా పెబ్బేరు, మార్చి 16( తెలంగాణ పత్రిక) ఆదివారం నిర్వహించిన బెల్ట్ గ్రీటింగ్ టెస్టులో పెబ్బేరు షటోకాయ్. విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు. వీరిలో ఎల్లో బెల్ట్ విభాగంలో నిత్య. ద్రైవిక్. ఈశ్వర్ . వెంకటేష్. జగదీష్ ఈశ్వర్ . జశ్విత. శ్రీధర్ .సిద్ధార్థ. దర్శిక. సాత్విక. శశి. భాగ్యశ్రీ. లక్ష్మణ్ శ్రీరామ్ సహస్ర. ఆరంజ్ బెల్టు విభాగంలో. ముకుంద. దేవంశ్ .జస్వంత్. హీమాన్స్. మానస. జాహ్నవి కార్తిక . గ్రీన్ బెల్ట్ విభాగంలో అఖిల్. గణేష్ .కార్తికేయ. బ్లూ బెల్ట్ విభాగంలో. తనుష్ .హరినాథ్. మెరూన్ బెల్ట్ విభాగంలో. మేఘన. వేదవతి. గౌతం. సింధు. నీరజ. బృందావనం. లక్కీ. పాల్గొని గెలుపొందారని మరియు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ లో చందన రెడ్డి గెలుపొందారని వీరికి మాస్టర్ ఆరిఫ్ హుస్సేన్. కరాటే మాస్టర్ శ్రీనివాసులు. బెల్ట్ సర్టిఫికెట్లు అందజేశారని ఈ కార్యక్రమంలో భీష్మ. ట్వింకిల్ రెడ్డి. శ్యామ్. పవన్ కుమార్. జోషిక. భవిత చక్రధర్ .తస్విన్. జ్ఞానేశ్వర్. ఇన్స్ట్రక్టర్ రమేష్. పాల్గొన్నారు.

# 6వ రోజు మోకాళ్ళ మీద కూర్చుని నిరసన తెలుపిన ఎమ్మార్పీఎస్ నాయకులు

- స్సీ వర్గీకరణ చట్టం త్వరగాఅమలులోకి తీసుకురావాలి
- ముఖ్యమంత్రి మాదిగలకు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలి
- కొమ్ము చెన్న కేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు

దీక్షా శిబిరాన్ని సందర్శించిన మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్ ప్రజావాగ్గేయకారుడు పాల్గొని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు పూలదండలు వేసి దీక్షను ప్రారంభించారు, వివరణ ఎస్సీ వర్గీకరణ పోరాటం ప్రధానంగా విద్యా, ఉద్యోగాల్లో మాదిగలకు తగిన వాటా లభించాలనే లక్ష్యంతో జరుగుతుంది కనుక ఈ ఉద్యమాన్ని న్యాయమైన ముగింపు జరిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి తెలిజేశారు, మోకాళ్ళ మీద కూర్చుని నిరసన తెలుపడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల గత డెబ్బై ఏళ్లుగా విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది. ప్రస్తుతం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో వర్గీకరణను అమలు చేయకపోతే మాదిగలకు ఘోరమైన అన్యాయం జరుగుతుంది. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రోజు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నేడు తెలంగాణలో భర్తీ అవుతున్న ప్రతీ ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నాము, అలాగే ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించి అమలులోకి తీసుకురావాలని విజ్ఞప్తి. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు మా పోరాటం ఆగదు. ఆదివారం రోజు



కూడా దీక్షలో కూర్చొని మాదిగల ఉద్యమ సంకల్పాన్ని చాటి చెప్పినాం, ఈ నెల 18 న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని ప్రకటించిన నేపథ్యంలో మాదిగ ప్రజలు అప్రమత్తంగా ఉండి పోరాటంలో ముందుకు సాగాలని పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలోగంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త తగుల వెంకటస్వామి మాదిగ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు, బోరెల్లి వెంకటయ్య మాదిగ, ఎంఈఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అడ్డాకుల పవన్ కళ్యాణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ గోపాల్ పేట్ మండల కన్వీనర్ రాజేందర్ మాదిగ, తాడుపర్తి గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు ప్రెస్ క్లబ్ ఎమ్మెల్యే తూడిమెగా రెడ్డికి శాలువాతో సత్కారం



వనపర్తి జిల్లా పెబ్బేరు 16 మార్చి (తెలంగాణ పత్రిక)ప్రెస్ క్లబ్ కు నిధులు మంజూరు చేసినందుకు ఆదివారం రోజు ప్రెస్ క్లబ్ తరఫున స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డికి పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్, సభ్యులతో కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటి ప్రెస్ క్లబ్ గా 30 సంవత్సరాలుగా నడుస్తూ ఉందని నేటికీ ఇది శిథిలావస్థలో ఉన్నందుకు నూతన ప్రెస్ క్లబ్ పూర్తి అయ్యేవరకు ఇప్పుడు ఇచ్చిన ఐదు లక్షలతో పాటు అదనముగా ఏడు లక్షలు ఇచ్చి పూర్తి అయ్యాక ప్రెస్ క్లబ్ కు కావలసిన ఫర్నిచర్స్ అన్ని సౌకర్యాలు సమకూర్చి ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం కూడా చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విలేకరులు పరశురాముడు, గోరేటి రమేష్, మధు గౌడ్, రాజేందర్ శెట్టి, కిరణ్ కుమార్ గౌడ్, గోపాలకృష్ణ,శ్రీకాంత్, శివరాజు,అశోకు, నాగరా ములు, తరుణ్, శివన్న, మన్యం,భాస్కర్, సుప్పరి ప్రకాష్, కుమార్,గోపి వారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మల దగ్ధం





వనపర్తి జిల్లా పెబ్బేరు16 మార్చి( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళితుడైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వాక్యాలు చేసి అవమానపరిచిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని, చెప్పను చూడు దళిత బిడ్డలు మమ్మల్ని వదిలిపెట్టారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. దిష్టిబొమ్మలను సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో వారిద్దరి దిష్టిబొమ్మలను దహనం చేస్తూ వారిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులుడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కార్పాకుల వెంకట రాములు దయాకర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాముడు, రాజు గౌడు, సత్యనారాయణ,రాజశేఖర్,
తదితర నాయకులు పాల్గొన్నారు.

# టీపీసీసీ పిలుపుమేరకు వనపర్తి ఎమ్మెల్యే ఆదేశానుసారం నిరసన కార్యక్రమం

వనపర్తి మర్చి 16 జిల్లా ప్రతినిధి/గోపాలకృష్ణ (తెలంగాణ పత్రిక): వనపర్తి జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆదిత్య, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని శాసనసభలో అవమానపరిచినందుకు వనపర్తి పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆదివారం రోజు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, దళిత నాయకుల పట్ల మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిగారు ఏకవచంతో మాట్లాడిన సభ మర్యాదను మంటగలిపారు. గతంలో లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమారి తెలంగాణ వచ్చి కెసిఆర్ ని అపాయింట్మెంట్ అడుగుతే ఇవ్వలేదు నేరెళ్ళకు వెళితే అరెస్టు చేశారు దళిత ముఖ్యమంత్రి ఇస్తానని మోసం చేశారు ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు. చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి సభకు అధిపతి స్పీకర్ అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం స్పీకర్ మీకు మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే అవును మీది కాదు అని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించలేదు చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదు మాట్లాడుతున్నారు. ఇవన్నీ గమనిస్తున్న బిఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదు దానికి నిన్న ధర్నాలు చేయడం నియోజకవర్గాల్లో ప్రజాస్వామ్యానికి



వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే నిరసనలు తెలుపుతున్నారు ఇది హాస్యాస్పదం ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం రావాలి, సభలో ఏవిధంగా ఉండాలి సభ వేదిక పై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారు ఇది ప్రజలు గమనించాలి సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయి ఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా వీలులేదు సత్యదూరం అనాలి శాసన సభలో కొన్ని అంశాలు ఉన్నప్పుడు సభ మీ ఒక్కడిదా అంటే ఆయన శాసన సభకు అధిపతి అందులోనె అర్థం ఉంది దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు. ఇదే బిఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు భర్తరఫ్ చేశారు ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా ? ఇటువంటి మాటలు వద్దు ఇటువంటి నిరసనలు బిఆర్ఎస్ కి మంచిది కాదు దళిత బిడ్డను అవమానపరిచినందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్'కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు మాటలు మాట్లాడాము అంటూ ఒప్పుకొని బేశరథ్గా క్షమాపణ చెప్పాలి క్షమాపణ చెప్పనిచో దళిత బిడ్డలు నిన్ను వదిలిపెట్టారు తస్మాత్ జాగ్రత్త. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యు వై వికలాంగుల మత్స్యకార ఐఎన్టియుసి వక్స్ బోర్డ్ సభ్యులు అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## సిసి రోడ్లుకు శంఖుస్థాపన చేసిన జారే



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చ్ 16 ( తెలంగాణ పత్రిక)మండలంలో పలు గ్రామాల్లో నూతనంగా మంజూరు అయిన సిసి రోడ్లుకు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో వున్న మట్టి రోడ్లు అన్ని సిమెంట్ రొడ్లుగా మారుతున్నాయి అని రానున్న కాలంలో అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు అయ్యే విధంగా కృషి చేస్తాను అని అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ గా వున్న ఊటుపల్లి పంచాయితీలో ఇందిరమ్మ ఇళ్ళు 45 రోజుల్లో నిర్మాణాలు పూర్తి అయ్యే విధంగా చూడాలని లబ్దిదారులకు చూసించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనమా గాంధీ,యువజన అధ్యక్షులు వేముల నరేష్,పర్స వెంకట్, రూంజా శ్రీను, మాందాస్ ఎల్లయ్య, మాయర కృష్ణ కట్టా శివ,రాము పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- 6వ రోజు దీక్ష ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో
- మాదిగల భవిషత్తు ఎస్సీ వర్గీకరణ వల్లనే అభివృద్ధి


ఊరుకొండ మార్చి 16 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రం లో 6వ రోజు కొనసాగుతున్న నిరసన దీక్షలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుడిగానిపల్లి రాజు మాదిగ మాట్లాడుతూ మాదిగల భవిషత్తు ఎస్సీ వర్గీకరణ వల్లనే అభివృద్ధి ఉన్నదని, అందుకు అనుగుణంగానే మంద కృష్ణ మాదిగ ఎస్సీ లలో ఉన్న 59 కులాలు మీద, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాలో వ్యత్యాసం ఉందని గ్రహించి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంఘంతో గత 30 సంవత్సరాల పోరాటం వల్ల పలించిన హక్కులు 59 కులాలకు జనాభా ప్రకారం ఏ,బి,సి,డి గ్రూపులుగా పంచాలని, ప్రస్తుత అసెంబ్లీ సమావేశలోనే ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలనీ, వర్గీకరణ సూత్రాన్ని పాటించి ఉద్యగ నియామకాలు వెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వంని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు కొనసాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తే భవిషత్తులో కాంగ్రెస్ పార్టీని మాదిగలు



నమ్మరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సుదర్శన్, జగదీశ్,బిజెపి పార్టీ మండల నాయకులు రేవల్లి పరుశురాం మాదిగ, తుప్పల వెంకటేష్ మాదిగ, తాడేం చిన్న మాదిగ, కళాకారుల సంఘం ఎర్రశయని పరమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మాడ్గుల శ్రీశైలం, కృష్ణ మాదిగలు,అలాగే నరేష్ కృష్ణలు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు

నార్సింగి: మార్చ్ 16 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ లో శుక్రవారం ఫెయిల్ అయిన 8 ఎమ్.వీ.ఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను యుద్ధ ప్రాతిపదిక న మార్చడం జరిగిందని,ఆదివారం మధ్యాహ్నం 1 గం లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగిందని నార్సింగి విద్యుత్ సబ్ స్టేషన్ ఏ.ఈ సీహెచ్ స్వామి తెలిపారు. 3 ఫేస్ విద్యుత్ పునరుద్దరణకు మూడు రోజుల సమయం పడుతుందని అనుకున్నా,సమస్యను సవాలుగా తీసుకొని రికార్డు టైం లో పూర్తి చేసి విద్యుత్ సరఫరాను సక్రమం చేశామని, సబ్ స్టేషన్ పరిధి లోని రైతులు, వినియోగదారులు ఆందోళన చెందవద్దని అన్నారు.ఒక్క రోజు సరఫరా లో కలిగిన ఆటంకం లో సహకరించిన రైతులకు, వినియోగదారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను ఏ.డీ.ఈ ఆడెయ్య,ఎమ్ఆర్టీ డీ.ఈ సోమేశ్వర,ఎమ్ఆర్టీ ఏ.డీ.ఈ సుధాకర్, ఎమ్ఆర్టీ ఏ.ఈ రవీందర్, టీ.ఆర్.ఈ ఏ.ఈ వెంకటేశ్వర్లు గత రెండు రోజులుగా సబ్ స్టేషన్ లోనే ఉంటూ పర్య వేక్షించారని ఏ.ఈ స్వామి తెలిపారు.



# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

వెల్దుర్తి మండల ప్రతినిధి, మార్చ్ 16, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, కేసీఆర్ ఫ్లెక్సీ దహనం చేసి నిరసన తెలిపారు. గడ్డం ప్రసాద్ కుమార్ కు బిఆర్ఎస్ నాయకులు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, వెల్దుర్తి పార్టీ ప్రెసిడెంట్ ఆవుసుల మల్లేష్, సొసైటీ డైరెక్టర్ కృష్ణగౌడ్, శ్రీశైలం, మైసయ్య, అంజా గౌడ్, పాండు, రామ్, రమేష్, సత్తయ్య, కృష్ణ , గుత్తి సుదర్శన్, శేకులు తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధార్థలో ఘనంగా ఫేర్ వెల్ డే

పాలకుర్తి, మార్చి 16(తెలంగాణ పత్రిక):: మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో ఆదివారం ఫేర్ వెల్ డే ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులు తమ అనుభవాలను టీచర్లు, తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ నర్సయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ మాట్లాడుతూ.. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, అంకిత భావంతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు దామోదర్, సతీష్, విజయ్, మహేష్, బీవీఎస్, సుధాకర్, దేవేందర్, శ్రావణి, సంధ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ... కార్యకర్తలకు అండగా ఉంటుంది : ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 16 (తెలంగాణ పత్రిక): బీఆర్ఎస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని... పార్టీ కార్యకర్తలను కాపాడుకుటుంది అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు. పార్టీలో సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోతే పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి రూ.2లక్షల ప్రమాద బీమా పార్టీ పక్షాన ఇస్తుంది అని... ఇప్పటివరకు సిద్దిపేట నియోజకవర్గంలో 57 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ. 1 కోటి 14 లక్షలు అందించామన్నారు. ఇటీవల నారాయణరావుపేటకు చెందిన మండేపల్లి రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదేవిదంగా సిద్దిపేట పట్టణం భారత్ నగర్ కు చెందిన బొజ్జ లక్ష్మి నారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పార్టీ ఇన్సూరెన్స్ రూ. 2 లక్షల బీమా మంజూరు చేయడం జరిగింది. ఈరోజు బాధిత కుటుంబాలకు చెక్కుని హరీష్ రావు అందజేశారు.

## వివాహిత మహిళ అదృశ్యం.



మెదక్ జిల్లా,చిన్నశంకరంపేట: తెలంగాణ పత్రిక: నిజాంపేట మండలం రజాక్ పల్లి గ్రామానికి చెందిన వజ్జ బాల మల్లవ్వ, ఈనెల 10న గ్రామం నుండి చిన్న శంకరంపేట మండలం సూరారం బాగీర్తిపల్లి గ్రామంలోని బంధువుల ఇంటికి బీరప్ప జాతర కోసం వచ్చిందని ఈనెల13న మధ్యాహ్నం బీరప్ప గుడికి వెళుతున్నానని చెప్పి అక్కడినుండి కనిపించడం లేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బాల మల్లవ్వ కుమారుడు వజ్జ శ్రీరామ్ ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నిమిత్తం స్థానిక ఎస్సై నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఎవరికైనా ఈ వ్యక్తి కనిపించినట్లయితే 87126 57 937 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## వింత వ్యాధితో కోళ్లు మృతి



చిన్న శంకరం పేట మార్చ్ 16( తెలంగాణ పత్రిక) మండలంలోని గవలపల్లి గ్రామ గేర్లా తండా కు చెందిన బానోత్ స్వామి నాయక్ కోళ్ల ఫారం లో బర్డ్ ఫ్లూ అనే వింత వ్యాధితో బానోత్ స్వామి కి సంబంధించిన కోళ్ల ఫారం లో సుమారు 6500 కోళ్లు చనిపోయినాయి అన్నాడు. రాత్రి పగలు కష్టపడి పని చేస్తే ఇంత పెద్ద ఎత్తున కోళ్లు చనిపోవడం చూసి ఆ రైతు లబోదిబోమని ఏడుస్తున్నాడు ఇన్ని కోళు చనిపోతే చివరికి నేను చేసిన కష్టం పోగా అప్పుల పాలైపోయానని అన్నాడు నాకు ప్రభుత్వం చొరవ తీసుకుని నష్టపరిహారం చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశారు

## అద్దాల మహల్ లో స్వామివారి పవళింపు..

### ఇనుగుర్తిలో ముగిసిన కళ్యాణోత్సవాలు..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 16: మండల కేంద్రం ఇనుగుర్తికి చెందిన చారిత్రక ప్రఖ్యాత మహిమాన్విత శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణ ఉత్సవాలు ఆదివారం రాత్రి జరిగిన స్వామివారి పవళింపు సేవతో ముగిశాయి.అద్దాల మహల్ లో సతీసమేతమైన స్వామివారిని ఆలయ అర్చకులు.వేద బ్రాహ్మణులు,భక్తులు విసనకర్రలతో విసురుతూ"అలర చంచలమైన ఆత్మలందున్న నీ అలవాటు సేసెనే ఉయ్యాల"అంటూ నిద్రపుచ్చారు. అంతకుముందు శనివారం రాత్రి స్వామివారికి శేష వాహన ద్వాదశ సేవలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గుట్టపై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణ వీధులలో శేష వాహనంపై లక్ష్మీనరసింహ స్వామిని ఊరేగింపుగా తీసుకువస్తున్న క్రమంలో స్వామి నామ స్మరణతో ఇనుగుర్తి పట్టణం మారుమ్రోగింది.పూజా ద్రవ్యాలు మంగళహారతులతో ఎదురేగి స్వామివారికి వీధి వీధినా స్వాగతం పలికి భక్తజనులైన గ్రామస్తులు దర్శించుకుని తరించిపోయారు. అనంతరం 12 సేవలు, 12 రకాల ప్రసాద వితరణలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు తిరునగిరి కృష్ణమాచార్యులు,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,గాయత్రి గ్రానైట్స్ వద్దిరాజు సోదరులు దేవేందర్,వెంకన్న,ఒద్దిరాజు సోదరులు వసంత్ కుమార్,రామచందర్, లతోపాటు శ్రీధర్ మోహన్ రఘువీర్ శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.



## హత్యయత్నం చేసిన దుండగులపై

# ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

### - ఘటన జరిగి వారంరోజులైనా పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదు- దుండగులను శిక్షంచకపోతే సహించేది లేదు - జమయితే ఉలేమా జిల్లా అధ్యక్షుడు ముఫ్టీ అబ్దుల్ సలాం

తొగుట, మార్చి 16, (తెలంగాణ పత్రిక):రంజాన్ పవిత్ర మాసంలో ముస్లింలను సహేర్ లో నిద్ర లేపడానికి వెళ్లిన వ్యక్తిని కొంతమంది దుండగులు కలిసి హత్యయత్నం చేశారని, సంఘటన జరిగిగి వారం రోజులు అయినా ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని జమయితే ఉలేమా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మొహేమ్మద్ ముఫ్టీ అబ్దుల్ సలాం విమర్శించారు. ఆదివారం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తొగుట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మొహమ్మద్ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రంజాన్ మాసంలో కుకునూరుపల్లి గ్రామంలోని ముస్లిం కుటుంబాలను సహెర్ లో నిద్ర లేపడానికి వెళ్ళాడు. అక్కడికి చేరుకున్న కొంతమంది దుండగులు అతనిని స్తంబానికి కట్టేసి రాడ్లతో, ఇనుప కడ్డీలతో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డారని, తలపై కొడితే 16 కుట్లు పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వెళితే కేసు నమోదు చేయకుండా తాత్సారం చేస్తున్నారని



మండిపడ్డారు. తొగుట సీఐ లతీఫ్ కూడా కేసు నమోదు చేయకుండా ఎందుకు తత్సారం చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బాధితుని వెంట రాష్ట్ర ఉలేమా సంస్థ ఉంటుందని అతనికి న్యాయం జరిగే వరకు పోరాడుతామ్మన్నారు.

## అన్నదాతకు నీటిగోస అడుగంటుతున్న

# జలం ఎండిపోతున్న పొలాలు



నార్సింగి మార్చ్ 16 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ఆదివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటించి సబ్ స్టేషన్ సందర్శించారు.గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరాలలో ఏర్పడుతున్న అంతరాయం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ట్రాన్స్ఫార్మర్లు ఎన్నో అందుబాటులో ఉండేవని ఈ ప్రభుత్వం వచ్చాక ట్రాన్స్ఫార్మర్లు లేకపోవడంతో అధికారులు ఏమీ చేయలేకపోతున్నారని వాపోయారు. అదనపు ట్రాన్స్ఫార్మర్ లేకపోవడంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అధికారులు సైతం ఏమీ చేయలేకపోతున్నారని పేర్కొన్నారు.విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏర్పడిన మరమ్మత్తులను వేగంగా పూర్తి చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. 15 నెలల అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ కష్టాలు పట్టించుకోకుండా రైతుల ఆగ్రహానికి గురవుతుందని పేర్కొన్నారు.రైతులు యాసంగిలో వేసిన పంటలు ఎండి పోకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.పంటలు వేసి కరెంట్ పై ఆధారపడి ఉండగా భూగర్భ జలాల సైతం తగ్గిపోయాయని పేర్కొన్నారు. చేగుంట,నార్సింగి మండలాలకు కరెంటు సరఫరాను సక్రమంగా చేయాలని ఇతర సబ్ స్టేషన్ నుండి తీసుకువచ్చిన సరఫరా చేయాలని సూచించారు.రైతులకు ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.మల్లన్న సాగర్ ద్వారా నిర్మించే కాలువల గురించి ఎప్పుడూ మాట్లాడలేదని పేర్కొన్నారు.ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు సైతం పట్టించుకోకుండా ఉన్నారని పేర్కొన్నారు.కాల్వల ద్వారా పంట పొలాలకు నీటి కోసం మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డినీ కలిసి ఈఎన్ సి కి ఉత్తరం ఇచ్చిన నీటి సరఫరా జరగలేదని వాపోయారు.మంత్రి స్వయంగా చెబితేనే పనులు చేస్తామని పేర్కొన్న దారుణం అన్నారు.రెండు రోజులపాటు పంట పొలాలకు నీళు అందకపోతే నాలుగు నెలలుగా పడ్డ కష్టం పూర్తిగా బూడిద పాలవుతుందని పేర్కొన్నారు.రైతులు వేసిన పంటలు నష్టపోకుండా అధికారులు,ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం 10 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు,మాజీ జెడ్పిటిసి కృష్ణారెడ్డి,చేగుంట మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం గౌడ్,మాజీ ఎంపీటీసీ సత్తయ్య,నార్సింగి పట్టణ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు,పార్టీ నాయకులు రాజిరెడ్డి,రోమాల రాజు, భాషా నాయక్,ఎర్రం శ్రవణ్ కుమార్ తో పాటు ట్రాన్స్కో అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ నాయకులు ఇకనైనా తమ పద్ధతిని మార్చుకోవాలి,లేకపోతే ఎక్కడికక్కడ నిలదీస్తాము

### - మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

నార్సింగి: మార్చ్ 16 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జాతీయ రహదారి 44 పై మాజీ సిఎం కేసీఆర్,జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీ.ఆర్.ఎస్ నాయకులు ఇకనైనా తమ పద్ధతిని మార్చుకోవాలని,లేకపోతే ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, పార్టీ మండల




నాయకుడు అంచనూరి రాజేష్, మండల ఫిషెర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, పార్టీ మండల నాయకులు జహీర్, కృష్ణా గౌడ్, బాలకృష్ణ గౌడ్, నరేందర్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం.

### - మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట, మార్చి 16 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ పథకాల అమలు తీరు ఎలా ఉన్నదో ప్రజలు అర్థం చేసుకుంటున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం 184 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో విద్యుత్ కష్టాలు మళ్ళీ వచ్చాయన్నారు. ఎన్నికలకు ముందు అనేక హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రూ.4వేలు పెన్షన్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, గతంలో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రెండు వేల రూపాయల పెన్షన్ లో రెండు నెలల పెన్షన్ ఇవ్వలేదని చెప్పారు. అధికారంలోకి వచ్చి15 నెలలు గడిచినా రూ.4 వేల పెన్షన్ ఊసే లేదన్నారు. కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలు, తులం బంగారం, మహాలక్ష్మి కింద మహిళలకు రూ.2,500లు ఉత్త మాటలే అయ్యాయని ఆరోపించారు. రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటికే వాన కాలం రైతు భరోసా ఎగ్గొట్టారని, యాసంగి పంట కాలం ముగుస్తున్నప్పటికీ యాసంగి రైతు భరోసా పూర్తిస్థాయిలో రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. పేదల ప్రజల కోసం కేసీఆర్ ఎప్పుడూ ఆలోచించే వాడనీ, రేవంత్ రెడ్డి మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చాడని విమర్శించారు. కరోనా సమయం లో కూడా రైతు బంధు ఆపలేదు, సంక్షేమం ఆపలేదు అని చెప్పారు. సిద్దిపేటకు సిఎం రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని, సిద్దిపేటపై పగ పట్టినట్లు



వ్యవహరిస్తున్నా రని చెప్పారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కాలేజీని కొడంగల్ కు తరలించారని, నర్సింగ్ కళాశాల, వెయ్యి పడకల ఆసుపత్రి, రంగనాయక సాగర్ టూరిజం, శిల్పా రామం, పోలీస్ స్టేషన్ పనులు ఆపారని పేర్కొన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు సిద్దిపేట బాగా అభివృద్ధి చెందిందని, సిద్దిపేట అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధిస్తోందని విమర్శించారు. కొత్త వాటిని మంజూరు చేయకపోగా. పాత పనులు అపేశారని వాపోయారు. సిద్దిపేట అభివృద్ధిని ఆపడంపై అసెంబ్లీలో నిలదీస్తానన్నారు. అసెంబ్లీ లో సిద్దిపేట, మెదక్ జిల్లాలకు జరుగుతున్న అన్యాయంపై గళం ఎత్తుతానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్ బాగా పడి పోయిందని వివరించారు. కేసీఆర్ సాగు నీటి ప్రాజెక్టులను నిర్మించినా రాష్ట్రంలో బుద్ధి లేని ప్రభుత్వం నిర్వాకం వల్ల పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని అందరూ కోరుకుంటున్నారని చెప్పారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న యన్ గిరిధర్ రెడ్డి





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్16)జహీరాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీలోమొగడం పల్లి మండల మాజీ కోప్షన్ మెంబర్ హర్షద్ పటేల్ గారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ వేడుకల్లో యన్ గిరిధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ డా సిద్దం ఉజ్వల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ తన్వీర్ గారు మాజీ టిజిఐడిసి చైర్మన్ హాజరయ్యారు ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్ జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ భీమయ్య, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ యం పి టి సిలు మాజీ సర్పంచ్ లు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మైనార్టీ సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు

## మార్చి 23న కొత్తగూడెంలో ఆరోగ్య మహాసభలు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 16 (తెలంగాణ పత్రిక)ఈనెల 23వ తేదీన, కొత్తగూడెం నియోజకవర్గంలో,లోనే కొత్తగూడెం క్లబ్లో, ప్రకృతి ఆరోగ్య మహాసభలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా, సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (పర్సనల్), వెల్ఫేర్( ఐ ఆర్ %డ%పీఎం ) కవిత నాయుడు,కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ లను నిర్వాహకులు కలిసి, మొక్కలను అందించి అతిథులుగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ రిటైర్డ్ జనరల్ మేనేజర్ శనగ వెంకటేశ్వరరావు, మహాసభల కో ఆర్డినేటర్ జి సుగుణారావు, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, బంగారి శంకర్, దయానంద సాగర్, లు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళు లఅర్పించిన మాజీ ఎమ్మెల్యే



నర్సంపేట మార్చి 16 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండల కేశవాపురం బిఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొంతల సాయి కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు,సుకినె రాజేశ్వరరావు , నియోజకవర్గ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ , మాజీ సర్పంచ్ మోడం విద్యాసాగర్ ,క్లస్టర్ బాధ్యులు, నియోజకవర్గ యూత్ కన్వీనర్, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు..

## జాతీయ రహదారి అభివృద్ధికి రూ.1200 కోట్లు

భీమవరం కృష్ణా జిల్లా పామర్రు నుంచి పశ్చిమగోదావరి జిల్లా దిగమర్రు వరకు విస్తరించి ఉన్న 165వ నంబరు జాతీయ రహదారి అభివృద్ధి దిశగా కీలక ముందడుగు పడింది. ఈ మార్గం ఎక్కడ చూసినా ఇరుకు, గుంతలతో ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉండి, భీమవరం, శృంగవృక్షం ప్రాంతాల్లో పైవంతెనలు నిర్మించేందుకు నిధులు మంజూరై ఏళ్లైంది. ఉండిలో పనులు ప్రారంభించినా మధ్యలో నిలిచిపోయాయి. మరోపక్క వాహనాల రద్దీ పెరుగుతూ వస్తోంది. అయిదేళ్ల కిందట నిత్యం 18 వేల వాహనాలు తిరిగేవి. ప్రస్తుతం ఈ సంఖ్య 22 వేలకు చేరింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఆకివీడు సమీపాన మొదలై భీమవరం, వీరవాసరం, పాలకొల్లు మీదుగా దిగమర్రు వరకు దాదాపు 40 కిలోమీటర్ల మేర రహదారి విస్తరించి ఉంది.

## యువత ఇండియన్ ఆర్మీలో చేరేందుకు

# ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి

### - దేశానికి సేవలందించేందుకు యువతకు సువర్ణ అవకాశం- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 16 తెలంగాణ పత్రిక:యువత ఇండియన్ ఆర్మీలో చేరేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని, దేశానికి సేవలు అందించేందుకు యువతకు ఇది సువర్ణ అవకాశమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టర్? కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ దేశానికి సేవలందించేందుకు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో చేరేందుకు రిక్రూట్?మెంట్? ప్రక్రియ ఎంతో దోహదపడుతోందని అన్నారు. మెదక్ జిల్లాలోని యువతీ యువకులు ఇండియన్ ఆర్మీలో చేరి సేవలందించేందుకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ద్వారా అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా ఇండియన్? ఆర్మీ అనివీర్ రిక్రూట్‌మెంట్ 2025-2026 రిక్రూటింగ్? సంవత్సరానికి అగ్నివీర్ కోసం ఈనెల 12వ తేదీ నుంచి %www.joinindianarmy.nic.in% వెబ్ పోర్టల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగిందని, ఇండియన్ ఆర్మీలో చేరడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమను తాము నమోదు చేసుకోవచ్చుని, ఈ విషయాలపై ఆయా కార్యాలయాల నుంచి వెబ్‌సైట్‌లో అభ్యర్థించేందుకు అధికారిక వెబ్‌సైట్‌లో జాయిన్ ఇండియన్ ఆర్మీ వెబ్‌పేజీ %www.joinindianarmy.nic.in% లింక్‌తో నోటిఫికేషన్‌ను పోస్టు చేయడం జరిగిందన్నారు. అగ్నివీర్? 2025%-%20-26 సంవత్సరానికి ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ %www.joinindianarmy.nic .in, hhttp://www.joinindianarmy.nic.in% లో విడుదల చేయడం జరిగిందని కలెక్టర్? ?వివరించారు. దీనికి సంబంధించి ఎంపిక ప్రక్రియకు 17.5 నుంచి 21 సంవత్సరాలు వయస్సు ఉండి, 8వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ (12వ తరగతి), ఐటీఐ, పాలిటెక్నిక్ ఉత్తీర్ణత (కేటగిరీల వారీగా మార్పులుంటాయి) అని పేర్కొన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఆన్?లైన్?లో కామన్ ఎంట్రెన్స్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు (ఈఎఫ్‌టీ), రన్నింగ్, బీమ్ (పుల్‌అప్స్), నైన్ ఫీట్ డిచ్?, జిగ్ జాగ్ బ్యాలెన్స్ పరీక్షలు ఉంటాయని దీంతో పాటుగా ప్రవేశ పరీక్ష, శారీరక దృఢత్వ వైద్య తదితర పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. మెరిట్? జాబితా ప్రకారం మొత్తం పనితీరు ఆధారంగా తుది ఎంపిక ఉంటుందన్నారు. దీనిలో ఎంపికైన అభ్యర్థులకు అధికారికంగా శిక్షణ అండ్? ఇండక్షన్ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ రిక్రూట్?మెంట్?కు సంబంధించి భారత పౌరులై ఉండాలని. యూఎన్ఎమ్ వైవాహిక స్థితిలో ఉండాల్సిందిగా కలెక్టర్? ?తెలిపారు. దేశానికి సేవలందించేందుకు ఆర్మీ రిక్రూట్?మెంట్? ఎంతో దోహదపడుతోందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. ఇతర వివరాలకు ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, సికింద్రాబాద్ - 040-27740059 సంప్రదించాలని సూచించారు.

## హరీశ్ రావు నాకు స్ఫూర్తి..! హ్యాట్సాఫ్ సల్మా నేహా...!!

### - నాలుగు ఉద్యోగాలు సాధించిన యువతిని అభినందించిన హరీశ్ రావు



సిద్దిపేట, మార్చి 16 (తెలంగాణ పత్రిక): బీఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ నగర్ లో హరీశ్ రావు మంజూరు చేసిన రెండు పడక గదుల ఇల్లే నాకు స్ఫూర్తి అని నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సల్మా నేహా అన్నారు. నాల్గు ఉద్యోగాలు సంపాదించిన సల్మా నేహా ఆదివారం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావును సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కల్సి ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తాము కిరాయి ఇంట్లో ఉండే వాళ్ళమని, దీంతో చదివేందుకు ఆర్థిక పరమైన ఇబ్బందులు వచ్చేవి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో హరీశ్ రావు రెండు పడక గదుల ఇంటిని మంజూరు చేయడంతో స్థిరత్వం వచ్చిందన్నారు. దానితో చదువుకునేందుకు తనలో ఉత్సాహం వచ్చిదని చెప్పారు. దీంతో పోటీ పరీక్షలు రాసి నాలుగు ఉద్యోగాల పోటీ పరీక్షల్లో విజయం సాధించినట్లు చెప్పారు. గురుకులంలో టీచర్ గా, లాంగ్వేజ్ పండిట్ గా, స్కూల్ అసిస్టెంట్, జూనియర్ లెక్చరర్ గా ఎంపికయ్యానని తెలిపారు. తనకు హరీష్ రావు స్ఫూర్తి అన్నారు. మంచిగా చదివి నలుగురికి ఆదర్శం గా నిలవాలి అన్న మాటను సల్మా నేహా నిజం చేసిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు గారు అన్నారు. భర్త మెకానిక్ అని, భర్త కష్టం, కుటుంబ పరిస్థితి అర్థం చేసుకుని ఒక వైపు కుటుంబ బాధ్యత, మరో వైపు ఏదో సాధించాలనే తపనతో కష్ట పడి చదివి నాలుగు ఉద్యోగాలు సంపాదించి ఎంతో మందికి ఆదర్శం నిలిచిందని సల్మా నేహాను హరీశ్ రావు మెచ్చుకున్నారు. నాలుగు ఉద్యోగాలు సాధించి ఎంతో మంది మధ్య తరగతి మహిళలకు యువతకు ఆదర్శం గా నిలిచిందని కొనియాడారు. సల్మా నేహా ను అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్

# జిల్లా కార్యవర్గ సమావేశం విజయవంతం

### - జర్నలిస్టులకు అండగా టీజేయు- టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు



గజ్వేల్ టౌన్, మార్చి 16, (తెలంగాణ పత్రిక):జర్నలిస్టులకు అండగా టీజేయు ఉంటుందని టీజేయు రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం టీజేయు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు అని, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న జర్నలిస్టులకు అండగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ తప్పు చేసిన జర్నలిస్టులకు శిక్ష తప్పదని అనడం స్వాగతిస్తున్నామని, అలాగే నికార్సైన జర్నలిస్టులను దూషించడం తగదని అన్నారు. జర్నలిస్టులు సమాజంలో జరిగే వివక్షత ఎత్తిచూపాలని ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎప్పటికీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, గుడాల శేఖర్ గుప్త, ఎల్లం రాజు, మహేష్, శ్రీనివాస్, సాగర్, సీహెచ్ సత్యం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని....

పాలకుర్తి మార్చి 16(తెలంగాణ పత్రిక):పాలకుర్తి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.లి ఈ కార్యక్రమంలో పాలకుర్తి,కొడకండ్ల,దేవరుప్పుల మండలాలకు చెందిన 76 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 26,80,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని,అనారోగ్యంతో బాధపడుతున్న వారు,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని,ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని,అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని,లబ్ధిదారులు ప్రభుత్వానికి,ముఖ్య మంత్రికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో స్థానికప్రజాప్రతినిధులు,బ్లాక్ ,వివిధ మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు,మహిళ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



## నేడు చంద్రుగొండ, అశ్వారావుపేట మండలాల్లో జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటన



సత్తుపల్లి మార్చి 16 (తెలంగాణ పత్రిక)బీజేపీ జాతీయ నాయకులు మరియు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మరియు అశ్వారావుపేట మండలాల్లో సోమవారం పర్యటించనున్నట్లు బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు చంద్రుగొండ మండలం సీతాయిగూడెం గ్రామంలో దెబ్బతిన్న ప్రాజెక్టును తనిఖీ చేయడం, ఉదయం 11 గంటలకు బయలుదేరడం, ఉదయం 11.30 గంటలకు గిరిజన పోడు సాగును పరిశీలించడం మరియు చంద్రుగొండ గ్రామంలో గిరిజన వర్గాలను ఉద్దేశించి ప్రసంగించడం, మధ్యాహ్నం 1 గంటలకు జగన్నాధపురం గ్రామానికి, ముల్కలపల్లి మండలం, భోజనం కోసం తిరిగి రావడం. మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు, పెద్దవాగు ప్రాజెక్టును ఉల్లంఘించిన ఘటనకు సంబంధించి తనిఖీ, సాయంత్రం 4 గంటలకు అశ్వారావుపేట మండలం సాయంత్రం 6.30 గంటలకు తిరిగి రావడం కెమిలైడ్ గెస్ట్ హౌస్, అశ్వరావుపేటలో రాత్రి బస , 18వ తేదీ ఉదయం 8.30 గంటలకు పాండువారిగూడెం, ఉదయం 9.15 గంటలకు గండ్లగూడెం మరియు 10.30 నుండి మధ్యాహ్నం 1 గంటలకు అశ్వరావుపేట మండలంలోని కవాడిగుండల గ్రామాలు సహా వివిధ ప్రదేశాలలో గిరిజన వర్గాలతో తనిఖీ మరియు సమావేశాలు వుంటాయని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సకాలంలో కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని మద్దిశెట్టి సామేలు కోరారు.

# సీసీ నిర్మాణంలో తగు జాగ్రత్తలు నిల్

### - లాభదాయ కోసమా ప్రజల అవసరాల కోసమా ! అంటూ హేతువులు -దుబ్బ కలిగిన ఇసుకతో నిర్మాణాలు కొనసాగిస్తున్న వైనం - సీసీ రోడ్డు నిర్మాణంలో బేబీ చిప్స్ వాడుతున్న కాంట్రాక్టర్లు - రోడ్ల నిర్మాణంలో అధికారుల పర్యవేక్షణ కరువు - సమాచారం కోసం ప్రయత్నిస్తే స్పందన కరువు









భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 16 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం నారవారిగూడెం గ్రామంలో ఎన్ ఆర్ జి యస్ నిధులను దుర్వినియోగం చేస్తున్న సంఘటన మనకి ఇక్కడ స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుంది కోట్ల రూపాయలు గ్రామీణ అభివృద్ధి కోసం ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడుస్తూ ఉంటే కొందరు కాంట్రాక్టర్లు నాసిరకపు మెటీరియల్స్ ను ఉపయోగించి దృఢత్వం అనేది కనబడకుండా నిబంధనలకు విరుద్ధంగా పనులు కొనసాగించి చేతులు దులుపుకుంటున్నారు. ఆయా శాఖకు సంబంధించిన అధికారులు మాత్రం పర్యవేక్షణలో లేకుండా కాంటాక్ట్ దారులే అధికారులై పోతున్న సంఘటన జిల్లాలో మనకు చాలాచోట్ల పలుమార్లు కనపబడుతున్నాయి బేబీ చిప్స్ ను సైతం రోడ్డు నిర్మాణాలకు వాడుతూ కోట్ల రూపాయలను కొందరు సొమ్ము చేసుకుంటున్నా గుడ్డితత్వం కనబరుస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్యపు కార్యకాలాపాలకు ప్రభుత్వ వాహనాలను సైతం వాడుతున్న కాంట్రాక్టర్లు. కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము పర్యవేక్షణలో అధికారులు మాత్రం కనపడిన దాఖలాలే మాత్రం శూన్యంగా స్పష్టంగా అర్థమవుతున్నాయి పకడ్బందీగా కొలతల ప్రకారం పనులు ప్రారంభించాల్సిన స్థానంలో అధికారులు ఎక్కడున్నారో ఏం చేస్తున్నరో తెలియని పరిస్థితి ఇక్కడ ఏర్పడింది అధికారులు ఎవ్వరూ లేకుండా కాంట్రాక్టర్లు తమ సొంత నిర్ణయాలతో సిసి రోడ్ల నిర్మాణాలు కొనసాగిస్తున్నారు ఒక ప్రక్క నిర్మాణ దశలోనే మరో పక్క పగుళ్లు కనబడటం దురదృష్టకరంగా ఉంది. గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అవటంతో అధికారులు పని అయిపోయిందని క్వాలిటీ కంట్రోల్ నుండి అధికారులు తనిఖీల కే తప్ప ఇంకేం పని ఉండదని గ్రహించిన కాంట్రాక్టర్లు అధికారులను సైతం బురిడీ కొట్టిస్తున్నారు. ఆయా గ్రామంలో కాంట్రాక్టర్లపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలు లేకపోవడం లేదు. కొందరైతే నిర్మాణ దిశలో గోదావరి ఇసుకనే వినియోగిస్తున్నామని అధికారులకు నమ్మబలికి కాలుబాటన ఉండే దుబ్బ ఇసుకను సైతం వినియోగించడం వంటి కార్యక్రమాలను చూస్తుంటే నిజంగా అధికారులు సైతం కేటుగాళ్ల ఉచ్చులో పడుతున్నారని మండలంలో యావత్తు ప్రజానీకాన్ని ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అశ్వరావుపేట మండలంలో పోస్తున్న సిసి రోడ్ల బిల్లులను నిలుపుదల చేయాలని పట్టణం ప్రజలు ముక్తకంఠంతో అధికార యంత్రం గాని డిమాండ్ చేస్తున్నారు.కొందరు అధికార పార్టీ నాయకులే సిసి రోడ్ల నిర్మాణనికి శ్రీకారం చూడుతూ అధికారులకు ముడుపులు చెల్లిస్తూ కొనసాగిస్తున్నారని పెద్ద ఎత్తున మండలంలో ప్రసారాలు కొనసాగుతున్నాయి

## బిఆర్ఎస్ పార్టీకి దళితులు అంటే చిన్న చూపు

### యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్



వర్ధన్నపేట, మార్చి 16 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తానని చెప్పిన కేసీఆర్, దళితుడిని ముఖ్యమంత్రి చేయకుండా వారినే ఫస్టు మోసం చేశారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. ఆనాటి స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య ని డిప్యూటీ సీఎంగా చేసి, కొద్ది రోజులలోనే ఆయన మీద ఏదో ఆరోపణలు వచ్చాయని తొలగించారు. ఇంతవరకు ఆ ఆరోపణల గురించి దళితులకు సమాధానమే చెప్పలేదు. ప్రభుత్వానికి నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభకు అధిపతి స్పీకర్ అవుతారు. అటువంటి స్పీకర్ ని ఏక వచనంతో సంబోధించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేస్తే బిఆర్ఎస్ గగ్గోలు పెడుతుంది, ఆందోళనలు నిరసనలు చేస్తుంది. ఇది విడ్డూరంగా ఉందన్నారు. స్పీకర్ పట్ల అమర్యాదగా, అగౌరవంగా మాట్లాడిన జగదీశ్ రెడ్డి ని మందలించాల్సింది పోయి కేటీఆర్ ఆయనకు వత్తాసు పలుకుతున్నారు. దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ ని అవమానించి, తిరిగి మల్ల అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ కేటీఆర్ అమరణ నిరాహార దీక్షకు పూనుకుంటా అనడం హాస్యాస్పదంగా ఉంది. దళితులను, గిరిజనులను, మహిళలను, బీసీలను చిన్నచూపు చూడడం అవమానించడం బిఆర్ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ప్రజలు తిరస్కరించి ఫామ్ హౌస్?లో కూర్చోబెట్టినా కేటీఆర్‌కు, కేసిఆర్ కి ఇంకా అహంకారం తగ్గలేదు. సభలో ఏవిధంగా ఉండాలి, సభా వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇదంతా ఉద్దేశ్యపూర్వకంగానే చేస్తున్నారు. ఇదే బిఆర్ఎస్ గతంలో శాసనమండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు, బర్తరఫ్ చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఇటువంటి నిరసనలు చేయడం మంచిది కాదన్నారు.

## ఈగా దయాకర్ గుప్తా కు

# వాసవి వైభవ పుత్ర అవార్డు




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16 (తెలంగాణ పత్రిక ) : ఆదివారం సికింద్రాబాద్ లోని హరి హర కళా మందిర్ లో సూర్యాపేట పట్టణానికి చెందిన ఆధ్యాత్మిక, సామజిక సేవా కర్త ఈగా దయాకర్ గుప్తా వాసవి వైభవ పుత్ర అవార్డు అందుకున్నట్లు తెలిపారు.. సర్ సి వి రామన్ అకాడమీ, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం వారి ఆధ్వర్యంలో పలు రంగాలలో సేవలు అందించిన 2 తెలుగు రాష్ట్రాల లోని సుమారు 150 మందికి బ్రహ్మ శ్రీ డా. శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షి , సినీ నటులు కోట శంకర్ రావు ల చే అవార్డ్స్ అందుకున్నట్లు తెలిపారు. ఈగ దయాకర్ గుప్తా శ్రీ వాసవి మాత సేవా సమితి ద్వారా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు సదాచార్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది నిరుపేద వధువులకు దాతల సహాయం తో పుస్తె మట్టెలు అందించారు. అవార్డు తో పాటు ఉగాది మహోత్సవ స్వర్ణ కంకణం, మెమెంటో, నంది విగ్రహం, గోల్డ్ మెడల్,, శాలువా తో సత్కరించారు.ఈ అవార్డు విశ్వమాత వాసవి మాత పేరుతో అందుకోవడం ఎంతో సంతోషం గా ఉందని, అవార్డు వల్ల సమాజానికి ఇంకా సేవ చేసే భాధ్యత పెరిగిందని తెలుపుతూ సర్ సి వి రామన్ అకాడమీ నిర్వాహకులు ఎం వెంకటేశ్వర్ రావు కు ధన్యవాదములు తెలిపారు.

# మున్సిపాలిటీ తో గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

**- పంచాయతీల సిబ్బంది సైతం పట్టణానికే పరిమితం ?- గ్రామాల్లో కనిపించని మున్సిపాలిటీ సిబ్బంది- పేరుకే మున్సిపాలిటీ గ్రామాల్లో దుర్వాసన వెదజల్లుతున్న కాలువలు- వీధులంతా అంధాకారం కంపు కొడుతున్న గ్రామంలో డ్రైనేజీలు- మున్సిపాలిటీ కంటే పంచాయతీలే మిన్న అంటూ నినాదాలు!- ఎవరు మేలుకొరకు చేశారో! అంటూ గ్రామస్తులు మండిపాటు**







(Pol. Cmg. ...)

R.N.I. No. TELMUL/2016/73158
HSE No. 1051/2023-2025

[Price : Rs. 9-00 Paise.

తెలంగాణ రాజపత్రము

THE TELANGANA GAZETTE

PART IV-B EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 4] HYDERABAD, SATURDAY, JANUARY 4, 2025.

TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS ETC.

The following Act of the Telangana Legislature received the assent of the Governor on the 3rd January, 2025 and the said assent is hereby first published on the 4th January, 2025 in the Telangana Gazette for general information:–

ACT No. 4 OF 2025

AN ACT FURTHER TO AMEND THE TELANGANA MUNICIPALITIES ACT, 2019.

Be it enacted by the Legislature of the State of Telangana in the Seventy-Fifth Year of the Republic of India, as follows:-

1. (1) This Act may be called the Telangana Municipalities (Amendment) Act, 2025. — Short title, and commencement.

(2) Clauses 2, 3, 4, 5 and 6 (xi) (a) (Shankarapuram Grampanchayat at Sl.No.47 and Janwada Grampanchayat at Sl.No.50) shalll come into force on such date as the

[1]

A. 179-1 (RSN)



అశ్వరావుపేట మార్చి 16 .( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రం జనవరి 4- 2025 సంవత్సరం నాడు మున్సిపాలిటీ గెజిట్ ను విడుదల చేయడం తెలిసిన విషయమే! దీంతో రాష్ట్రంలోనే కొన్ని పంచాయితీలు మున్సిపాలిటీలోకి చేర్చటం వంటి విషయం అందరికీ తెలిసిందే ఇటువంటి సందర్భంలో గ్రామాలలో ఉన్న పంచాయతీ సిబ్బంది పట్టణాలకే పరిమితం అవ్వడంతో గ్రామంలోని సిబ్బంది కనిపించే పరిస్థితి లేకుండా పోయింది. పంచాయతీలోని పారిశుద్ధ్యం పడకేయటం వీధిలంతా అంధకారం డ్రైనేజీలు కంపు కొట్టడంతో ప్రజలు మున్సిపాలిటీ కంటే పంచాయతీలే మిన్న అంటూ నినాదాలు కొనసాగిస్తున్నారు ఎవరు మేలుకొరకు చేశారు ఈ మున్సిపాలిటీ కొన్ని గ్రామాల ప్రజలు సైతం మండిపడుతున్నారు ముఖ్యంగా రాబోయే ఎండాకాలంలో మంచి నీటిని సమస్యను సైతం పరిష్కరించే పరిస్థితి కూడా ఉండదని మున్సిపాలిటీ అవ్వడంతో యంత్రాంగం పనిచేసే పరిస్థితి సైతం ఉండదని పన్నుల బాదుడు మాత్రం తప్పనిసరి అని మండిపడుతున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణాన్ని గత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాలైన గుర్రాల చెరువు మరియు పేరాయి గూడెం గ్రామాలను మున్సిపాలిటీ లోకి అనుసంధానం చేయడంతో ఆయా గ్రామాలలో ఉన్న పంచాయితీ కార్మికులు అశ్వరావుపేట పట్టణానికి పరిమితమైనట్లు తెలుస్తుంది దీంతో రెండు గ్రామాలలోని డ్రైనేజీ వ్యవస్థ గాని వీధి లైట్లు మరమ్మతులు కానీ నోచుకోని పరిస్థితి కనిపిస్తుంది ప్రస్తుతం పట్టణానికి తాత్కాలిక కమిషనర్ గా సుజాత అధికారిగా ప్రభుత్వ నియమించినప్పటికీ రెండు గ్రామాలలోని గుమ్మస్తాలు గాని కార్యదర్శులు కానీ కనిపించకపోవడంతో గ్రామంలో కంపు కొడుతుందని గ్రామస్తులు మండిపడుతున్నారు. గతంలోని అశ్వరావుపేట మండలంలోని గుర్రాల చెరువు పంచాయతీగా ఏర్పడటం అటువంటి పంచాయితీలో సుమారు వందల సంఖ్యలో ఓటర్లు ఉండటం పదుల సంఖ్యలో కిలోమీటర్ల విస్తరణ కలిగి ఊరు ఉన్నప్పటికీ పంచాయతీలోని కార్యదర్శి గుమస్తా తో పాటు ట్రాక్టర్ డ్రైవరు మరియు నాలుగు నుంచి ఆరు మంది పారిశుద్ధ్య కార్మికులు ఉండటం ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధుల్లో స్వచ్ఛ కార్యక్రమాలు తో పాటు విధి నిర్వహణ కూడా కొనసాగించడం జరిగేది గత మూడు నెలలుగా మున్సిపాలిటీ కావడంతో కార్మికులంతా అశ్వరావుపేట పట్టణంలోని వివిధ వీధులలో మున్సిపాలిటీ కార్మికులుగా విధి నిర్వహణలో కొనసాగించడంతో ప్రధాన రోడ్డు కి ఇరువైపులా రకరకాల వ్యర్థపదార్థాలను పారవేయటం తో పట్టణం గుర్రాల చెరువు గ్రామం నుండి నారావారి గూడెం గ్రామానికి వెళ్లే పాదచర్లకు దుర్వాసన వెదజల్లటం తో ప్రయాణాన్ని కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతుందని పంచాయతీ కార్యాలయం తెలుసుకోకపోవడం పంచాయతీలోని వాహనం కదలకపోవటం వంటి పరిణామాలు తో గ్రామంలో పారిశుద్ధం పడకేసిందని తేటతెల్లమవుతుంది అలాగే గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను సైతం మెరుగుపరిచే పరిస్థితి లేకుండా పోయిందని ప్రస్తుత కమిషనర్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చిన పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆయా గ్రామాల్లో ప్రజలు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. మండల పరిధిలోని పేరాయిగూడెం పంచాయతీలో గత సిబ్బంది సుమారు 16 మంది వరకు ఉన్నారని వీరిలో నలుగురు శానిటేజీ వర్కర్లుగా పనిచేస్తున్నారని ఆరుగురు వాటర్ మెయిన్ గా విధి నిర్వహణలో కొనసాగిస్తున్నారని తెలిసినప్పటికీ అశ్వరావుపేట మున్సిపాలిటీ అవ్వడంతో జనవరి -4 -2025 నాడు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ గా ప్రతిపాదం జరపడంతో పేరాయిగూడేం పంచాయతీ సైతం అనుసంధానం కొనసాగించడంతో గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దుర్వాసన కలిగి ఉండటం రాత్రి సమయం నందు వీధిలైట్లు వెలగక పోవటం వంటి పరిస్థితులు దాపరించటంతో మాకు ఈ పాలన వద్దు బాబోయ్ అంటూ గ్రామస్తులు సైతం అధికారులపై విమర్శలను వినిపిస్తున్నారు నిజానికి మున్సిపాలిటీ ఎవరు లాభం శ్రేయస్సు కొరకు అమలు చేయించారు తెలియదు కానీ ప్రజలు మేలు కోరే విధంగా లేదని ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి రెండు గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం పై స్పందించాలని తక్షణమే యుద్ధ ప్రాథమిక చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు. ఇట్టి విషయంపై అశ్వరావుపేట మున్సిపాలిటీ కమిషనర్ ఇన్చార్జి కె సుజాతను చరవాణి ద్వారా వివరణ కొరకు ప్రయత్నించగా స్పందన కరువైంది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



తుర్కపల్లి ,మార్చి 16 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో కొండాపూర్ గ్రామ బీఆర్ఎస్ యువజన నాయకుడు ముత్యాల వినయ్, ఉదయలక్ష్మి ల వివాహ వేడుకల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కొండాపూర్ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోనే జహంగీర్, నాయకులు ఓర్సు బిక్షపతి, గోనె దుర్వాసులు, తూటి నవీన్ ,తూటి స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

# రూ.7.74 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

**- గ్రామాలభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది..- లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండ..- 20 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.5,96,000 విలువ గల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే..- ప్రగతిసింగారం గ్రామ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**





జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,16 (తెలంగాణ పత్రిక): భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలంలో వివిధ గ్రామాలలో ఈరోజు ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాలల్లో సుమారు రూ.7.74 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా కొత్తగట్టుసింగారం గ్రామంలో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాందారిపేట లో సీసీ రోడ్లు, శాయంపేట మహాత్మాగాంధీ జ్యోతిభాపూలే పాఠశాలలో సీసీ రోడ్డు, శాయంపేట నాగసముద్రం నుండి పత్తిపాక వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పత్తిపాక, నేరేడుపల్లి, కాట్రపల్లి, గంగిరేణిగూడెం, వసంతాపూర్, కొప్పుల, జోగంపల్లి, పెద్దకోడెపాక, మైలారం గ్రామాల్లోని ఎస్సీ కాలనీలల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, వసంతాపూర్ నుండి కొత్తపల్లిగోరి మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు రెన్యువల్, పెద్దకోడెపాక డంపింగ్ యార్డు నుండి మూడువాగుల కట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సదరు గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే అన్నారు. శాయంపేట మండలంలో వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లోనే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం 20 మంది సీఎం రిలీఫ్ లబ్ధిదారులకు రూ.5,96,000/- విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు మండలంలోని ప్రగతిసింగారం గ్రామం నుండి 20 మంది బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గ్రామ కూడలిలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు .. పిట్టల రఘుపతి, బళ్ల సంతోష్, చిలుకల తిరుపతి, చిలుకల సతీష్, చిలుకల రవి, దైనంపల్లి ప్రకాష్ లతో పాటు ఇరవై మంది ఉన్నారు.

## తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సాయం అందజేత

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ, మార్చి 16:తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు గ్రామ ప్రజలు రూ..1,51,000వెలు ఆర్థిక సాయం అందజేశారు.మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన దాసరి నాగరాజు పిల్లలు చిన్న వయసులోనే భార్య చనిపోయింది.ఇటీవల అనారోగ్యంతో నాగరాజు చనిపోయాడు. అనాథలైన నాగరాజు పిల్లలకు తల్లిదండ్రులను కోల్పోయిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ ప్రజలు చలించిపోయారు. చిన్నారుల ఖర్చుల నిమిత్తం గ్రామ ప్రజలు యువత స్వచ్ఛందంగా 1,51,000 సేకరించి పోస్ట్ ఆఫీస్ నందు త్రివేణి చందన విగ్నేష్ లా పేరు మీద అమౌంట్ ఫిక్స్ డిపాజిట్ చేసి పాస్ బుక్కులను పిల్లల సంరక్షకురాలు దాసరి దుర్గమ్మ ,సైదులు హేమలత కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజల సమక్షంలో తాజా మాజీ సర్పంచ్ యాతం లక్ష్మీ నరేందర్ రెడ్డి అందజేశారు.వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

## క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16(తెలంగాణ పత్రిక) : పట్టణంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి పనిచేసి తమ సమస్యలను పరిష్కరించుకుందామని సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గతంలో అనేక సమస్యల పైన అసోసియేషన్ ఐకమత్యంతో పోరాటం చేసిందని అన్నారు. మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ ల విషయంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల అసోసియేషన్ లతో కలిసి పనిచేద్దామని అన్నారు. నూతన భవనం కొనుగోలు కు అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం చేశారని వారందరికి ధన్యవాదములు తెలిపారు. భవన నిర్మాణానికి అధిక నిధులు ఇచ్చిన సిఎం ఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపార రంగంలో నూతన ప్యాషన్లకు అనుగుణంగా కొత్త స్టాక్ తీసుకుని వచ్చి, తక్కువ లాభాలతో అమ్మే దుకాణాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో కస్టమర్ లతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షులు గా గండూరి కృపాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి మధుసూధన్, సాగిరాజు మధుసూదన్, సయ్యద్ షఫి, ప్రధాన కార్యదర్శి శింగిరికొండ ప్రదీప్ కుమార్, ప్రధాన సలహాదారులు గండూరి శంకర్, శింగిరికొండ



రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్, కోశాధికారి అనంతుల రాజేశ్వర్,సహాయ కార్యదర్శి బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శి తేలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్,పిఆర్ వొ పాపని యాదగిరి, కార్యవర్గ సభ్యులు మొరిశెట్టి సత్యనారాయణ, కందిబండ శ్రీను, శ్రీరంగం శ్రీనివాసు, మహేందర్ కర్ ప్రకాష్,కాట్కర్ సత్యనారాయణ, పెండెం రామమూర్తి,ఈగ దివాకర్, ఈగ శ్రీనివాస్,వజినేపల్లి రామారావు, యలగందుల గౌతమ్, గోలి వెంకటేష్, ఉప్పల నరసింహారావు,అబ్దుల్ జహీర్, జానిపాషా, ఎలగందుల శ్రీనివాస్, బాల్నె క్రాంతి కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## నేరేడుచర్ల మండలంలో కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

నేరేడుచర్ల ( తెలంగాణ పత్రిక) మార్చు :-16నేరేడుచర్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న నిరవధిక.రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజు పద్మశ్రీ మందకృష్ణ మాది గ గారి ఆదేశానుసారం వర్గీకరణ బిల్లు చట్టం లో అమలు అయ్యేంత వరకు గ్రూప్ 1.గ్రూప్ 2 గ్రూప్ 3. ఉద్యోగాల నోటిఫికేషన్లు అమలు చేయొద్దని అదే విధంగా భర్తీ చేసిన ఉద్యోగాలను ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అమలయేలా చూడాలని మండల కేంద్రంలో దీక్షలను ప్రారంభించడం జరిగింది.ఇట్టి దీక్షలను ఉద్దేశించి హుజూర్నగర్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ డిమాండ్ చేసినారు ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతన జరగగా ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య మాదిగ. టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ. టౌను ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఇంజమూరి వెంకన్న మాదిగ సతీష్ మాదిగ పాల్గొన్నారు.



## ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల :



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల కేంద్రంలో శివాలయం, వేణుగోపాల స్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల ధ్వజస్తంభ ప్రతిష్టాపన విగ్రహా పున: ప్రతిష్ట కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రిడిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ ద్వాప కృష్ణారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు జవ్వాజి కృష్ణయ్య, దేవన బోయిన ఐలయ్య,పొడిశెట్టి వెంకన్న, సూదగాని రామచంద్రయ్య, ఆవుల సురేందర్, బజ్జూరి నాగరాజు, ఆవుల సాయి ప్రసాద్, పూజారి కొల్లవజుల శ్రీనివాస్ శర్మ, రమేష్ శర్మ, అనిల్ మాడిశెట్టి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

గుండాల, మార్చి 16, (తెలంగాణ పత్రిక) :అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను గుండాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ ద్వాప కృష్ణారెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి, ఉప్పలయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ బల ప్రదర్శనకు వేదికగా మార్చారు

## లాటి చార్జి ఘటన మీద బి ఆర్ఎస్ పార్టీ పోలీస్ అధికారులను విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తుంది - ఆల్ పార్టీ మీటింగ్ పెట్టింది పోలీస్ వారే చివరకు చేతులు ఎత్తేసింది పోలీసులే




నర్సంపేట మార్చి 16 (తెలంగాణ పత్రిక) గిర్నిబావి లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సంధర్భంగా మాట్లాడుతూ..గిర్నిబావి సెంటర్లో కొమ్మాల లక్ష్మీ నరసింహా స్వామి వారి జాతర సందర్భంగా ఆనవాయితీగా మన సంస్కృతి సాంప్రదాయాల ప్రతికగా జరగవలసిన జాతరను రాజకీయ బాల ప్రదర్శనకు వేదికగా మార్చారు, సామాన్య ప్రజల అడ్డుకోవడం బిఆర్ఎస్ పార్టీతో పాటు రాజకీయాలకు సంబంధం లేని మొక్కుకున్నటువంటి భక్తుల కూడా ఆపివేశారు, మధ్యాహ్నం రెండు గంటల వరకు కాంగ్రెస్ ప్రభ బండ్లు తప్ప ఒక్క బండి కూడా నర్సంపేట నియోజకవర్గం నుంచి కొమ్మాల జాతరకి మన నియోజకవర్గ బార్డర్ దాటి పంపలేదు.నిన్నటి లాఠీ చార్జ్ ఘటన మీద బిఆర్ఎస్ పార్టీ పోలీస్ అధికారులను విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం .కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజకీయాలను గుండా రాజకీయాలను పోలీసులు అడ్డంపెట్టి తెరలేపింది .రెండు మూడు దశాబ్దాలు అవుతుంది ఈ ప్రాంత ప్రజలు ఘర్షణలు లేకుండా ఉన్న నర్సంపేట ను, గొడవలకు కేరాఫ్ గా మార్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. సబ్సిడీలు కోరుకుంటున్నారు సుభిక్షంగా రెండు పంటలు పండాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఇవాళ ఎన్నడూ కూడా కొమ్మాల జాతరకి ఒకరోజు దాటిన తర్వాత బండ్లు తిరగడం అనే ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది పోలీసులకే దక్కిందని .ఎమ్మెల్యే మాధవ రెడ్డి పోలీసులు భక్తులకు క్షమాపణ చెప్పాలని పెద్ది డిమాండ్. చిన్నపిల్లలు,మహిళలు ఉంటారు ఎండల తీవ్రత ఉన్నది ఎండాకాలం ప్రారంభమైంది అనే కనీస సోయి కూడా లేకపోవడం దురదృష్టకరం,భారీ క్రెడింగ్ పెట్టి రోడ్లను క్లోజ్ చేసి సామాన్యులు పోవద్దు, సామాన్యమైన భక్తులను కూడా భారీ కేడింగ్ పెట్టి ఎందుకు బ్రేక్ చేశారో చెప్పాలన్నారు....మా నాయకత్వాన్ని టార్గెట్ చేసి లాఠీఛార్జ్ చేసినారు కచ్చితంగా ప్రతికారం తీర్చుకుంటాం, ఆత్మ రక్షణలో మా కార్యకర్తలను కాపాడుకోవాలి దేనికి అయిన సిద్ధంగా ఉండాలి అది మా ప్రధమ కర్తవ్యం పోలీసు వాళ్లే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టినారు గత 15 రోజులు అవుతుంది మండలాల పార్టీ మీటింగ్ పెట్టినారు , చివరికి చేతులెత్తేసినారు. ఆనాడు మేము అధికారంలో ఉన్నప్పుడు నేను ఎమ్మెల్యే ఉన్నప్పుడు బండి ప్రారంభించాను ఒక్క పోలీస్ కానిస్టేబుల్ తో కూడా అక్కడ పని లేకుండా మేము ప్రజలకు ఇబ్బంది లేకుండా వన్ సైడ్ బండ్లు పెట్టి టైం ప్రకారం గా పంపించం ..శనివారం రోజు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు ఏకే 47 చేతిలో పిస్టల్ పట్టుకొని ప్రజలను బెదిరించారు. లాండ్ ఆర్డర్ మీ చేతిలో లేదనే విషయం మీకు ముందే తెలుసా మీరు ఎందుకు వెపన్స్ ను ఏకే 47 ఎత్తుకొని 9 గంటల నుండి 10 గంటలకు ఒక ఏసీపి స్థాయి అధికారులు రోడ్డుమీద ఎందుకు షో చేశారు, పోలీసులకు ముందే తెలుసు కాంగ్రెస్ వాళ్ల ఆగడాలు ఉన్నాయి అని ఉదయం 11 గంటలకు బిఆర్ ఎస్ పార్టీ ప్రభ బండ్లు మీరు అనుమతించారు, ఆలస్యం అయినందుకే మా నాయకత్వం పోలీసులను ప్రశ్నించారు...పోలీసులు సిగ్గుందా మీకు మొహం ఎక్కడ పెట్టుకుంటారు కాంగ్రెస్ వాళ్ళని హ్యాండిల్ చేసే దమ్ము లేని వాళ్ళు పైసలు ఇచ్చి పోస్టింగ్ వేయించుకున్నారు..సామాన్యులకు, సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉన్నది నిన్న మేమే కంట్రోల్ చేసుకుని వెళ్ళాం. భక్తులకు ఇబ్బంది అవుతున్నది రోడ్ క్లోజ్ చేసినందున ఇబ్బంది పడుతున్నారు వేలాదిగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు చిన్నపిల్లలు ఉన్నారు విపరీతంగా వాటర్ ప్రాబ్లమ్ ఉంది కాబట్టి మనం ప్రజలకు సహకరించాలి అని చెప్పి నేనే స్వయంగా మా కార్యకర్తలను ప్రజలను వేడుకున్నాను.ప్రజల కోణంలో భక్తుల కోణంలో పోలీసులు ప్రవర్తించాలి కాంగ్రెస్ వారికి ఇజ్జత్ లేదు పోలీసులకు బుద్ధి లేదు వాళ్ళిద్దరూ కలిసి చేసినటువంటి ఈ చిల్లర చర్యలకు ప్రజలను బలి చేయవద్దని మేమే సంయనం పాటించాము. కొత్తగా పోలీస్ కమిషనర్ వచ్చారు...మీ పైన గౌరవం ఉన్నది మీరు తప్పకుండా ఒక ప్రత్యేక అధికారి నియమించండి నిన్నటి ఘటన పట్ల ఖచ్చితంగా విచారణ చేసి ఎక్కడైతే ప్రొసీజర్ ల్యాప్స్ ఉన్నాయో ఎవరు తప్పు చేసారో వాళ్లపైన చర్యలు తీసుకోవాలి లేకపోతే ఇదే విధంగా నిత్యం ప్రశ్నిస్తున్న నిత్యం నిరసనలు వ్యక్తం చేస్తూనే ఉంటాం... పోలీసుల లాటి చార్జి దృశ్యాలను సోషల్ మీడియాలో ప్రచారం చేసినోళ్ల మీద పోలీస్ కేసులు పెట్టినారు అది పోలీస్ చేసిన తప్పు.మీరు చట్టాలను గౌరవించనప్పుడు మేము కూడా గౌరవించం ఎవరెవరైతే మా కార్యకర్తల మీద లాటి ఝులయించారో వాళ్ల మీద తప్పకుండా ప్రతీకారం ఉంటది.రౌడీలతో కబ్జాకోర్లతో అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ, జనాల మీద దాడులు చేస్తాం అకారణంగా కొడతామంటే చూసస్తూ ఊరుకోం..పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ పైరవకార్లకు ప్రత్యేక కుర్చీ ఎందుకువేస్తున్నారు, బిఆర్ఎస్ వాళ్ళని ఎందుకు అవమాన పరుస్తున్నారో పోలీస్ వారు చెప్పాలి....అనంతరం లాఠీ చార్జిలో గాయపడిన వారిని పరామర్శించిన పెద్ది దంపతులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా జరిగిన శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం

## వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 16:కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.ఆదివారం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారుప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో




భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# శిరస్త్రాణ ధారణ.. ప్రాణాలకు రక్షణ



ధర్మవరం,:రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు కావడంతో అనేక మంది మృత్యువాత పడుతున్నారు. శిరస్త్రాణం ధరిస్తే ప్రాణాపాయం తప్పుతుందని తెలిసినా ద్విచక్ర వాహనదారులు పట్టించుకోవడంలేదు. హెల్మెట్ ధరించడం పక్కాగా అమలు చేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడంతో న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నారు. అయినా ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ధర్మవరం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ద్విచక్ర వాహన ప్రమాద కేసులు 30 నమోదయ్యాయి. 21 మంది మృతి చెందారు. 24 మంది గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది 30 నుంచి 40 ఏళ్లలోపు వయసు వారే ఉన్నారు. మృతి చెందిన వారిలో ఏ ఒక్కరు కూడా శిరస్త్రాణం ధరించలేదని పోలీసులు పేర్కొంటున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 42వ జాతీయ రహదారి బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి నుంచి ముదిగుబ్బ మండలం మలకవేముల క్రాస్ వరకు 50.2 కిలోమీటర్లు విస్తరించి ఉంది. దీనిపై నిత్యం వందలాది అన్ని రకాల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. బత్తలపల్లి నుంచి ధర్మవరం, ధర్మవరం నుంచి పుట్టపర్తి వెళ్లే రహదారుల్లోనూ పెద్ద ఎత్తున వాహన సంచారం ఉంది. ఈ రెండు మార్గాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తలభాగంలో గాయపడిన వారు మృత్యువాత పడ్డారు. శిరస్త్రాణం ధరించి ఉంటే ప్రాణనష్టం ఉండేది కాదనే అభిప్రాయం పోలీసు అధికారులు చెబుతున్నారు. మచ్చుకు కొన్ని ఘటనలు.. చెన్నై నుంచి ధర్మవరానికి ద్విచక్రవాహనంపై వస్తున్న బీటెక్ విద్యార్థి బత్తలపల్లి మండలం నల్లబోయినపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడు నెలల కిందట మృతి చెందాడు. శిరస్త్రాణం ధరించి ఉంటే ప్రాణాలు దక్కేవని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ముదిగుబ్బ మండలం సంకేపల్లి క్రాస్ వద్ద ద్విచక్రవాహనంలో వెళుతున్న చికెన్ సెంటర్ నిర్వాహకుడిని కారు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు తగిలి మృతి చెందాడు. శిరస్త్రాణం ధరించి ఉంటే తలకు దెబ్బ తగలకుండా ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ధర్మవరం మండలం చిగిచెర్ల వద్ద మూడు నెలల క్రితం జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లోనూ యువకులు వేగంతో వెళ్లి వాహనాన్ని అదుపు చేయలేక ప్రమాదం బారిన పడి ఇద్దరు మృతి చెందారు.

# కృష్ణమ్మ పైనే ఆశలు..!



అమరావతి: గతేడాది కూడా సాగర్ కాలువల కింద పంటలకు నీటి విడుదల లేకపోవడంతో మిర్చి, ప్రత్తి పంటలు కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడ్డారు. ప్రధానంగా మిర్చి పంట సాగుకు ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెడతారు. ప్రధాన వాణిజ్య పంట కావడంతో కాలువలకు నీటి విడుదలపై స్పష్టత వచ్చిన తర్వాతే సాగుకు సన్నద్ధం కానున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడి కృష్ణానదికి వరదలు వస్తే జలాశయాలకు నీరు చేరుతుంది. ఎగువన ఉన్న జలాశయాలుజలవనరులశాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు మొదలై ఇప్పుడిప్పుడే ప్రాజెక్టుల్లోకి వరద నీటి ప్రవాహాలు ఇంకా గరిష్ఠ నీటి మట్టానికి చేరుకోవడానికి సమయం పడుతుందని జలవనరులశాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు మొదలై ఇప్పుడిప్పుడే ప్రాజెక్టుల్లోకి వరద నీటి ప్రవాహాలు ప్రారంభమయ్యాయి. తుంగభద్ర, ఆల్మట్టి ప్రాజెక్టులకు వరద నీరు వస్తోంది. కొన్నాళ్ల పాటు వరద కొనసాగితే కృష్ణానదిపై రాష్ట్రంలో ఉన్న జలాశయాలకు నీరు చేరే వెసులుబాటు కలుగుతుంది. మనరాష్ట్రంలోని శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు అడుగంటాయి. ఈ ఏడాది ఇంకా ప్రాజెక్టుల్లోకి వరదనీరు రాలేదు. స్థానికంగా వర్షాలు పడుతున్నా సాగునీటిపై స్పష్టత వచ్చిన తర్వాతే సాగుచేయాలని కర్షకులు భావిస్తున్నారు. గోదావరి నదిలో వరదనీటి కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడి కృష్ణానదికి వరదలు వస్తే జలాశయాలకు నీరు చేరుతుంది. ఎగువన ఉన్న జలాశయాలు ఇంకా గరిష్ఠ నీటి మట్టానికి చేరుకోవడానికి సమయం పడుతుందని జలవనరులశాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు మొదలై ఇప్పుడిప్పుడే ప్రాజెక్టుల్లోకి వరద నీటి ప్రవాహాలు ప్రారంభమయ్యాయి. తుంగభద్ర, ఆల్మట్టి ప్రాజెక్టులకు ప్రవాహం ఉండడంతో పట్టిసీమ ద్వారా నీటిని ఎత్తిపోసి ప్రకాశం బ్యారేజీకి తరలిస్తున్నారు. పట్టిసీమ నుంచి 6వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి చేరిన తర్వాత కృష్ణా డెల్టా అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేస్తారు. పట్టిసీమ ఉన్నందున కృష్ణా పశ్చిమ డెల్టాలో ప్రస్తుత వర్షాలకు రైతులు వరి విత్తనాలు ఎద పెడుతున్నారు. భూమిలో అవసరమైనంత తేమ ఉన్నందున వెదపద్ధతిలో సాగు ఊపందుకుంది. నాలుగు రోజులుగా కృష్ణాపశ్చిమ డెల్టా రైతులు వరి విత్తనాలు వేస్తున్నారు. అడపాదడపా పడుతున్న వర్షాలకు వరి పెరుగుతుంది. పట్టిసీమ నుంచి నీటి విడుదల మొదలైనందున అవసరమైనప్పుడు నీటి తడులు అందించడానికి వెసులుబాటు కలిగింది. సాగు నీటిపై భరోసా లభించడంతో డెల్టాలో రైతులు వరి సాగు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడితే పులిచింతలకు వరద వచ్చే అవకాశం ఉంది. కొంత నీరు నిల్వ ఉంటే మరింత భరోసాగా డెల్టా రైతులు ముందుకు సాగుతారు.

# 80 కేసులు ఛేదించి, రూ.37.12 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

ఎం.వి.పి.కాలనీ :: గత నెలలో జరిగిన చోరీలకు సంబంధించి మెరుగైన రికవరీ సాధించామని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. పోలీసు సమావేశమందిరంలో నిర్వహించిన రికవరీ మేళాలో జె.సి.పి. ఫకీరప్ప, డి.సి.పి.(క్రైమ్) వెంకటరత్నంతో కలిసి ఆయన మాట్లాడారు. గత నెలలో 99 దొంగతనం కేసులు నమోదు కాగా, రూ.78.60 లక్షల సొత్తు చోరీకి గురైందన్నారు. ఆ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. గత నెలలో 99 కేసులు నమోదు కాగా, వాటిలో 66 కేసులు ఛేదించామని, అలానే పాత కేసులు మరో 14 కలిపి మొత్తం 80 కేసులు ఛేదించి 57 మంది నిందితులు, 12 మంది చట్టంతో విభేదించిన బాలలు కలిపి మొత్తం 69 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి రూ.37.12 లక్షల చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. ఒక దోపిడీ, 3 పగటి దొంగతనాలు, 17 రాత్రి ఇంటి దొంగతనాలు, ఆటో చోరీ, కారు చోరీ, 16 సాధారణ చోరీలు, 9 గొలుసుదొంగతనాలు, 24 మోటారు సైకిళ్లు దొంగతనాలు, 7 వైర్ల దొంగతనాలు, ఒక జేబు దొంగతనం కేసులు ఛేదించటం జరిగిందన్నారు. ఛేదించిన కేసుల్లో 381.93 గ్రాముల బంగారు ఆభరణాలు, 501.36



గ్రాముల వెండి వస్తువులు, రూ.7.94 లక్షల నగదు, 24 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఒక కారు, 12 ఫోన్లు, కాపర్వైర్లు 135 కిలోలు, అల్యూమినియం వైర్లు 20 కిలోల చొప్పున రూ.37.12 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. దొంగతనాల నియంత్రణలో భాగంగా నగర పరిధిలో జూన్ నెలలో 338 సీసీ కెమెరాలను అమర్చటం జరిగిందని, 120 అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి, నగరవాసులను చైతన్యపరుస్తున్నామన్నారు.